ఆత్మార్పణ

చలం

అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు, విజయవాడ-2.

అరుణా పబ్లిషింగ్ హౌస్ తరపున

ముద్రణ : 1993 ఆగస్టు

[రచనా కాలం : 1961]

ధర : 15 రూ.లు

ము ద్ర ణ :

శ్రీ అరుణోదయ ప్రింటింగ్ ప్రెస్

సీతారామపురం, విజయవాడ-2. ఫోన్:431422

ఆత్మార్పణ

ఈలోకం

పతివ్రత

గతం

హిందు-ముసల్మాన్

www.vaanarchi.online.com

ఆత్మార్పణ

ఆ సంవత్సరం క్రిస్మసులో శీతానగరం లక్ష్మణరావుగారి బిట్టల మిల్లులో కలుసుకున్నారు మిత్రులు. ప్రతి సంవత్సరం క్రిస్మసులోనూ కలుసుకుంటారు దాదాపు ఆ వందమందీ. వాళ్ళు చిన్నప్పుడు ఓసారే ఆ కాలేజీలో ఇన్‌టర్ చదువుకున్నారు. అదీ సంబంధం వాళ్ళ మధ్య. చెదిరిపోయి, అనేక వృత్తులలో, దూరపు వూళ్ళల్లో వున్న వాళ్ళంతా ప్రతి డిశంబరులోనూ ఓ చోట చేరతారు.

ఆ ఉదయం మంచుని చీల్చుకుని సూర్యుడు అప్పుడే తన విజయానందాన్ని ఆ వందమంది హృదయాల్లోనూ పలికించుకుంటున్నాడు. కాఫీలైనాయి. కొందరు స్నానానికి కృష్ణ కాలవకి వెళ్ళారు. కొందరు కిష్ణకే వెళ్ళారు. సుకుమారులు స్నానాల గదీ దగ్గిర టవ్వుకోసం కూచున్నారు. వాళ్ళలో కొందరు లక్షాధికారులు, కొందరు ఇక్కడికి వొచ్చేందుకు కూడా డబ్బుకోసం వెతుక్కోవలసినంత బీదవాళ్ళు, అధికారుల్లూ, వారికింది గుమాస్తాలూ, అన్ని కులాలవాళ్ళూ, మతాలవాళ్ళు. ఆ వారంరోజులు మాత్రం భేదాన్ని హెచ్చుతగ్గుల్నీ దూరంగానన్నా పాటించడానికి వీల్లేదు. సభికుల్ని రంజింప చెయ్యడానికి, గుమాస్తా పెద్దపులి వేషం వేసుకుంటే, జడ్జి తోక ఎత్తిపట్టాలి. సిరద్దారు దోలు కొట్టాలి. ఇంజనీరు బోగం ఆట ఆడితే, వోవర్సీరు తల్లి వేషం, పెద్ద రైతు మద్దెల వాయించాలి.

వాళ్ళ అల్లర్లూ, Practical jokes, వేళాకోళాలు, ఒకరి మీద ఒకరు సిగ్గుపరిచే కథలు, విమర్శలు, చర్చలు-తెల్లారకట్ట అయిదింటినించి, పన్నెండుదాకా విరామం వుండదు. ఆ వుదయం డాక్టరు కాంతారావు,

బోర్డు ఆఫీసరు సయ్యద్, గంగరావి చెట్టు కింద కూచుని మాట్లాడుకుంటున్నారు. రాత్రి ఎవరో సయ్యద్ గడ్డాన్ని నగం కత్తిరించారు గనక, అతన్ని గుర్తుపట్టడం కొంచెం ప్రయత్న పూర్వకంగా వుంది. ఆ కత్తిరించిన నగం గడ్డం పొద్దున నారాయణ దీక్షితుల నీరుగావి పంచ మడతలో కనపడ్డది. హాస్యం కృతిమించుతోందని పించింది సయ్యద్‌కి కొంచెం కోపంగా వున్నాడు. పైగా ఆతనికి నిద్రలో మొన్న ఎవరో పంగనామాలు తీర్చారు ఆతని నుదుటి మీద.

"క్లాసులోకి పంగనామాలు పెట్టుకొచ్చాడు, మొహమంతా నిండేట్టు-ఆతని పేరేమిటి ? – ఏమైనాడు ఆతను ? మీపూరే కాదూ?" అన్నాడు.

"ఆతనా ? ఆతను శ్రీధర్. ఆతని సంగతులేవో విచిత్రంగా చెప్పుకున్నారబ్బా ! పాపం చచ్చిపోయినాడేమో ! నేను మాపూరికి వెళ్ళి ఎన్నో ఏళ్ళయిందనుకో. ఆతని సంగతీ..... మాణిక్యానికి తెలుసు బాగా. వుండు మాణిక్యాన్ని పిలుద్దాం." అని దూరంగా స్తానంచేసి వొస్తున్న ఓ గుంపుని కేకేశాడు.

"ఒరే, మాణిక్యం ఎక్కడరా, కనపడితే రమ్మనండి" అని.

ఎండలో మెరుస్తున్న గడ్డిపూలకేసి చూస్తో సయ్యద్ అన్నాడు-

"శ్రీధర్ వుంటే ఈ సభలు ఇంకా ఎంత రమ్యంగా వుండేవో! మనందరం ఓ ఎత్తు, ఆతను ఓ ఎత్తనుకో."

"ఆతను బతికివుంటే మాత్రం ఈ సభలకి ఎట్లా వొచ్చేవాడు?"

"ఏం?"

"కాంగ్రెసు నాయకుడైనాడు తెలుసా ? కైదుల్లో వుండేవాడు."

"కాంగ్రెసులో చేరాడా ? పాపం !"

"పాపం వీం ? అది అంత...."

"ఇంక పట్టుకోకు మరీ. గొప్పదేనయ్యా మీ కాంగ్రెసు అయినా గవర్నమెంటు డాక్టరుకి సీకు కాంగ్రెసేమిట్లే! నేననేదేమిటంటే శ్రీధర్‌ని తలుచుకో. పరీక్షల్లో, స్పోర్ట్సుల్లో, డిబేట్‌లో, అన్నిట్లోననుకో, అతనే కద మొదటివాడు. ఆట్లాంటి మనిషిని చూడం. అతని రూపమో! లెక్చరు వినకండా అతని వంక అట్లా చూసేవాణ్ణి. అతనికీ అక్కా చెల్లెలూ వుంటే...."

"వుంటే? తురకాడికి సీకేం లాభం?"

"ప్రతిదానికీ అట్లా కరుస్తావెందుకు? నేనేమన్నాను? ఉంటే ఎంత ఆపరూపమైన అందం వుండేదోనని. కాని ఆట్లాంటివాళ్ళు బతకరురే. అతను సాధించలేనిదీ...."

మాణిక్యం శ్రేష్ఠి. కాంగ్రెసువాడి, ధనికుడు వొచ్చాడు.

"ఏమిటోయ్ కేక వేస్తున్నారట! చూశావా, శర్మ, నా కూతుళ్లో రెండు కప్పపిల్లల్ని పడేశాడు. రానీ చెబుదా వాడి పని."

"మాణిక్యం, శ్రీధర్ బతికివున్నాడా?"

"తెలీదా మీకు? ఒకే కధ. బతికి వున్నాడేమో! తెలీదు."

"తెలీదేమిటి? అతనికి మన వూళ్ళో పెద్ద ఆస్తికదూ?"

"అవును."

"పిల్లలూ."

"అవును; భార్యా పిల్లలూ, ఆస్తీ అన్నీ ఉన్నాయి మా వూళ్ళోనే."

"అతను?"

"అతనే లేడు."

"మరి వాళ్ళకి తెలీదా?"

"తెలీదు ఏమైనాడో."

"అసలు కధేమిటి?"

"చెబుతా. శర్మ పెట్టె ఏదో నీకు తెలుసా?"

"చూపిస్తాలే ముందు మాకు కథ చెప్పు."

"అంతా నాకు తెలీదు తెలిసింది చెబుతాను. మరి శర్మ పెట్టెలో... ఇట్లారా చెబుతా. సయ్యాదు చెప్పేస్తాడు."

"వాస్తాలే. ముందు మాకు శ్రీధర్ సంగతి చెప్పు."

"చెబుతా గాని, కాంతారావు, నాకు రాత్రులు ఆరికాలు మంటలోయ్ ఏం మందు చెబుతావు?"

కాంతారావు నవ్వుతున్నాడు.

"రాత్రికి నిద్రలో మంత్రం వేస్తాలే, ఇప్పుడు కానీ,"

"మీరు నమ్మరు నా కథ. ఏదో పుస్తకంలోంచి చెపుతున్నానను కుంటారు."

"కోమటి అతని మాటల్ని ఎప్పుడూ శంకించం ఒక్క గల్లా పెట్టె ముంపు తప్ప."

"శ్రీధర్ కాంగ్రెసు ఉద్యమంలో చేరాడని తెలుసునుగా."

"అవునులే, అతని పేరే వినలేదే ఏ పేపర్లోనూ?"

"అదే సంగతి. ఈనాడే అతను వుంటే మరి ఏమయ్యేవాడో! నారోజుల్లో అతన్ని తలుచుకుంటే ఈనాడు, ఈ నాయకులు ఎవరు ఆగ గలిగేవారు అతని ముందు ? మన దేశపు కాంగ్రెసు చరిత్ర ఎంత ప్రజ్వరిల్లే అక్షరాలతో రాయబడేదో అనిపిస్తుంది ; కాని ఆనాడు అతనేం గొప్ప కాలేదు."

"ఎందుకు?"

"అదే విచిత్రం. అతని ధనంతో రూపంతో—"

"వాక్ ప్రతిభతో, దీక్షా పరత్వంతో...."

"సూన్యతంతో, స్వార్థరాహిత్యంతో. .."

"అదేనసుకుంటా కారణం. అతను ప్రథమనాయకుడు కాలేక పోవడానికి కారణం, స్వార్థం కొంత లోతునై నా లేకపోతే రాజించలేడను కుంటా మనిషి లోకంలో."

"ఏం ?"

"స్వార్థం కొంత స్వప్రకటనకి కారణం. ప్రకటన లేంది ఏదీ ప్రచారం కాదు."

"గాంధిగారూ ?"

గాంధిగారివిషయం అన్ని రూల్సుకీ అధిగమించిన విషయం."

"ఏమిటి మాజీక్యం ? చాలా సునిశిత విచక్షణతో మాట్లాడు తున్నావు ? ఎప్పుడూ క్లాసులో చివరివాడివికదా....?"

"మరి ఎవరిసావాసం చేశాను అన్నేళ్ళు ? నా సంగతిపోనీ. ఆతని తెలివికి ప్రపెసిడెన్సీ ఫస్టు వొస్తాడనుకున్నామా శ్రీధర్ని ? చివరికి ఏం చేశాడు ? అంతే అతను అతను ఉద్యమానికి రహస్యంగా తనకి తనే తెలునుకోడం తప్పన్నట్లుగా, ఎంత ధనం ఖర్చుచేశాడో, ఎంత మందికి సహాయం చేశాడో, అహోరాత్రాలు ఎవరికీ తెలీకండా ఎంత కష్టించాడో పరమేశ్వరుడికి ఒక్కడికే తెలియాలి. అతను చేస్తున్నది ఏమిటో, ఎట్లానో, ఎంతో ఎవరికీ తెలీకపోవడంవల్ల అతనికి ప్రాముఖ్యం రానే లేదు. కాని దాగవు సంగతులు. ఏమీ తెలీకండానే అతన్నిచూస్తే చాలు మా అందరికీ గొప్ప ఉత్సాహం, ధై ర్యం, విశ్వాసం. అతనిమీద ప్రేమా వొచ్చేవి. కాని ఏమనిషి దేంతోనూ అంత ఐక్యమైపోకూడదనుకో. కాంగ్రెసుని తప్ప లోకాన్నే మరిచి పోయినాడు అతను."

"పైకి తెలిస్తే జైల్లో పెడతారనేమో ఆ రహస్యం ?" అన్నాడు కాంతారావు.

"నోరుముయ్యి. జైలువాళ్ళు బైటికి గెంటితేగాని బైటికి వొచ్చే వాడు కాదు."

"అక్కడే సుఖంగా వుండేదేమో!" అన్నాడు సయ్యద్ నవ్వుతో.

"దానికదీ. దీనికిదీ. అట్లానే మాట్లాడతారు మనుషులు."

"కాకపోతే, ఏమిటా జైళ్ళకిపోవడం? తాటాకు చప్పుళ్ళకి కుందేళ్ళు బెదురుతాయా?"

"నీకు అర్థంకాని సంగతులు ఎందుకు మాట్లాడతావు!" అన్నాడు మాణిక్యంశెట్టి.

"అర్థం కాకపోవడమేముంది దీంట్లో! నీకే కాదు మాకూవుంటాయ్ తెలివి. లెఖ్కల్లో సున్నాచ్చినవాడివి నువ్వూ మనిషిమల్లే మాట్లాడతా వెందుకు?"

"వింటారా? నేను పోనా?"

"కాదయ్యా! కాంతారావు, వీళ్ళ ఆశలు కూశావా, ఇంగ్లీషువాడిని తరిమి, యీ కోమట్లూ, బ్రాహ్మలూ పూర్వంమల్లే రాజ్యంచెయ్యాలని చూస్తున్నారు. ఎప్పటికీ పడనీమనుకో." అన్నాడు సయ్యద్.

"ఏమిటీ వితండవాదం కాంతరావు?" అన్నాడు మాణిక్యం విసికి.

"అవునయ్యా! మన శ్రీధర్‌కూడా ఆ పిచ్చిలోనే పడ్డాడంటే చిత్రంగానేవుంది. ఓ వెర్రివాడు ఆదేశించడమూనూ, ఇంక ఆలోచన లేకుండా వీరందరూ చెయ్యడమూను, రహస్యంగా ఎన్ని దురుద్దేశాలు, ఎన్ని పదవులమీది ఆశలు లేకపోతే చేస్తారంటావు ఈ పనులు?"

"అవంతా పోనీండి. నేను మీతో వాదించలయికోలేదు. శ్రీధర్ సంగతి తెలిసిన్నేనింత చెప్పినాకూడా మీకు అర్థంకాకపోతే నేను చెప్పేది మీకేం అర్థమౌతుందీ? మీ ఖర్మ" అని మాణిక్యం లేచాడు. సయ్యద్ అతన్ని నడుంచుట్టూ చేతులేసి కూచోపెట్టాడు. నవ్వుతో.

"నమ్ముతాం రా. శ్రీధర్ సంగతి సరేలే. మీ కాంగ్రెసువాళ్ళ బుద్దులు నీకు తెలీనివంటావా?"

"అందరికీ వుండేబుద్ధులే వాళ్ళకీ వున్నాయి." అన్నాడు మాణిక్యం. పీవిష్‌గా,

"అవునులే. కాని వాళ్ళమాటలూ, వాళ్ళ చూపులూ అట్లావుంటాయేం? వాళ్ళే సూనృతపరులులాగూ, ఏ స్వార్థం, ఆశలూలేకుండా దేశానికి ఆత్మల్ని అర్పించేవాళ్ళలాగూ, మేమందరం, డబ్బుమీది చెడు ఆశతో, బానిస బుద్ధితో బతుకుతున్నట్టూ...." అన్నాడు కాంతారావు.

"ఇదివరకు బ్రాహ్మలు మడిబట్టలతో లోపలి కుట్లను కప్పుకునే వారు ఈ ఖద్దరు యీనాటి మడిబట్ట. ఈ మాణిక్యం బట్టల్ని చూడు. నిజంచెప్పు మాణిక్యం నీ లక్షన్నరా ఎట్లా సంపాయించావు? పూర్వం కోమట్లు ఓ పదివేలుపెట్టి గుళ్లో నగలుచేయించి పాపం తీరిందనుకునే వారు. ఈనాడు కాంగ్రెస్‌కి చందాలిస్తున్నారు."

మాణిక్యం మాట్లాడకండా లేచిపోతున్నాడు. కాంతారావూ నయ్యరూ అతన్ని వెనకాలనించి అమాంతం ఎత్తుకొచ్చి, చెట్టుకింద పడుకోపెట్టి, ఒకరు కాళ్ళమీదా, ఒకరు గుండెమీదా కూచున్నారు.

"ఇంక చెప్పు."

"లేవండి, చెపుతాను."

"లేస్తాం, మరి చెపుతావా?"

"ఊ."

లేచారు,

"ఓరే నయ్యర్. నువ్వు ఇంకోమాట అన్నావంటే. మిగిలిన నీ నగం గడ్డం నా వేళ్ళతో పీకేస్తాను." అన్నాడు కాంతారావు.

"నువ్వు కురుపుల్ని ఆపరేషన్లు మాని, వేళ్ళతో పిండుతున్నావుటగా—ఆడవాళ్ళకి." అన్నాడు మాణిక్యం.

"నీ గొంతుక పిండుతా నిప్పుడు. కానీ."

గంగరావిచెట్టు మీద రెండు చిలకలు గోలచేస్తున్నాయి. ఎర్రనైన పూలు గాలికి వాళ్ళ మధ్య రాలాయి. వీళ్ళగోలచూసి స్తైనాలుచేసి వాస్తున్నవాళ్ళు నవ్వుకుంటో పోతున్నారు. ఓ నలుగురు దగ్గిరగా వొచ్చి నుంచున్నారు తడిబట్టలు బుజాన వేసుకుని.

"కానీ, నోరుమూసుకుని."

"నోరుమూసుకుని ఏంచేస్తున్నాడేమిటి? మాజిక్కా?" అన్నాడు కొత్తగా వొచ్చి నుంచున్న ప్లీడరు గుమాస్తా సూరయ్య.

"మాట్లాడకు: కథ చెపుతున్నాడు."

"బావుందా?"

"ఆ."

"ఇప్పుడేమిటి పొద్దున్నే? రాత్రికి చెప్పుకుందాం" అన్నాడు కాలవలో సూరయ్య పీపు తోముతానని కాలవలో తోశేసిన జడ్జి డేనియల్.

"కాదులే, మీరుపొండి" అన్నాడు కాంతారావు.

"మేమూ వుంటాం" అని వాళ్ళు కూలపడ్డారు.

మాజిక్యం ప్రారంభించాడు...."

"నేను చెప్పేకథ నమ్మరు. నేను కల్పించాననుకుంటారు."

"ఏమాత్రం అనుకోము. నీకంత తెలివిలేదని తెలుసు." అన్నాడు సూరయ్య.

"అదుగో అడ్డం చెప్పారా...."

"చెప్పం చెప్పం."

"శ్రీధర్ ని మీరెరుగుదురు. కాలేజి వొదిలిం తరవాత నేనెరుగుదును. కానిఇప్పుడే మనిపిస్తోందంటే, అతన్ని సరిగా మీరూ ఎరగరు: నేనూ

ఎరగను. అతన్ని అతనూ ఎరగడు అని. ఆ చిలకలు దున్నపోతులై తే మన కళ్ళ ముందు, మన డేనియల్ గాడిదగానూ, సయ్యద్ జెర్రిగానూ మారితే, మనకెట్లా అనిపి..."

"మన మాణిక్యం..."

"నోరు ముయ్యి, కానీ మాణిక్యం."

"మనకెట్లా అనిపిస్తుంది? అట్లా అనిపించింది నాకు."

"శ్రీధర్ ఏంగా మారాడేం?"

"విను. అతన్ని బలవంతంచేసి మునిసిపల్ ఎలక్షన్లకి నుంచో పెట్టాం పోటీ లేకండా. తరవాత చైర్మన్‌కి నిలబెట్టాం. పోటీ లేదు. ఎందుకంటారా? మా వూరి సంగతి తెలుసుకాదూ! పదేళ్ళనించి వూరు డబ్బంతా సైదు కాలవల్లో వానసీళ్ళ మల్లే కౌన్సిలర్ల జేబుల్లోకి మాత్రమే వెళ్ళిందని! ఆదేమన్నా ఆగుతుందేమోనని."

"మరి నీ సంగతేమిటి? నీ జేబుల్లోకి కూడా రాదుగా?"

"శ్రీధర్ వీడూ కలిసివేసిన పన్నాగంరా! తెలీటంలా అదంతా వీళ్ళిద్దరి జేబుల్లోకే....?"

"శ్రీధర్ని ఒక్కమాట అంటే వొప్పుకోను."

"పోనీ నీ వొక్కడి జేబులోకేలే, కానీ."

"అదుగో...."

"నువ్వే చెప్పావుగా, ఆతను మృగంగా మారాడని!"

"వింటారా? వెళ్ళనా?"

"వింటాం"

"వింటాం"

"వింటాం"

(2)

"మధ్యాన్నం ఛైర్మను ఎలెక్షను. ముందటిరోజునించీ మర్యాదకి అందరు కొత్త కౌన్సిలర్ల ఇళ్ళకీ వెళ్ళాం."

"నువ్వెందుకూ వాడివెంట?"

"ఫలహారాలు వెడతారు కదరా ఇంటికి వెడితే! అందుకూ."

"ఛా. వాడికి లేకనా ఏం?"

"హాస్టల్లో జ్ఞాపకం లేదురా? వీడు ఎవరి విస్తళ్ళలో టిఫెన్ మిగులు తుందోనని చూస్తో కూచునేవాడు."

"ఓసారి నేను చూడకండా నా బజ్జీలు రెండు...."

"వూరుకోండి. మాణిక్యానికి కోపం వొచ్చిందంటే చెప్పదు. అవునా సూరయ్యా?"

కింద పాకే గాజు పురుగుని పుల్లలతో జడ్జీ వీపువేపు మెరకింద చొక్కాలో వొదిలే ప్రయత్నంలో వున్నాడు సూరయ్య.

"ఆ ఉదయం ఆతన్ని మధురంగారి ఇంటికి తీసికెళ్ళాను" అన్నాడు మాణిక్యం.

"మధురం మొగదా? ఆడదా?"

"ఆడ ఆమెరా! కాకపోతే కథ ఏముంది?"

"ఎందుకు వెళ్ళారు ఆమె ఇంటికి?"

"ఇడ్లీ ఉప్మా కోసం. ఆ మాత్రం తెలీదూ?"

"పైగా ఆమె కులుకుతో వొడ్డిస్తో వుంటే...."

"ఓరే మాణిక్యం, చూడ్డానికి తడిసిన ఎలుగు ం లాగుంటావు గాని - చాలా షోకైన సరదాలురా నీవి!" అన్నాడు వీపు తడుముకుంటో జడ్జీ.

"వారే డేనియల్! ఆ మొహిద్దీను విడాకుల కేసుల బూబుని ఎక్కడ విచారించావురా నువ్వు?" అన్నాడు మాణిక్యం.

"నోరు ముయ్యి. పక్కలు విరగతంతా. మొహిద్దీన్ భార్య... అంటో లేచాడు నయ్యిద్ కోపంగా.

"వారే! నువ్వున్నావని మరిచిపోయినాను. Excuse." ఎక్స్క్యూస్ అన్నాడు మాణిక్యం.

"ఇంతకీ మధురం ఇంటికి ఎందుకు వెళ్ళారు? అందులో పరగడుపున?"

"అదే సమయం గావును!"

"నోళ్ళు ముయ్యండి. ఆమె లేడీ కౌన్సిలర్."

"నువ్వేనా ఆమెని నిలబెట్టి..." ఆపి నవ్వుతున్నాడు.

"డిసెన్సీ" అన్నాడు కాంతారావు.

నవ్వులు ఆగిపోయినాయి. ఆ సభలకి రోజుకోరు ప్రెసిడెంటు. అతని ఆజ్ఞ ఆ రోజుకి అనుల్లంఘనీయం. ఆ రోజు కాంతారావు ప్రెసిడెంటు.

"పోనీ ఆ కథానాయకిని ఇన్ట్రడ్యూస్ చెయ్యి-"

"ముప్పై ఏళ్ళు. ఏం అంత అందం కాదు. ఇద్దరు పిల్లలు. మొగుడికి పేరుకనగ మిల్లు. భార్యకి ఖద్దరు చీరె కట్టి నిలబెట్టాడు. ఆ పేట అంతా ఒకపే కులం. నారపేము. ఆమె ఇంటికి వెళ్ళాం ఆ ఉదయం" అని ఆగాడు.

"వెళ్ళారులే. తరవాత..."

"మాణిక్యం మొహం చూడు" అన్నాడు భూస్వామి గజపతివర్మ.

"చూడు. ఆ సంతోషం..."

"కాదురా! దిగులు, తలుపుకుని."

"కాసీరా"

"తరవాత ఏం జరిగిందో జ్ఞాపకం తెచ్చుకుంటున్నాను. నేను చెప్ప బోయేది మీరు నమ్మాలి మరి. సరేనా?"

ఁ" "ఊ" "ఊ" "నమ్మకాం కానీ"

"లోపలికి వెళ్ళాం. మేము ఎట్లాగూ వొస్తామని తెలుసుగా, అందుకని ఉప్మా, కాఫీ మా ముందు పెట్టారు. ఆమె వొచ్చి కూచుంది కుర్చీలో. మొగవాళ్ళలోకి వొచ్చి కూచునే అలవాటు లేని మామూలు స్త్రీ మల్లేనే. నువ్వు తెలుసుకోవలసిందేమిటంటే శ్రీధర్ ఎన్నడూ అదివరకు ఆమెని చూడలేదు. ఆమె అతన్ని చూడలేదు. మాలో కాబోయే చైర్మన్ ఎవరో ఆమెకి తెలీదు. ఆమెని మేము గట్టిగా గమనించలేదు. గమనించేందుకు ఏమీలేదు. ఏదో లింబో మాట్లాడుకుంటో వున్న మేము ఆగిపోయినాము. ఆగిపోయినామని అంటే....ఎట్లా ఆగాం; ఏం చెయ్యడం ఆగాం — అంటే... సరిగా చెప్పలేను. ఏదో ఆగిపోయింది మా మనస్సుల్లో. పెద్దవారు వొస్తే అల్లరిగా మాట్లాడుకునే చిన్నపిల్లలు ఆగుతారు చూడు, అట్లా. ఎందుకు ? అంటే వాతావరణంలో ఏదో తెలుస్తోంది, ఏమిటో మాకు అర్థం కానిదీ, కాని, ముఖ్యమైనదీ జరుగుతోందని, యోచిస్తే ఇప్పుడు, శ్రీధర్ మాట్లాడకపోవడం. అదీ కాదు అత నెప్పుడూ ఎక్కువ మాట్లాడడు. అప్పుడూ మాట్లాడుతోలేడు. కాని మాట్లాడని స్థితిలో పడ్డాడన్న మాట; కొంచెం సేపటికి అనుమానం తగిలింది గావును, అతని వంక చూశాను. అతను తినటం లేదు. ఉప్మాతో నిండిన చంచా అతని చేతిలో మధ్య అట్లానే నిలిచింది. తిరుగుతున్న ఫిల్మ్ మధ్యలో ఆగిపోయినట్టు. అతని దృష్టి మధుర మీద. దృష్టి ఆమె మీదనంటే ఆశ్చర్యంగా కాదు, అందం చూడ్డం కాదు. ఈమెని ఎరుగుదునే అని కాదు— ఏం కాదు. ఆమెలో లగ్నమైపోయి, ఇంకేం తెలీకండా. మూటిగా స్తంభించి పోయి— పరీక్షలో సగం అర్థంకాని ప్రశ్నమీద కళ్ళు నిలిపినట్లు— లోపలికి అర్థం తెలుకుతో ఏదో జ్ఞాపకం తెచ్చుకోవానికి ప్రయత్నిస్తో, ఆమె అంతే, అతనివంక అట్లానే సరిగా. సైగా మేం చూస్తో వుండగా ఆమె లేచి నుంచుంది. అతనివంక చూస్తోనే రెండడుగులు ముందుకు వేసింది. వాళ్ళిద్దరి మధ్యా నాలుగు గజాలదూరం వుంది. వాళ్ళ చూపుల రాపిడితో మధ్యస్తులమంతా పళపళమని

విధ్యుచ్ఛక్తి పగులుతున్నట్లుంది. ఒక్కొక్క- ఉరుముకి ఆకాశం ముక్క-లౌతోందా అనిపించదు? అట్లా!

నా మాటలు చాలా అల్పమనుకో జరిగినదాని ముందు. అది వాళ్ళి ద్దరి మధ్యనే కాదు. మాకు తెలీకపోతే, ఏదో అనుకుందుము. దాని తీవ్రతలో ఎంత శక్తి అంటే, స్పష్టంగా కనబడే కాంతిమల్లే, లెంప పెట్టు కొట్టే గాలిమల్లే—అంత స్పష్టంగా బలంగా తెలిసింది. నా వొక్క-డికే కాదు. అక్క-డికి వొచ్చిన ఐదారుగురికీ. మన పెంకటప్పయ్యని తలుచుకో. అతను ఏపన్నా కల్పించి కవిత్వం మాట్లాడగలడా? అతనున్నాడు. అతన్ని మాట్లాడించి చూడు. అదొక అపూర్వానుభవ మనుకో.

ఆమె భర్త, ఇంకెవరో వాళ్ళు ఇద్దరు, మేం నలుగురం. ఏం అనాలో ఏం చెయ్యాలో తెలీక చూస్తున్నాం. ఆమె భర్త కామయ్య మొహం చూస్తున్నాను. అతనూ తెల్లబోయి భార్యవంక చూస్తున్నాడు. "కూచో" అన్నాడు భార్యని. ఆమెకి వినిపించలేదు. రెండడుగులు ముందుకు వేసింది. మూపేవు. శ్రీధర్ కుర్చీలోంచి లేవబోతున్నాడు. చప్పున నేను, "వెడతాం, మేం వొచ్చినపని తెలుసుకదూ! మధ్యాన్నం" అని శ్రీధర్ని బుజంచుట్టూ చెయ్యేసి బైటికి తీసుకుని వెళ్ళాను. ఆతని ధర్మమా అని నావెంట వొచ్చాడు. రావడమేమిట్లే! వొస్తున్నానని అతనికి తెలీదు. కాని ఆతని మొహం వెనక్కి- తిప్పి ఆమె వంకనే చూస్తున్నాడు. ఆమె మావెంట వొస్తోనేవుంది. కారులో కూచోపెట్టాను శ్రీధర్ని. ఆమె వొచ్చి ఆతనిపక్క-నే కారుని ఆనుకుని ఆతని చేతిపక్క- తన చెయ్యి వేసి నుంచుంది. చప్పున కారు స్టార్టు చేయించి శ్రీధర్ని ఇంటికి తీసుకొచ్చేశాను" అని ఆగాడు మాణిక్యం.

డేనియల్ లేచి వీపు దులుపుకుంటున్నాడు. అంతవేపూ నిశ్శబ్దంగా విన్నారు. కథ పట్టుకన్న మాణిక్యం చెప్పే విధం వాళ్ళని కట్టేసింది. గాడిద ఒకటి అరుచుకుంటో వొచ్చింది వాళ్ళవేపు. సీతాకోక చిలుకలు

రెండు చెట్టుమీద నించి దిగి వాళ్ళమధ్య పైకీ కిందికీ తరుముకుంటో తిరుగుతున్నాయి. చల్లని గాలి, ఆకాశం నీలాన్ని వాళ్ళ వొళ్ళకి రుచి చూపింది.

"ఏమిట్రా! మన మాణిక్యంలో వింత కవిత్వంరా పాపం!" అన్నాడు సయ్యద్. కాని వాళ్ళ మనసులన్నీ పనిచెయ్యడం మానాయి. మాటలు అసలు రాలేదు.

"కానీ, తరవాత."

అంటో వుండగా వొచ్చిన వోవర్సీరు నాగభూషణం—

"ఏమిట్రా! కోస్తున్నాడు మాణిక్యం? శ్రీధర్ కధేనా?"

"అవును."

"నమ్ముతున్నారా ఇంతమంది బుద్ధిమంతులూ?"

"అబద్ధమంటావా?"

"కాక! నాదీ ఆ వూరేగా, అదంతా వీడి కవిత్వం. ఏంలేదూ, రోజూ జరిగే సంగతినే వీడిట్లా అల్లుతున్నాడు."

"అనలేం జరగలేదా?"

మాణిక్యం చాలా గాయపడి మాట్లాడ్డం మానేశాడు.

"ఏముందిరా! గొప్ప! మామూలూ రోజూ జరిగేదేరా! మన శ్రీధర్‌కి, మనకి కనపడని అందం దాంటో కనపడ్డది గావును, ఆ ముండని లేవతీసుకు పోయినాడు."

"లేవతీసుకుని పోయినాడా? ఏం మాణిక్యం"

"నన్ను మాట్లాడించారంటే తంతా."

"అడిగితే అంత కోపమెందుకురా!"

"మరి ఇంకేమిటి? నేనింతగా చెపితే నమ్మక, ఆ గజం బద్దలగొడి మాటలు ఎక్కువైతే, నన్నడుగుతా రెందుకు?"

"మరి నమ్మేట్టు వుండవద్దురా. వీది చెప్పినా?"

"అందుకునేగా, నమ్మడం కష్టమని మొదటే చెప్పాను!"

"నేను లేనులే నువ్వు చెప్పినప్పుడు. ఏతవకు."

"నేనెందుకు ఏడవడం? పొలాలకి నీళ్ళివ్వకుండా పేదరైతుల్ని ఏడిపించే నీ కంతకన్న ఏం అర్థమొతాయి సంగతులు?"

"ఇంతకీ లేవతీసుకు పోయినాడా లేదా?"

"ఆ" అన్నాడు నాగభూషణం.

"నేనెన్నటికీ నమ్మను. శ్రీధర్ అట్లాంటి పని చేశాడంటే." అన్నాడు సూరయ్య.

"మరి ఏమైనాడు?"

"ఏమైనాడో! మనిషి కనపడకపోతే అంతేనా? 'ఆ మనిషి ఎటు వంటివాడు? ఆ పని చేసేవాడా?' అని ఆలోచించ నక్కర్లేదా?"

"ఆడదాని విషయంలో ఏమీ ఆలోచించ నక్కర్లేదు."

"ఏం? నువ్వు ఎవర్నీ లేవతీసుకుని పోలేదేం?"

"నేనా? నేనెందుకు చేస్తాను అట్లాంటి పని?"

"ఏం? శ్రీధర్ నీకన్న ఏం తక్కువవాడు? అట్లాంటి పనులు చేసే వాడి మల్లే కనపడ్డాడా?" అని వాదించాడు మాణిక్యం.

"మరి తీసుకుపోయినాడా లేదా?"

"ఎవరన్నారు తీసుకు పోయినాడని?"

"నాగభూషణం అన్నాడా లేదా?"

"అంతే మరి. నాగభూషణం అంటే చాలు. ఎవరో వొకరు అంటే చాలు. అది నమ్మడానికి చాలా చొరవ. చొరవే కాదు ఇష్టం. అంతేకాని మనం అన్నేళ్ళు ఎరిగివున్న మిత్రుడు. అంత గొప్ప బుద్ధి కలవాడు, చేశాడా లేదా? చేస్తే ఏ పరిస్థితుల్లో చేశాడు? అనే ప్రశ్నన్నా రాదు." అన్నాడు కాంతారావు.

"మాణిక్యం! ఇంతకీ ఏమయింది? చెపుదూ?"

"ఏమో. నాకు తెలీదు."

"తెలీకేనా? ఇంత తగాదా చేశావు. శ్రీధర్ వకాల్తా పుచ్చుకుని?"

"తెలుసునన్న వాళ్ళకి తెలీదంటాను నేను."

"ఏం నాగభూషణం?"

"నేనూ విన్నదే. కాని సందేహం లేదు."

"ఎందువల్ల?"

అతను లేదు వూళ్ళో. ఆహా లేదు. అప్పట్నించి ఇప్పటివరకు వాళ్ళిద్దరి జాడా తెలీదు."

"ఏమంటావు దేనియల్? ఆ సాక్ష్యంమీద కేసు రుజువయిందంటావా నీ కోర్టులో?"

"వాప్పుకోను."

"పోనీ. వాళ్ళిద్దరో ఒకరో చచ్చారనుకోకూడదూ?"

"అదీ అనుకోవచ్చు. ఇద్దరూ చెరొకరూ వేరేవాళ్ళతో లేచిపోయినారనీ అనుకోవచ్చు. ఇందాక మాణిక్యం అన్నట్టు గుడ్లగూబలుగా మారీ వుండవొచ్చు."

"ఏమైతే మనకేం? వొచ్చిందల్లా మన మాణిక్యానికి. మామూలు వ్యభిచార వ్యవహారాన్ని కవిత్వంలోకి మార్చి, 'విద్యుల్లతలు పరిగెత్తాయి, దేవతలు పుష్పవర్షాలు కురిపించారు' అంటున్నాడు."

"ఎందుకు అంటాడేం, ఏమీ లేంది?"

"శ్రీధర్ అంటే ఆయనికి చాలా గొప్ప. అందరిమల్లే ఏ పనీ చెయ్యడు శ్రీధర్ అతని దృష్టిలో. అతను ఏంచేసినానరే, అది ప్రత్యేకం, కవిత్వం, గౌరవం, ఘనతా, అందుకని" అన్నాడు నాగభూషణం.

"వాళ్ళతోనేం? నువ్వు చెప్పు మాణిక్యం తరవాత ఏం జరిగిందో."

"ముందు ఆ నాగభూషణాన్ని అవతలికి గెంటండి."
"మాట్లాడనీంలే కానీ."

"కారులో ఎవ్వళ్ళం ఒక్కమాటలేదు. శ్రీధర్ మాకు చోటివ్వలేదు. తక్కిన యిద్దరూ గుమ్మంలోంచే శలపు తీసుకు వెళ్ళారు. నేను మాత్రం అతనితో గదిలోపలికి వెళ్ళాను. నరాసరి ఈజీ కుర్చీలో పడుకొని, కిటికీ లోంచి వైటికి చూస్తున్నాడు. ఆంబే ఎక్కడా చూట్టంలేదు. నేను వెంట వొచ్చానని అతనికి తెలీదుకూడా నేమో :

"శ్రీధర్ ! ఏమిటి సంగతి ?"

ఎవరో కొత్తవారు ఆకస్మాత్తుగా పలకరించినట్టు, నావంక తిరిగి, "ఏమిటి ?" అన్నాడు.

"ఏమిటి మధురమ్మని చూసి అట్లా అయ్యావు ?"
"ఆమె ఎవరు ?"
"ఎవరేమిటి ?"

"నీకు తెలీదులే" అని వినుగ్గా అని తన ఆలోచనలోకి వెళ్ళి పోయినాడు. తరవాత ఎన్నిసార్లు పలకరించినా, ఆదే మాట, వినుగెత్తి వెళ్ళిపోయినాను.

మధ్యాన్నం అతన్ని చైర్మన్‌గా ఎన్నుకున్నాం.

మర్నాడు పొద్దున్నకి కొత్త చైర్మనుగార్ని పక్కలు విరగతన్నారని వూళ్లో గోల. ఏదో మధురమ్మ సంగతే ననిపించింది నాకు. పరిగెత్తాను శ్రీధర్ ఇంటిదగ్గిరికి. కదలకండా కప్పుకుని పక్కమీద పడుకున్నాడు. వాకిట్లోనే తల్లీ వెళ్ళాం వొచ్చి ఏడ్చారు. పెద్దదెబ్బలు తగిలాయనికాదుగాని, అవ్రతిష్ట వొచ్చిందని. సంగతేమిటని అడిగితే వాళ్ళకీ తెలీదు. నిన్నంతా ఒక్కమాట మాట్లాడలేదట. రాత్రి భోజనం చెయ్యలేదు. పదింటికిగావును చీకట్లో వెళ్లారు. రాత్రి పన్నెండింటికి ఎవరో బండిమీద తీసుకొచ్చి గుమ్మంలో వొదిలి వెళ్ళారు. దెబ్బలు ఎక్కువలేవు. మాట్లాడడు. నేను

వెళ్ళి తూచున్నాను. తక్కినవాళ్ళందర్నీ వెళ్ళిపొమ్మని నన్ను తలుపు వెయ్యమన్నాడు.

"ఒక్కమాటువెళ్ళి ఆమె ఎట్లావుందో చూసిరా," అన్నాడు.

"ఆమె ఎవరు?"

అతనికి కోపం వొచ్చింది.

"నీకు ఎవరో తెలీనట్టు..." అని, కాంతించి.

"వెళ్ళిరావా? నీ ఋణం ఎన్నడూ తీర్చలేను."

నాకు అర్థమౌతోంది. నీతిమీద మర్యాదమీద ఉపన్యాసం ఆరంభించాను. 'ఇదేమిటి? ఇన్నేళ్ళొచ్చి, ఇంత నిర్వ్యాజమైన ప్రజాసేవ చేసి, తీరా మేము చైర్మన్నుచేస్తే ...' అంటున్నాను. కాని వినటంలేదు.

"అదెవత్తె! అందమా? తెలివా? సంస్కారమా? ఎవత్తెనో అంట్లమొండని—"

చివాలున లేచాడు. "నోరుమూయ్యి. పో ముందు ఇక్కణ్ణించి."

పోవలసిందేమరి! కాని కోమటివాణ్ణి. గాంధిగారి శిష్యుణ్ణి—అతనికి చాల మిత్రుణ్ణి.

"ఏమిటి శ్రీధర్! నీకేదో పిచ్చెత్తింది..."

చప్పున మళ్ళీ లేచి ఘాటుగా అన్నాడు—

"అంతేలే. ఎన్నడో యీ మామూలు బూజుమనక ప్రపంచంలో, ఏదో ఒకటి నిజమైనదీ, ఉజ్వలమయిందీ జరిగినప్పుడు, అది ఉత్త పిచ్చి. దానికి లక్ష ఆటంకాలు. మొగుడూ, కులం, నీతీ...ఛీ, ఛీ..."

"మన శ్రీధర్ చలం పుస్తకాలు చదువుతాడా ఏమిటి?" అన్నాడు కాసేపుకింద వొచ్చిన ఇన్సూరెన్సు ఏజెంటు కుటుంబశాస్త్రి.

"చదివితేమాత్రం! నువ్వట్లా అయినావా ఏమిటి?" అన్నాడు నాగభూషణం.

"ఓరేయ్" యీ కుటుంబకాస్తో కూస్తో ఆదవాళ్ళని భీమా చేయించడానికి ముందు ఆ పుస్తకాలు చదవడానికి ఉస్తాడు తెలుసా?"

"ఐతే భీమాతో ఆగుతుందా?"

"కాని వీడిమొహంచూశా! మన్మధుడు స్వయంగావచ్చి శ్రీ హృదయంలోకి తన పంచబాణాలూ ఒక్క-సారి కొట్టినా లాభంలేదు వీడికి."

"ఏం?"

"వీడే..."

"డీశస్సీ" అన్నాడు కాంతారావు.

"నువ్వుకానీ మాటిక్యం. చాలా సరదాగా వుంది."

కాని మాటిక్యాన్ని అట్టే అడగళ్ళక్లేదు. చెప్పాలని కుతూహలం పొంగుతోంది అతనిలో.

"శ్రీధర్ అట్లా మాట్లాడ్డం చాలా విచిత్రం. లోకంతో ఏ తగాదా, ఫిర్యాదూలేని మనిషి ఎవరైనా అంటే శ్రీధర్. జైలుకి వెళ్లాడుగాని ఇంగ్లీషు ప్రభుత్వంతోకూడా తగాదాలేదు చివరికి అతనికి.

కళ్ళుమూసుకుని ఓ నిమషం పడుకుని,

"నామీద ఏమన్నా ప్రేమవుంటే, ఒక్క-సారి ఎట్లావుందో చూసి వొచ్చి నా ప్రాణాలు నిలబెడుదూ!" అన్నాడు.

"ఏం అపాయం వొచ్చింది ఆమెకి ఇప్పుడు?"

"వొచ్చింది గనకనే అడుగుతున్నాను."

"నీవల్ల నేనా?"

"సరేలే, వెళ్ళిరా."

"వెళ్ళి ఏమని అడగను ?"

"ఏదో మిషమీదబోదూ ! నన్ను మాట్లాడించకు," అని కళ్ళు పెదిమలూ బిగించుకుని పడుకున్నాడు" అని ఆగాడు మాణిక్యం.

చెట్టునీడ చిన్నదయింది. చలికాలపు మధ్యాన్నపు గాలి గడ్డిలోంచి సోమరిగా దూసుకుపోతోంది. భోజనానికి గంటకొట్టారు. వినేవాళ్ళల్లో కదలిక పుట్టింది.

"ఇంకా ఎంతవుంది ?"

"నాలుగుముక్కలు."

"కానీ..."

"భోజనం ?"

"అరగంట ఆలస్యంచెయ్యమని రూలింగు ఇస్తున్నాను. సూరయ్యా వెళ్ళి చెప్పు." ప్రెసిడెంటు ఆజ్ఞల్ని నెరవేర్చి తీరాలి.

"నేను వొచ్చిందాకా ఆగండి మరి."

"ముంచుకుపోదులే, పరిగెత్తు. కానీ భూణిక్యం, వొస్తాడులే వాడు."

"రానీండి."

"వెళ్లావా ఆ మధురం ఇంటికి ?"

"ఆ వెళ్ళా, గతిలేక."

"గతిలేక అంటాదేం ? ఏడికీ సరదాగానే వుంది."

"అసలు శ్రీధర్ అట్లా ఎందుకైనాడంటావురా ?"

"చలం పుస్తకాలు."

"వీచ్చేనంటావా ?"

"సన్నడక్కుండి. ఈనాటి వరకు నాకూ తెలీదు."

"కానీండి వొచ్చాను," అన్నాడు రోజుతో సూరయ్య.

"ముందు ఆమె భ ర్త కామయ్య కనపడ్డాడు. కోపంగా చిరాకుగా వున్నాడు. మాట్లాడలేదు.

"మధురమ్మగారు ఉన్నారా?" అన్నాను.

"ఏం సంగతి? ఎందుకు?" అన్నాడు దూకుడుగా.

"ఏమిటంటే మా కొన్సిలు పార్టీ లో...."

వినిపియకోకుండానే అతను. "ఆయనగారు పంపించారా తమర్ని?" అన్నాడు.

"ఎందుకా కోపం?" అన్నాను, నెమ్మదిగా.

"కోమటివాడు తప్ప ఎవరన్నా అట్లామాట్లాడగలరా?" అన్నాడు కొస్తుభం.

"ఆమాత్రం తెలివి నీకేది!"

"సైలెన్సు. ఎవరూ మాట్లాడవొద్దు కానీ మాజిక్యం."

"ముందు ఆ కొస్తుభంగాణ్ణి తరిమెయ్యండి. లేకపోతే నేను చెప్పను."

"కొస్తుభం! పోతావా? తన్నా?"

"ఇంక నోరెత్తితే వొట్టు."

"కామయ్య చప్పన మారాడు. "ఏమిటండీ ఈ తోభ! ఎందుకట్లా ఐనారండీ శ్రీధర్‌గారూ? ఎటువంటి మనిషి! మజికడండీ ఆయన! ఏదన్నా పిచ్చా? భూతమా? నిన్నరాత్రి పడుకున్నాం. ఎవరో మెల్లిగా తలుపు కొట్టారు. తరవాత గట్టిగా కొట్టారు. తెరిచి చూద్దును కదా శ్రీధర్‌గారు. 'రండి దయచెయ్యండి' అనబోతున్నాను. నావంకే చూడకండా లోపలికి, వెతుక్కుంటో మా పడకగదిలోకి పోతున్నారు. ఆయన కంఠం ఆ తప్పుడు ముండ...." అనేపి చెప్పడం ఆపి తప్పించి మాట్లాడాడు.

"గదిలోకి నరాసరి వెళ్ళిపోతున్నారు. నేను వెళ్ళి ఇద్దరికీ మధ్య అడ్డం నుంచున్నాను. నన్ను తోసేసి, 'రా, మధురం' అని దాని చెయ్యి పట్టుకున్నాడు. ఆ ముండ కూడా...." అని ఆపి.

"తరవాత నా వొళ్ళు తెలీలేదు. మండిపడి కేకలు వేశాను. ఏమీ ఎరగనట్టు, 'ఇదేమిటి ఏం చేశానని, ఇట్లా కేకలు వేస్తాడు?' అన్నట్టు చూస్తున్నాడు ఆయన. ఇంతలో నలుగురూ వొచ్చి, ఆలోచించకండా కొట్టేశారండీ పాపం ఆయన్ని! ఆ గుమ్మందగ్గిర పడిపోయినాడు. నేను వాళ్ళని ఆపేలోపలే ఇదంతా జరిగింది. ఆయనమీదనించి దాన్ని లాగేసి.... కాదులెండి....ఆయన్ని బండిలో ఇంటికి పంపేశాను."

దిగ్భ్రమచెంది కూచున్నాను. ఏమంటాం? ఒక్కమాట లేకండా లేచాను.

కామయ్య ఆదుగుతున్నాడు "ఆయన్ని చూశారా? ఏమిటీ గొడవ? ఏమన్నా చెప్పాడా?" అని నేను బైటికి వొచ్చేశాను. అప్పుడు జ్ఞాపకం వొచ్చింది నేను వెళ్ళినపని. తిరిగి గుమ్మంలోకి వెళ్ళి, "ఇంతకీ మధురమ్మ ఎట్లావుంది?" అన్నాను. నావంక తెల్లపోయి చూసి, "వుంది. ఎట్లాగో వుంది. ఆయినా మీకెందుకు నా సంగతి. పదండి" అన్నాడు కోపంగా. వెనక్కు తిరుగుతున్నాను. ఇంతలో చిరచిర వొచ్చింది మధురమ్మ "వొస్తున్నా, నేనూ వొస్తున్నా" అంటో. కామయ్య వొక్క తన్ను తన్నాడు ఆమెను. లోపలికి విరుచుకుపడి పోయింది స్పృహలేకండా. నన్నుచూసి 'మీరు పదండి' అన్నాడు. ఏం చెయ్యను? వెళ్ళిపోయినాను."

"కోమటాడు" అన్నాడు నాగభూషణం.

"అంతకన్న కాపుకుంకవి నుష్వేం చేస్తావో చెప్పు."

"సైలెన్సు" అన్నాడు కాంతారావు.

"తోవలో అనిపించింది. ఆమెనీ బాగా తన్నారని. తాళ్ళు తెంపుకుని వొచ్చిందేమోనని అనుమానమూ కలిగింది."

"తరవాత?"
"తరవాత నేనింక ఆమెని చూడలేదు."
"కబురన్నా తెలీలేదా?"
"లేదు. ఈనాటివరకు ఏమయిందో తెలీదు."
"చంపేశారు గావును."
"పారిపోయి వుంటుంది."
"ఆమె పిల్ల లూ?"
"పిల్ల లూ ఎదిగి పెద్దవాళ్ళవుతున్నారు."
"భర్త ఏమీ చెప్పలేదా?"
"ఎన్నడూ ఎవరితోనూ భార్య సంగతి ఎత్తినట్టు కనపడదు."
"మళ్ళీ పెళ్ళి చేసుకోలేదా?"

"లేదు. కాని ఎవరో అతని బంధువురాలు, అందమైన ఆమె వొచ్చింది. ఆమె పిల్ల లకి తల్లి గా వుంది. తక్కిందంతా కూడానే మో!"

"ఆమెని చంపి కృష్ణలో పారేసి వుంటారు."
"మరి మనవాడూ?...."

"వెళ్ళి చెప్పాను అతనితో ఏం జరిగిందో. ఒకమాట మాట్లాడ లేదు అతను ఎన్ని ప్రశ్న లడిగినానరే. వెళ్ళిపోయినాను. మర్నాటికి అతను లేడు. అంతే కథ. లేవండి భోజనాలకి." అన్నాడు మాణిక్యం.

"వుండు వుండు. ఇంకా గంటకొట్టలేదు. మూడునిమషాలుంది. అతని కుటుంబం ఏమయింది?"

"ఏమయింది? వుంది. ఆస్తినంతా వొదిలేశాడు కాదూ! పిల్ల ల్ని చదివించుకుంటో వుంది ఆమె. ఆమె అన్న ఎవరో వొచ్చారు కుటుంబంతో సహా. చాలా హాయిగా వున్నారు. ఓ పిల్లకి పెళ్ళికూడా చేసినట్టున్నారు. కథ కంచికి వెళ్ళింది మనం ఇంటికొచ్చాం. ఆదుగో గంట. లేవండి ఇంక."

* * *

రాత్రి భోజనాలై నాక, వాళ్ళంతా గుంపులు గుంపులై నారు. ఒకచోట ఎంకిపాటలు, ఇంకోచోట అభినయంతోకూడా 'కోడి నాకోడి' అని భజన. ఇంకోచోట ఎలెక్ట్రిక్ దీపాలకింద చీట్లపేక. ఇంకోచోట పాయింత్రం ఆడిన చదుగుడు, బంతాట వివరాలు ఎవరన్నా చూడవలిసిన దృశ్యమే అది. 'కోడిపాట' పాడేది చాలా భయంకరుడైన యూనివర్సిటీ లెక్చరర్. ఎంకిపాటలకి వ్యాఖ్యానం చేసేది ఓ సంస్కృత పండితుడు. చదుగుడులో గెలిచింది వృత్తిపన్ను కమీషనరు పొట్టమీదఎక్కి గుక్కనడిలించిన లాకుల గుమాస్తా. ప్రభుత్వోద్యోగుల్ని తిడుతున్న మాజిక్యాన్ని కేకేశాడు వరండాలో కూచున్న కాంతారావు. కాంతారావు ఆనాటికి ట్రెసిడెంటు. ఎవరూ అతన్ని ఆనాటికి అనుమానించడానికీ, అవమానించడానికీ వీల్లేదు అందువల్ల, వల్ల భా చార్ల పక్కచుట్టలో ముళ్ళకంపని పెట్టిందీ, వెంకటప్ప పూలుబోపేలో భాస్వరం మక్కని పెట్టిందీ, రాజయ్య భద్రంగా తెచ్చుకున్న సున్ని పిండిలో భుజంగరావు బొగ్గు పళ్ళపొడిని కలిపిందీ ఎవరో తేలలేదు. కాలవ నించి దబదబమొచ్చి తుచుకునేవ్చటికి ఎట్లా వొచ్చాయో మాజిక్యం టర్కిమ తువ్వాలనిండా ఇరుక్కుపోయి చిన్న చిన్న పల్లేరుకాయలు. దానికే తిట్టిపోస్తున్నాడు తన మిత్రుల్ని.

"మాజిక్యం! శ్రీధర్ ఆచూకీ ఏమన్నా తెలిసిందా?"

"వుండు వొస్తాను" అని పెళ్ళిపోయినాడు. కొంచెంసేవట్లో, రామి రెడ్డిని తీసుకొచ్చాడు.

"ఇతన్నడుగు."

"నాకేం తెలీదు. నేనుకాదు. నేను దూరంగా కూచున్నా"అన్నాడు.

"అదేమిటి?"

"వాడులేడూ, ఆ బ్లాకుమార్కెటు సిమ్మెంటుగాడు నరసయ్య, భోజనందగ్గిర వాడిగ్లాసులో ఎవరో ఫేసుపౌడరు పోశార్ర. మీసాలన్నీ తెల్లగా ఐనాయి. అదీ నేనంటాడు.'

"అదికాదోయ్—శ్రీధర్ని చూశావుటగా నువ్వు! ఎక్కడ చూశావు?"

"అమలాపురం దగ్గిర."

"మాట్లాడావా?"

"ఆ; చాలా కథవుంది."

"అయితే చెప్పు."

"ఉండు మరి. ఇప్పుడుకాదు. రాత్రికి నన్నేదోచేస్తారుట. అదేదో కనుక్కోనీ."

"చేసేదేదో ఎట్లానూ చేస్తారు. కూచో, నీకు వాళ్ళు తెలీకంటా మందిస్తాలే"

"పైగా అదా?"

"అంతకన్న డాక్టరు మిత్రుడు నీకు చెయ్యగల దేముంది? ఎవరు రక్షించగలరు? ఆ బ్లాకుమార్కెటుగాడినించి, పోయిన వీడు జ్ఞాపకతలేదూ...."

"వాణ్ణి ముందే తంతాను."

"వీల్లేదు. కూచో. ప్రెసిడెంటు ఆజ్ఞ."

"వాళ్ళని పిలు మాణిక్యం"

"శ్రీధర్ కథ! రండి" అని బిగ్గిరిగా కేకేశాడు మాణిక్యం.

మెల్లి మెల్లిగా ఒక్కొక్కరే వొస్తున్నారు పొద్దున్న విన్నవాళ్ళు.

"వీమిట్రా మాణిక్యం అరుస్తున్నాడు?" అన్నాడు పేక ఆడుతున్న సింగు, సిగరెట్ పెట్టెకోసం వెతుక్కుంటో.

"వీదో కథ చెప్పుకుంటారుగావునురా!"

"కథలా? పాతకథలా కొత్తవా?" అంటో పరధ్యానంగా సిగరెట్టు అందుకున్నాడు పెట్టెలోంచి.

(4)

"ఈ కొత్త కథలున్నాయే...." అంటో ఒక్క కేకేసి ఎగిరాడు.

ప్లేయర్సు పెట్టెలో సిగరెట్లబిదులు, కులకులలాడుతో రోకలిబండ పుడుగులున్నాయి.

"ఎవడ్రా? ఎవడ్రా?" అంటాడు. ఏం లాభం?"

మళ్ళీ ఆటకి కూచున్న తరవాత— "ఎవరన్నా ఓ సిగరెట్ ఇవ్వండిరా."

అంటే నాగయ్య ఇచ్చాడుగాని, అది గోల్కొండ. విసిరి వాడి మొహానే కొట్టాడు.

"సిగ్గులేదురా! ఒరే! ఆ వంద ఎకరాలూ చచ్చేటప్పుడు కట్టుకు పోతారా? వెధవ సిగరెట్టూ నుప్వూనూ! వాటికన్న రోడ్డుమీద ఎంగిలి పీకెలు వీరుకు కాలవరాదూ, నాటోటివాళ్ళు పారేసినవి?"

"వెధవదగుల్బాజీ పోలీస్ ఉద్యోగం చెయ్యకపోతే, నాలుగు ఎకరాలిస్తాను నాకు సాగుబడిచేసి బతుకు." అన్నాడు నాగయ్య.

పోయిన సత్యాగ్రహంలో నాగయ్య బొమికలు విరగతన్నించాడు జింగు.

"సరేలే. ఏమిట్రా ఆ మాజీక్యం అరిచాడు? పోగ్గై నాయ మహాసుభావులు వినడానికి! ఒరే ఈ పత్రికల్లో కథలున్నాయే! ఒరే జోషువా! నువ్వెప్పుడన్నా ఈ పత్రికలు చదువుతావురా!"

ఏమన్నా పుట్బాల్ మాచెస్ వుంటాయా"

"కాదురా. వాటిల్లో కథలు."

"కథలా? కథలు నేనెందుకు చదువుతాను? అవి ఆడపిల్ల లకి. అసలు నేను చదువుతానని ఎందుకనుకున్నావు?"

"ఏదో ఇందాక భోజనం దగ్గిర కవిత్వం అప్పచెప్పావులే. అందుకని."

"అదా? ఒకడుదా. మా ఇంటిపక్క దొడ్లో కుంకుడి చెట్టుకింద కూచుని అల్లాడుదా ఆ పద్యాన్ని! కవిగాడుట! నా జరంలో అదేపనిగా పదిరోజులు విన్నాను. మా ఆత్తయ్య మూలుగులు వినకండా తప్పించుకోడానికి. రాత్రింబవళ్లు అదేపనిగా అరిచేవాడుదా ఆ పద్యాన్ని."

"మీ ఆత్తయ్య ఎందుకు మూలిగేది?"

"పదిహేనేళ్ల కిందట మామయ్య బతికి వున్నప్పుడు ఆవిడ పాంజేవులో, వంకీలో, ఏదోనగ బయ్యాడుట. అందుకని."

"జోషువా! ఆ పద్యం నేనిందాక సరిగా వినలేదు. మళ్ళీ చదవరా!"

"నోరు మయ్యి."

అన్ని వేపులనించీ వొన్సుమోర్ అనికేకలు. ఎందుకో తెలీకండానే దూరాన్నజడ్జిగారికి వోణీవేసి నాట్యం చేయిస్తున్న గుంపుకూడా అందుకుని వొన్సుమోరని అరిచింది. జడ్జీ నాట్యానికి వెనక "ఆసుమానీ చూడియా" అని పాట పాడుతున్న రౌడీ అల్లం పాట ఆపి "వొన్సుమోర్" అని అరిచాడు.

"పాడరామరి! ఇంక తప్పదు."

"సరసిరుహాక్షి నిన్నుగని సంతసమందగ
నోవలేదు, నే
నరయగ పారిజాత కుసుమాస్త్రుని బానినగాన—"

అని చదువుతో వుండగా.

"భజింపుడీ, దుర్గ, భజింపుడీ.
భజింపుడీ, బూరి, భజింపుడీ,"

అని కొందరూ.

"మోయింపుము భారాలూ—

వాయింపుము మద్దెలలూ—
ఆడింపుము దవడలనూ—
కబళింపుము ఇడ్డెనలూ—"

అంటో ఇంకోజట్టూ, తాళాలతో, డబ్బాలతో వొచ్చారు. ఒక కుర్చీని పల్లకిలాగుకట్టి, దాంట్లో కావిలి ఏనాది అతని హాస్యాన్ని దేవతలా అలంకరించి కూచోపెట్టారు. కాగితాలు రెండు, వెలుగుతున్నాయి, మామూలు గొడుగులు ఒకరు పట్టారు. సిరద్దారు జిల్లేడూ, తంగేడూ పూదండలు వేసుకుని, గంధం రాసుకుని తాళాలు మోయిస్తో ముందు ఆడుతున్నాడు. పక్కన ఇద్దరు వకీళ్ళు. వాళ్ళు వెళ్ళిందాకా పేకా, పాటా ఆగిపోయింది అమ్మవారికి ఆగ్గి పుల్లల హారతు లందిచ్చారు కొందరు. కొందరు సాష్టాంగపడ్డారు. కొందరు భజనలోచేరి కొ త్త పాటలు ప్రారంభించారు.

"ఇన్నాళ్లేడున్నావే నారాయణమ్మా
సిగరెట్టు కాలుస్తావా నారాయణమ్మా"

అని పాడుతో సయ్యద్ అమ్మవారి వెంటపడ్డాడు.

ఇంతలో ఎవరో "శ్రీధర్‌కథ చెప్పకుంటున్నారు" అంటే వరండా వేపు పోయినాడు.

చీట్లపేక దగ్గిర ఆడకుండా చూస్తున్న సుబ్బారావు అంటున్నాడు– అతను ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ -

"పత్రికల్లో కథలు పెడబుల్లి వాడు చదువుకాడు అప్పుడప్పుడు, ప్రతి కథలో ఓ అబ్బాయి వుంటాట్ట ఓ గదిలో."

"గదిలో ఎందుకు వుంటాడు? ఏమన్నా జబ్బా!"

"కాదురా వుండు. ఎందుకో వుంటాట్ట. అతని చేతిపక్కనే గోడకి కిటికీ. దాంట్లోంచి చూస్తోవుంటాడు."

"ఏం చూస్తో వుంటాడు అంతకాలం?"

"వూరికెనే చూస్తో వుంటాడు. ఆ ఇంటికి ఎదురుగా వున్న ఇంటికి ఈ కిటికీకి ఎదురుగా ఒక్కేఎత్తున ఓ కిటికీ ఉంటుంది."

"నేనెక్కడా చూడలేదే అట్లా వుండడం."

"వీళ్ళ కథల్లో వుంటుంది"

"అదేమన్నా కిటికీల కథా?"

"ఆ కిటికీ వెనక ఓ అమ్మాయి వుంటుంది. యవ్వనవతి."

"ఎందుకు వుంటుంది? పెళ్ళిచేసుకుని పోదా? ఇంటో పనులు వుండవా ?"

"ఏమో! ఆ రాసేవాడిని అడుగు. పైగా ఆ కిటికీలోకి తల దువ్వుకుంటూ చూస్తుంది."

"అంత రోడ్డూ, కుక్కలూ, గాడిదలూ, బళ్ళూ అన్నీ వుండగా ఎదురు కిటికీకేసి ఎందుకు చూస్తుందేం? ఈ ఎలిక కన్నంలో వున్న చీకటి గబ్బిలం కోసం?"

"తరవాత...."

"వాడిమీద ఓ సున్నంపెళ్ళ విసురుతుంది."

"ఆ కిటికీలకి కమ్మీలు వుండవా?"

"విసరవలిసిందే. కళ్ళల్లో పడేట్టు...."

"కాదోయ్. ప్రేమసందేశం ఆ సున్నంపెళ్ళ."

ఆంటూండగా వాళ్ళమధ్య ఉన్న పేకాట బల్లి పైకి లేచింది. ఆపైన వున్న బట్టతో సహా నడవడం ప్రారంభించింది. తరవాత పెద్ద గోల.

ఇంతలో పొద్దుటివాళ్ళు వరండాలో చేరుకున్నారు. ముందు నయ్యర్ వొచ్చాడు; దేవి ఓరేగింపు నించి. అతనికి తులసిమాల వేశారు. పంగనామాలు పెట్టారు. ధోవతి కట్టాడు; విశాఖపట్టం సినీమా ప్రొప్రయి

టరుగారిని ఓ గాడిదమీద ఎక్కించి తోలుతున్న గుంపులలో వున్నాడు కౌస్తుభం. మాణిక్యం కేక వినడంతోనే ఆయన్ని గాడిదమీద నుంచి తోసేసి "నాకవసరమైన పని వొచ్చింది వాహనాన్నియ్యి" అని గాడిద మీద నెక్కి సరాసరి గాడిదతోనే వరండాలో సభకి వొచ్చేశాడు. సూరయ్యా, డేనియల్ భరతనాట్యం చేస్తున్నారు. తాము తిరువాన్మూర్ సోదరీమణులమని చప్పున మానేసి సభకి చేరుకున్నారు కాళ్ళగజ్జలకోసమే. కుటుంబశాస్త్రిని నాటకంలో నడుంవరకు పాతేశారు. కనక వెంటనే రాలేక పోయినాడు. చదరంగంలో ఎదటివాడి రాజుని కట్టబోతున్న నాగభూషణం వొస్తున్నానని కేకవేశాడు.

"రామిరెడ్డీ! కానియ్యి. పొద్దున్నమల్లే ఎవరూ మధ్య మధ్య మాటలు పెట్టకూడదు." అన్నాడు డాక్టరు కాంతారావు.

"ఎప్పుడు చూశావు?"

"నాలుగేళ్ళయింది నేను అమలాపురం వెళ్ళాను...."

"అమలాపురంలో నీకేం పని. ఒంగోలు మనిషికి?" అన్నాడు మాణిక్యం.

"నీకెందుకురా!"

"అమలాపురం వెళ్ళాట్ట. ఎందుకు వెళ్ళాడు? నాకు తెలుసురోరా? చెప్పనా!"

ఏం చెపుతావో తెలుసు. అంతా అబద్ధం."

"అబద్ధమైతే ఇంకేం? అక్కడండీ, జానకమ్మగారని ఒక సుందర వితంతూ లలామ వుంది. ఆమె...."

"నోరు ముయ్యి."

"మాణిక్యం వుండరా."

"ఏంలేదు. అక్కడ రిటిస్తారు మన సూర్యప్రకాశం. సముద్రం దగ్గిరికి షికారుపోదాం రమ్మన్నాడు."

"ఏం? వొంగోలునించి సముద్రం చూడ్డానికి అమలాపురం వెళ్లాలా? వీడు చెప్పే మాటలు ఒక్కటీ నమ్మకండి."

"మాణిక్యం, నోరుముయ్యి. మధ్య మధ్య మాట్టాడితే పొద్దున్న గుంజుకుంటివే?"

"అదికాదురా. వీడసలు శ్రీధర్ని చూడనేలేదు. అన్నీ అబద్ధాలు. నమ్మడానికి వీల్లేదు."

"చెప్పనీ ముందు. నువ్వు పొద్దున్న చెప్పినవన్నీ నిజమైనట్టు."

"చూశారా? చూశారా? మరెందుకు చెప్పమని చంపారు?"

"వూరుకోరా. కానీరా రామిగా."

"వాళ్ళ పేర్లు మరిచిపోయినాను, బొండాడో ఏదో వూళ్లో ఓ రాజుల ఇంటో విందుకి వెళ్ళాం."

"చూశారా? వాళ్ళ పేర్లు కూడా మరిచాడ్ట. నిజమైతేగా! అమలాపురం అని ఒక్క పేరు నాలుగో క్లాసులో జిల్లా భూగోళంలో చదివాడురా. అదీ జ్ఞాపకముంది. నిజమైతే ఆ రాజుల పేరు చెప్పు."

"నేనేం చెప్పను. వెళ్ళిపోతున్నాను, రండిరా."

"మాణిక్యం, అరగంట వరకు నీకు మౌనం ఆర్డర్ వేస్తున్నాను." అన్నాడు ప్రెసిడెంటు.

మాణిక్యం డేనియల్‌ని గోకాడు అడ్డు తగలమని.

"కాని రెడ్డీ"

"ఆ రాత్రి నిండు వెన్నెల."

"పత్రికల మల్లేనే వీడు తలుచుకున్నప్పుడల్లా చంద్రుడికి ఆర్డరిస్తాడురా వెన్నెల కాయమని" అన్నాడు డేనియల్.

"పడవలో సముద్రతీరానికి వెళ్ళాలని. మేం కట్టించుకున్న పడవ చాలా శుభ్రంగా అందంగా వుంది. నలుగురం ఎక్కాం. చుక్కానీ దగ్గిర ఓ ఆడది కూచుంది.'

"అప్పుడే అనుకున్నా, రామిగాడు కథ ప్రారంభించాడా, ఆడది వొచ్చి తీరుతుంది."

"ఆడ నీ చుక్కాని ఈడనే గడ ఏసి"

"ఇందాక పాడుతోవుంటే విన్నాడు. దానిమీద కల్పించాడురా ఈ కథ!"

"రామిగా, నువ్వు ఆ టీచర్‌పని వీడవకపోతే, పత్రికలకి కథలు రాసుకోరాదురా" అన్నాడు అప్పుడే వొచ్చిన నాగభూషణం.

"ఆడదీ చుక్కాని. మొగవాడు గడఏసి' అని వాడరాదురా? తీరి పోతుంది."

ప్రేసిడెంటు ఆడవాళ్ళ ప్రవక్తి తీసుకురాకూడదనే రూలుని జ్ఞాపకం చేశాడు.

"వాళ్ళు మామూలు పడవవాళ్ళలాగ లేరు. తెరచాప ఎత్తి ఆ మొగఆతను ఆమె దగ్గిర వెళ్ళి కూచున్నాడు. ఆతన్ని చూస్తే నాకేదో దూరం జ్ఞాపకాలు. ఆమెతప్ప ఆతనికి ఛేమెవరం లేము. ఎవరు వాళ్ళు అని అడిగాను. మమ్మల్ని తీసికెడుతున్న రాజు, ఎవరోనండి! బాగా చదువుకున్న వాళ్ళలాగు వుంటారు. ఓ వీడదయింది...."

ఇంతలో పెద్ద కోలాహలం.

"కోసలరావు వొచ్చాడు, కోసలరావు వొచ్చాడని...."

"కోసలరావా!" అని అందరూ పరుగెత్తడానికి లేస్తున్నారు- ఆ సభలో వాళ్ళంతా.

ఇంతలో కోసలరావే అటు వొచ్చాడు వెనక గుంపుతో.

"ఎక్కణ్ణించి వూడిపడ్డావు?"

"మీ ఇన్వెస్టిగేషన్ నాకు ఎక్కడ చేరిందంటావు ? రామనాథ్ తగ్గిర పల్లెటూళ్ళో. అన్నీ వాదిలి పరుగెత్తుకుని వొచ్చాను. కానీండి. భోజనం చేసి వొస్తాను. ఏమిటీ సభ?"

"శ్రీధర్ కథ!"

"శ్రీధర్ కథా! శ్రీధర్ కథ మీకేం తెలుసు?"

"నీకు తెలుసా!"

"తెలీక!"

"శ్రీధర్ కథ కోసలరావుకి తెలుసుట."

"ఇంకేం ? ఈ రెడ్డిగాడి అబద్దాల్ని కట్టిపెట్టించి, కోసలరావుని చెప్పమందాం!"

"కోసలుగాడు తక్కువ కోసేటట్టు!"

"ఏమిట్రా? నేనెప్పుడు అబద్దాలు చెప్పాను?"

"నీ జీవితమే అబద్దం. ఎక్కడో రామనాథ్ దగ్గిర్నించి వొస్తు న్నాట్ట బందరు బుట్టాయి పేట నుంచి వొచ్చి వుంటాడు."

"బందరే అయితే ఇంత ఆలిస్యం ఎందుకురా?"

"ఎందుకులే నీ రహస్యాలు ఎత్తడం. రాత్రిందవళ్ళు టొనుహాలు పక్కన మేడకిటికీ వేపు చూస్తో నీ తపస్సు ఎవరికి తెలీదు?"

"అంతేనన్న మాట నీకు తెలిసింది, ఇప్పుడు చెపుతున్నా వినుఅది మన....జమీందారుగారి వ్యవహారం మీద!"

"మరి నువ్వు ఆ మేడ యజమానురాలుతో కుర్తాళంలో మూడు నెలలు ఏం చేస్తున్నావు ? ఆ దర్జీ వాణ్ణించి తప్పించితరవాత! తెలీదను కోకురా! నీ వొక్కడికే కాదు రహస్యాలు కనిపెట్టే ప్రజ్ఞ."

"అది వాడి ఫీజురా. ఇంక వూరుకో, కోసల్ ! నువ్వెక్కడ చూశావురా శ్రీధర్ని ?"

(5)

"అట్లా అడిగితే కాదు, కథ సరైన సెట్టింగులో చెప్పాలి."

"ఐతే భోజనం చేసిరా ముందు. ఈ లోపల రామిరెడ్డి చెపుతో వుంటాడు."

"ఇంక రామిరెడ్డి ఎందుకు?"

"అట్లాకాదు. కోసల్! ఎన్నాళ్ళయిందిరా, నువ్వు అతన్ని చూసి?"

"పోయిన ఏడే."

"ఓ! అయితే రామిరెడ్డిది ముందు కథ. అదీ విన్న తరవాత కోసల్ stop-press news స్టాప్ ప్రెస్ న్యూస్."

"ఈ తమాషా చూడండి ముందు. లైటు దగ్గిరికి రండి."

అంటో తన చేతి సంచీని తెరిచి, చప్పున నోరు వేళ్ళాడేశాడు, కోసలరావు. దాంటో రెండు చిరిగిన పాత గుడ్డలున్నాయి.

"ఇదేమిటి? ఎవరి సంచీ ఇది?"

"సంచీ మారిపోయిందా? ఎవరినడుగుతావు? రైల్లో ఎవడిదో సంచీ పట్టుకొచ్చినట్టున్నాడు వీడు." అన్నాడు అతని వెనక గుంపులో వున్న సాంబం.

"అప్పుడే మొదలు పెట్టావురా అల్లరి! ఎక్కడ దాచావు చెప్పరా సాంబం!"

"ఏమో వెతుక్కో, నన్నడుగుతావేం ? పోయిన ఏడు నాచేత చీకట్లో కట్టించావే చిరుగుపంచ అదే ఇది." అన్నాడు సాంబం కసిగా.

అట్లా పోట్లాడుకుంటో వెళ్ళిపోయినారు వాళ్ళు.

"కానీరా రెడ్డీ!"

"ఆ రాజు అన్నాడు. ఓ యేడాదీ కిందటనించి చూస్తున్నాను వీళ్ళని. దర్యాప్తు చేశాను. ఎవరో ఎవరికీ తెలీదు. చెప్పరు. వాళ్ళిద్దరూ ఒకరికొకరు. ఎవరితో సంబంధం లేదు. ఆ పడవకూలి వాళ్ళ జీవితం.

ఈ పూరికీ సముద్రానికీ మధ్య పడవ నడుపుకుంటో వుంటాడు. తక్కిన పడవవాళ్ళకీ ఏమీ తెలీదు," అన్నాడు. నా క్యూరియాసిటీ ఎక్కువయింది. ఏదో జ్ఞాపకం ఆ పడవ అతన్ని చూస్తే. మెల్లిగా వెళ్ళి వాళ్ళిద్దరి పీటు దగ్గిరా కూచున్నాను. ఆమె చుక్కాని వెనక లోతుగాపడే కరిగించిన వెండి చారలోకి చూస్తోంది. పది నిమిషాలై నా అంతే. ఏమిటా చూస్తోంది అని నేనూ చూశాను. చూస్తే గొప్పకవి వర్ణిస్తే మనకి మామూలు దాంటో అందం కనపడుతుంది చూడు. అట్లా ఆమె వెన్నెల నీటితో ఆడుకునే అందాలు, ఎన్నాళ్ళనించో తాను చూసిన రహస్యాలు నాకు చెపుతున్నట్టనిపించింది."

"ఓరి రెడ్డిగాడికికూడా కవిత్వంరోయ్!"

"వీం రెడ్డి కవులు లేరురా?"

"వాళ్ళమొహం! ఏ బ్రాహ్మలచేతో రాయించుకుని తమ పేర్లు పెట్టుకున్నారు డబ్బిచ్చి."

"ఏం గొప్పగా మాట్టాడుతున్నావే! ఒక్క బ్రాహ్మలకే కవిత్వం వొచ్చినట్టు!"

"ఎందుకురా తగాదా? డబ్బు తీసుకుని కవిత్వం అమ్ముకునే వాళ్ల ఆ బ్రాహ్మణ దొర్భాగులుకాక ఇంకెవరురా."

మళ్ళీ ట్రెసిడెంటు జ్ఞాపకం చేశాడు కులాల తగాదాలు తీసుకురా కూడదన్న రూలుని.

"ఇట్లా నన్ను డిస్టర్బు చేస్తే నేను చెప్పలేను."

"లేదు. లేదు. నీ చిత్తం వొచ్చినట్టు కొయ్యి."

"పాటలు కూడా పాడు. ఎవరు వొద్దన్నారు? నీకేం? నీ మాటలు వినేందుకు గుమిగూడిన ఈ సభాసదుల తెలివిని మెచ్చుకోవాలిగాని!"

"సైలెన్సు. చెప్పరా రెడ్డిగాడా!"

"అతని దృష్టి ఆమెమీద. అంతటా వెన్నెల అంతులేకుండా. ఎదురుగా కాలవ. దూరంనించి దగ్గిరికి వొస్తున్న సముద్రపు పిలుపు. వొడ్డున తోటలు, బయళ్ళు, చిన్నచిన్న కలవరాలు. తటాలున నీళ్ళల్లోంచి ఎగిరి దూకే చాపల మెరుపులు, అవో గొప్ప అనుభవమనుకో. ఆ రాత్రి వాళ్ళిద్దర్ని చూస్తో నేనూ వీదో మగతలో నిశ్చలంలో పడిపోయినాను. అంటే నన్ను నేను మరచిపోయినాను. మేలుకునే, అన్నీ చూస్తోనే, ఏమీ ఆలోచన లేకండా, ఇంకా ఆట్లా ఎప్పుడూ పెదుతున్నామనుకో, ఎక్కడికి? ఎంతసేపు? అనే ప్రశ్న లేకండా ఆ వెన్నెల్లో కలిసిపోయి."

"నిద్రపోయినాడురా వీడు?"

"చుక్కాని వెనక నీళ్ళచేపే గలగల వొకటే స్మృతి. నా మిత్రులు ఏవో మాట్లాడు కుంటున్నారు గావును. నేనూ కొత్తేగా వాళ్ళకి. అందుకని నా (mood) మూడ్‌కి నన్ను వొదిలేశారు."

"నీళ్ళల్లోకి తోపేశారు కారు. మంచివాళ్ళు ఇంకా."

"చాలా మర్యాదస్తుడివి. వాళ్ల తో వాళ్ల గెస్టుగా షికారు బైలుదేరి, వెళ్లి పడవవాళ్ల దగ్గిర కూచుని నిద్రపోయినాట్ట వీడు. నేనైతేనా ? వీణ్ణి అక్కడే పాతేద్దును."

"క్రమంగా సముద్రం హోరు వినిపించింది"

"వీడి గురకే అది, చుట్టలు కాల్చి కాల్చి."

"ఆ పడవ అతను లేచి తెరచాప స్తంభం దగ్గిరికి వెళ్లాడు. అతన్ని చూస్తే...."

ఇంతలో కుటుంబశాస్త్రి కాళ్లు దులుపుకుంటో వొచ్చిపడ్డాడు వాళ్ళ మధ్యకి.

"ఏమిట్రా కథ చెప్పేసుకుంటున్నారా?"
"ఎక్కడ చచ్చావు ఇంతసేపు?"
"నన్ను పాతేశార్రా! గట్టిగా పట్టుకుని...."
"ఆ లోకం కబుర్లేమిటి?"

"ఏ లోకం ?"

"అదేరా, చచ్చావుగా ?"

"నిన్ను చంపుతా ముందు."

"చావకపోతే, ఎందుకు పాతేశార్రా !" అన్నాడు సయ్యదు.

"అది మీసాయేబుల్ని. కాదురా, గొయ్యితీసి వుంచారు గావును. నాటకానికి స్టేజీకడదామని తీసుకుపోయి, నాటకంట, నేను అదేదో రుషినని, నన్ను నడుంవరకు పాతేసిపోయినారురా."

"వాళ్ళకి బుద్ధిలేదు. నభుంవరకేనా ?"

"నీ నడుం విరక్కొడతా. నోరుముయ్యి."

"చాల్లే కూచుని విను. తెల్లారి దాకా వుండకపోయినావా ? నీళ్ళు పోద్దును."

"ఎందుకు ?"

"చిగిర్చి పువ్వులు పూస్తావని."

"పీడలోంచి పువ్వులా ! అవెట్లా వుంటాయో !"

"లంచాల పుష్పాలు."

"ఇకచాలు. కానీ రెడ్డీ. చాలా సరదాగా వుంది."

"ఏం చెపుతున్నాను ?"

"నిద్రపోయినావు. ఎవరు లేపారు నిన్ను ?"

"నోరు ముయ్యి...ఆ పడవ అతన్ని నేనెప్పుడో బాగా ఎరుగుదు ననిపించింది. మేం రూం మేట్సు కదరా రెండేళ్ళు !"

"తెలుసులే. పైగా చెప్పకుంటా వెందుకు ?

"ఎవరు రూం మేట్సు ?"

"ఫీడూ, శ్రీధర్."

"రూం మేట్ లేకుండా వుండడుగా వీడు! శ్రీధర్ వైటకిపోగానే, ఆ పనిమనిషి రూం మేట్ వీడికి."

"అందంగా వుండేదికదా! కాని...?"

"రూలింగ్" అన్నాడు ప్రెసిడెంటు.

"మాకు రెండు పక్కలా వెన్నెల ఇంకిన ఇసిక ఆకాశాల చివరి వరకు, ఎదురుగా మావంక గంతులేసి పిలుస్తో సముద్రం. ఓ దిబ్బమీద వింత అల్లికల నీడలతో సరుగుడు తోట. ఆ రాత్రి అక్కడ, మనపూట్లూ, అంగళ్ళూ, దీపాలూ, రోడ్లూ మనసునించి కూడా చాలాదూరం! పడవ దిగి ఆ గాలిని పీలుస్తో ఏం చెయ్యాలానికీ తోచక నుంచున్నాను. అతను, ఆ పడవ అతను, తెరచాప చుట్టి పడవని కట్టేస్తున్నాడు. ఆమె వొడ్డుకి దూకింది. ఆమెది వుత్త పల్లెవాళ్ళ ముతకచీరె, ఆ పమిటకింద జాకెటు వుందో లేదో! జుట్టు ఆసలు దువ్వి ఎన్ని నెలలై ందో! అతను మోకాళ్ళ వరకు ఓ పంచా, చిన్న చొక్కా, జుట్టు పెరిగింది. కాని మూతి గొరిగే వుంది. మా వంక తలెత్తి చూడలేదు. నేను ఇంక ఆగలేకపోయినాను.

"నేను నిన్ను ఎరుగుదును కదూ!"

ఒక్క నిమిషం నావంక తేలేనట్లు చూసి, లేదని తలవూపి, తిరిగేశాడు. ఆమె వొచ్చి, అతన్ని ఎవరన్నా ఎత్తుకుపోతారేమోనన్నట్లు. అతనిచెయ్యి పట్టుకుంది. దూరంగా చూస్తో ఇద్దరూ, పక్కన నీడలే తోడుగా నడిచి వెళ్ళిపోయినారు. ఆ దిబ్బవేపు. నేనట్లానే చూస్తో నుంచున్నాను. తరవాత సముద్రందగ్గిర తిరిగాం మేం నలుగురం. కాని నేను వాళ్ళల్లో లేను. మూడు మైళ్ళు నడిచి మాకు సిద్ధంచేసిన డాక్ బంగాళాలో నిద్రపోయినాము."

"అప్పుడేమో నీ పక్కలోకి ఓ గంధర్వకన్య వొచ్చింది. అవునా?"

"ఆ సొరిన్ కథలు చదివాడు గావును. వీడూ మొదలుపెట్టాడు."

"వీడు రాస్తే ఎవడూ చదవడు. అందుకుని మనం దొరికాం కదా అని ఇదే సమయ మని మనకి పట్టిస్తున్నాడు."

"అవును మరి. ఈ రెడ్డిగాడ్ణి ఓ పెద్దనిచేసి మధ్య కూచోపెట్టుకుని, 'కథ చెప్పరా' అంటే అంతకన్న ఏం చేస్తాడు ?"

"చెప్పు రెడ్డి ! వాళ్ళతో నేమిటి !"

"వాళ్ళని వెళ్ళకొట్టేస్తేనేగాని, నేను చెప్పను."

"ఎవరెవర్ని ?"

"ఆ నాగభూషణాన్నీ, సూరయ్యనీ, దేనియల్‌నీ."

"పొండిరా."

"మేమింక మాట్టాడం."

"మాట్టాడితే చెప్పను."

"ఏమో ! చెప్పకపోతే కొంపలు మునిగినట్టు !"

"నువ్వనూరా కొస్తుథం ?"

"మరిచిపోయినాను. కానీ, నోరెత్తను."

"ఆ ఉదయం అడిగాను నా మిత్రుల్ని వాళ్ల రాత్రి ఎక్కడికి వెళ్ళి వుంటారని. ఆ చుట్టు పక్కల పల్లెవాళ్ళ గుడిశలు వున్నాయిట, అక్కడికి వెళ్ళివుంట రన్నారు. మావరండాలో నిలిచి కొబ్బరిచెట్ల కొమ్మలలోగుండా కనపడే సముద్రం నీలాన్ని వొదిలి. ఆ సరివితోట వేపు వెళ్ళాను. గాలి నించి దిబ్బని అడ్డంపెట్టుకుని అయిదారు గుడిశలున్నాయి ఓ దొరువు ముందు. వాకిళ్ళముందు చేపలు ఎండకి పరిచారు, ఓ గుడిశముందు కూచుని వున్నారు. రాత్రీ పడవవాళ్ళు, విస్తర్లో రెండు ఎండు రొట్టెల్ని పెట్టుకుని పచ్చడి నంచుకుని సమంటతో, నన్ను చూడలేదు. సగం చస్తున్న మొగలిపొద నీడలో నుంచుని చూశాను ఆతనివేపు. అప్పుడు గుర్తు వొచ్చింది ఆతను శ్రీధర్ అని."

"హారే. కల్పిస్తే కల్పించావుగాని, మళ్ళీ వాస్తవంలోకి తెస్తే ఎట్లా ! సముద్రం. ఆకాశం అను. శ్రీధర్ సంగతి ఎందుకు?" అన్నాడు సయ్యద్.

"శ్రీధర్ ఓ చాపల మధ్య గుడిశముందు కూచుని ఎందుకొచ్చె నములుతున్నట్ట. ఏమంటావు మాణిక్యం?" అన్నాడు డేనియల్.

"ఏమోనబ్బా! శ్రీధర్ సంగతి ఏం చెప్పినా, నమ్మడానికి వీల్లేకండా అయింది నా పని."

"అప్పుడు శ్రీధర్‌తో మాట్లాడావా? శ్రీధరేనా?"

"వీడు దగ్గిరికి వెళ్ళకముందే వాళ్ళిద్దరూ సముద్రపు కొంగలుగా మారి ఎగిరిపోయినారు. ఔనా?"

"పోనీ వాణ్ణి చెప్పనీయరాదురా?"

"ఎందుకు? వాడికిమాత్రం ఆయానంకదూ? ఎంతసేపని కల్పిస్తాడు ఆదేవరసగా?"

"రెడ్డీ ఎప్పుడన్నా, సినీమాలో కథచెప్పేవాడిపని చేశావా?"

"ఏం? కాంతారావ్. వీళ్ళని పొమ్మనరాదూ?"

"వాళ్ళతోనేంలే. చెప్పు."

"దగ్గిరికివెళ్ళి 'శ్రీధర్' అన్నాను.

'అదంతా మరిచిపో. వెళ్లు. నేను పడవవాణ్ణి.'

నేను మాట్లాడుతోవుంటే ఆ స్త్రీ ఎవరో భయంగా చూస్తోంది. శ్రీధర్ని గుర్తుపట్టి నేను లాక్కుని పోతానేమోనని.

"సరేలే పడవవాడివే. నాతో మాట్లాడ్డానికేం?"

'చూడరా రెడ్డీ! (నిన్నరాత్రి నన్ను ఏమండి ఆపంచన హుచోకండి అన్నాడు శ్రీధర్) శ్రీధర్ వచ్చాడు. లేదు - నన్నెందుకు వీడిపిస్తావు? పో. ఇంత ప్రపంచం వుండగా ఈయూల కెందుకొచ్చావు? పో నువ్వు

నీబోటివాళ్ళతో నాకు సంబంధంలేదు. నిన్ను నే నెరగను. పో" అన్నాడు దూకుడుగా.

"ఎట్లా పోనురా నిన్నుచూశాక? అందులో ఇట్లాంటి స్థితిలో!" అన్నాను.

నా బాధ అతనికీ తట్టినట్టుంది. "నన్ను చూడలేదనుకో" అన్నాడు.

"పోపిలే, నాతో మాట్లాడితే నేంపోయింది?"

దూకుడుగా లేచాడు.

"ఏం పోయిందేమిటి? మొదట అట్లానే వలకరిస్తారు. తరవాత ప్రశ్నలు. శ్రీధర్ కనపడ్డాడని అందరితో చెప్పడం. నేను హాయిగా వున్నానన్రా అన్నా నన్ను చూసి దిగులుపడడం, నన్నెందుకు చంపుతారు బాబూ! పొండి" అని అక్కజ్ణించి సముద్రంవేపు నడిచిపోతున్నాడు. నేను వెంటపడ్డాను."

"చూడు శ్రీధర్! నే నట్లాంటివేం చెయ్యను. నిన్ను చూశానని ఎవరితోనూ చెప్పను.... నేను."

"మరి వాడితో అట్లాచెప్పి, వాడు కనపడ్డాడని, ఈ సంగుతులన్నీ మాతో చెపుతున్నావేం ఇప్పుడు?" అన్నాడు కౌస్తుభం.

"చెప్పనీరా! అవన్నీ నిజమైతేగా! వీడు శ్రీధర్ని చూడనూలేదు. ఏమాటా యివ్వనూలేదు" అన్నాడు సూరయ్య.

"పోనీ కల్పించడంలో కూడా నిజాయితీ లేకపోతే ఎట్లా! మాట ఇచ్చి తప్పానని చెప్పుకోడం ఓ గొప్పా వీమిట్రా?"

"అసలు అమలాపురం ఎట్లా వెడతారో కనుక్కో- వాణ్ణి. రైలు స్టేషన్ కదరా?" అన్నాడు కౌస్తుభం నవ్వుతో.

"నాకువట్టిన దురదృష్టం ఏమని చెప్పుకోను? మాజిక్యం ఆడిగితే పొరపాటున మరచిపోయి 'శ్రీధర్ని చూశాను' అన్నాను. ఆ వివరాలు

చెప్పమని కూచున్నాడు. చెప్పకపోతే 'రాత్రి నిద్ర పోవాలని వుందా?' అని అడిగాడు. ఏం చెయ్యను నేను?"

ఈ లోపల భోజనంచేసి వొచ్చిన కోసలరావు—"చెప్పలే. ఫరవా లేదు. శ్రీధరిప్పుడు అమలాపురంలో లేడు" అన్నాడు.

"ఎక్క-డ వున్నాడు?"

"నేను చెప్పను."

"చెప్పరా. కానీ."

"నేనేం మాణిక్యాన్నీ రామిరెడ్డినీ కాను. అంతా విన్నానులెండి. మీ అల్లరి నిన్నజ్ఞించి."

"అసలు అమలాపురంలో వుండనేలేదు; నేను కల్పించా నంటున్నాడు."

"కల్పిస్తే నేను కల్పించాలిగాని, వాడిమొహం రామిరెడ్డికేం చాత నౌను సరైన అబద్ధపు కథ అతికేట్టు చెప్పడం?" అన్నాడు కోసలరావు.

"అంటే—మేం బతిమాలగా, బతిమాలగా, నువ్వూ ఓ అబద్ధం కథ కల్పించి మాకు చెపుతావన్నమాట."

"ఏం ఇప్పుడు నమ్మకం కలిగిందా? అందరూ కలిసి నా కాళ్ళమీద పడండి" అన్నాడు రామిరెడ్డి.

"కోసలరావు మాటలునమ్మా?" అన్నాడు నాగభూషణం.

"తరవాత?" అన్నాడు కాంతారావు.

"మాట్లాడకండా వెళ్ళిపోయినాడు. నేను బంగళాకివెళ్ళి శ్రీధరెవరో అదంతా వాళ్ళకిచెప్ప..."

"చూశారా? చూశారా? ఇప్పటిదాకా ఎందుకు? అప్పుడే చెప్పేశాడు."

"చెప్పానన్నానా? చెపుదామనుకుని వూరుకున్నానన్నాను."

"చూశారా? మాటలు ఎట్లా మళ్ళిస్తాడో! కోర్టులో దొంగసాక్ష్యాలు చెప్పకు బతుకుతున్నాడు గావును పీడు రహస్యంగా!"

"తొరగా చెప్పరా! రాత్రంతా ఇక్కడే ఐపోతోంది. వాళ్ళందరూ హాయిగా...."

"సోరమయ్యండి మరి చెపుతాను."

"మరి మరీ అంతనమ్మలేని పచ్చి అబద్ధాలు చెప్పకు" అన్నాడు కుటుంబశాస్త్రి.

"మర్నాడు సాయంత్రం ఆ పడవమీదే తిరుగు ప్రయాణమైనాము. భోజనాలు బంగళాలో చేసుకుని, ఈసారి పోటు తగిలింది. అందుకని తొరగాచేరాము ఆ వూరు. వాళ్ళనివెళ్ళమనిచెప్పి నేను బోటుదగ్గిరే వుండిపోయినాను. పక్కన బావిలో మంచినీళ్ళు తెచ్చుకొని వాళ్ళురొట్టెలు నవులుతున్నారు.

"చూశారా. అబద్దాలు? పడవవాళ్ళట, బావిలోంచి నీళ్ళు తెచ్చుకున్నారుట."

"పీడిశావులే నీతెలివికి, ఆ కాలవలో ఉప్పునీళ్ళురా. ఇంక సోరమయ్యి అతను నావంక చూడలేదు. ఆమెతో ఏదో మాట్లాడుతున్నాడు. పడవలో ఎక్కినప్పుడు నన్నెరగనట్టు. 'అటు వెళ్ళకండి. ఇట్లా కూచోండి' అన్నాడు. వాళ్ళిచ్చిన ఆయ రూపాయలూ కాక, వాళ్ళకి ఇంకా నాలుగు రూపాయలిప్పించాను. అందుకుగావును చాలా కులాసాగా వున్నాడు ఆ రాత్రి. నేను నిజంగా వొణ్ణి వొదిలి కదలలేకపోయినాను. హాయిగా వున్నానని వాడెంతచెప్పనీ, నాకు చాలా పెద్ద జ్వరమే వస్తోంది. అందుకని కదలలేక అక్కడే కూచున్నాను. చివరికి ఏదో కరుణించిన మహర్షిమల్లే. "ఒరే నీ వీడుపు ఏదో తొరగా వీడ్చిపోరా" అన్నాడు. దగ్గరికిపోయి కూచున్నాను. ఆమె మాకు వీపులిప్పి కాళ్ళు పడవ పక్కనించి వేళ్ళాడేసి కూచుని నీళ్ళు అలలమీద తళతళలాడే వెన్నెలని చూసోంది.

"శ్రీధర్! నీ సంగతి విన్నాను. ఏదో పూరికే క్యూరియాసిటీతో అడుగుతున్నాననుకోకు. నీ మీద నాకెంత ప్రేమో నీకు కొంతైనా తెలుసుననే అనుకుంటాను. నువ్వు హాయిగా ఉంటున్నానంటావు. నాకు నిన్నుచూస్తే కడుపు తరుక్కుపోతోంది. పోనీ, ఇదేంహాయో, ఎల్లాంటి సుఖమో నాకు కొంచెం చెప్పి పంపించు. ఏదో ఊరట పొంది పోతాను" అన్నాను.

రెండునిమిషాలు యోచించి, 'రా' అన్నాడు. ఎవరో భారతంలో వ్యాసముని పిలిచినట్టు వెళ్ళాం. మా వెంట పిలవకుండానే ఆమె లేచి వొచ్చింది. ఆతని గుడిశకి వెళ్లాం. అదీ గుడిశకాదు, పర్ణశాల. భేద మేమిటంటే చెప్పలేను. దాంటో వుండే నునుపు...."

"పర్ణశాలని ఎన్నడన్నా చూశావా నువ్వు? ఎందుకురా కోతలు కోస్తావు!" అన్నాడు సూరయ్య.

"పర్ణశాల అనిపించింది."

"గుడిశెకీ పర్ణశాలకీ భేదమేమిటి?"

"ఏమిటో తెలీదు. దాంటోవుండే మనుషుల్నిబట్టి ఇంటిస్వరూపం ఎంత మారుతుంది. అట్లానే వెనక కొబ్బరితోట ఎవరిదో, ముందు ఆపెద్ద కాలవా, ఏవో రెండు మొక్కలు, కామినీ, రేరాణీ ఇట్లాంటివి.

"ఏం చెప్పమంటావు? ఆ పడవా, ఈ ఇల్లూ" అన్నాడు శ్రీధర్.

"తిండి?"

"తిండికేంలే, డబ్బునిపట్టి. తిండి ఒక గొప్ప సంగతా జీవితానికి?"

"ఒకటి చెప్పరా! వొచ్చేశావు. సరే పూరు వొదిలావు, కాని ఇంటి నించి కొంతడబ్బు తెచ్చుకుని, ఏదోబంగళాలో నౌకర్ల తోవుండకూడదా?" అని అన్నాను.

"నేనేం కారణం చెప్పలేను. కాని మనతిండి మనం సంపాయించ డంలో ఏదో చుపుకుతనం, ఉత్సాహం ఉంది. ఓ ఇంటో ఇద్దరు ఎదు

రెదురుగా కూచుని ఏంచెయ్యం? అదిగాక డబ్బు అనగానే మనుషులూ, మర్యాదలూ, ప్రశ్నలూ, మేమెవరమోనని భోగట్టాలూ. ఇదీ చాలా బావుంది.

"ఇప్పుడు మాత్రం కనుక్కోరా క్రమంగా...."

"అప్పుడు ఇంకోచోటుకి. సంపాయించుకోని డబ్బు బరువు భయం. సంపాయించుకొనే అలవాటుని మరచిపోతే రక్షణ లేనట్టుంటుంది. కాని ఇప్పుడు ఏం లక్ష్యంలేదు. ఎక్కడైతే నేమనే ధైర్యం."

"కాని ఏం బతుకంట ఇది? ఎవరికి ఉపయోగం?"

"నువ్వెవరికి ఉపయోగం?"

చచ్చాను. అవును నేనెవరికి ఉపయోగం?

"కాదురా. నువ్వుత్తవాడివా? కాంగ్రెసుకి సేవ, కుటుంబం, ఆస్తి, అంతా ఈ బతుకు కోసం...."

"కాదు. ఆమెకోసం. అంటే ఆమైకైన నాకోసం."

"ఏమండీ మధురమ్మగారూ! కోప్పడకండి. మీరైనా చెప్పక పోయినారా? ఇతన్ని ఇట్లా తీసుకువొచ్చి ఆతని కుటుంబానికేకాదు, దేశానికి ఎంత నష్టం తెచ్చారో, ఇతన్ని ఎటువంటి స్థితికి తెచ్చారో గమనించారా? మగవాడు పిద్దమైనా ఆటువంటి త్యాగాన్ని స్త్రీ లంగీకరించ కూడదు."

"మీకు అర్థంగాని విషయాలు ఎందుకు మాట్లాడుతారు?" అంది కోపంగా.

"అర్థంకానంత మహిమ దీంట్లో ఏముంది?"

"ఇవి అర్థంకావు. చాలా చిక్కువి. క్లిష్టాలు అనుకున్నవి ఎన్నటి కన్నా అర్థమౌతాయిగాని, చాలా స్పష్టం మనకు అనుకునేవి ఎన్నటికీ అర్థంకావు" అంది. ఆ మాటకి గర్వంతో మెరిశాయి శ్రీధర్ కళ్ళు.

"పోనీ చెప్పండర్రా కొంచెం. నేనూ బి. ఏ. first class ఫస్టు క్లాస్‌లో pass పాస్ ఐనాను" అన్నాను దీనంగా.

ఇద్దరూ ఒకటే నవ్వారు.

ఒరే! ఆ నవ్వు విన్నతరవాత, ఆ నవ్వు తలుచుకుంటే అర్థ మయింది కొంచెం. అట్లా మనం ఎప్పుడూ నవ్వం. అట్లాంటి నవ్వు వినం. మనసులో, యీ కపటాలూ, చీదరలూ, పోటీలూ. అన్నీ దాటి పోయినవాళ్ళే నవ్వగలరు అట్టా. అందుకనే డబ్బుని వొదులుకున్నారు వాళ్ళు. అంటే మర్యాదనిచ్చే డబ్బుని; అంటే ప్రపంచాన్ని.

"సుఖమంటే, మనసుని ఏదీ కలతపెట్టని శాంతి." అన్నాడు శ్రీధర్.

"బీదవాళ్ళకి మాత్రం కష్టాలురావా?"

"వొస్తాయి, వొచ్చినప్పుడు నిలబడేందుకే దాంపత్యం, ఇంకొక రిలో ఐక్యం, ఏమీ పరస్పరం వాంఛించని ఐక్యం."

"కాని ఇదేం బతుకు? ప్రతిష్టా మర్యాదా, స్నేహితులూ, ఒకటి చేస్తున్నాం, సాధిస్తున్నాం అనే ఉత్సాహం లేకుండా."

"గాలికి తెరచాపపట్టి నీళ్ళని చీల్చుకుంటో పో, తెలుస్తుంది." అన్నాడు శ్రీధర్.

"ఏమొస్తుంది చివరికి?"

"వారేయ్. ఇంటికిపోయి ఆలోచించుకో, అట్లాంటి మామూలు ప్రశ్నలు లక్షవేసినా జవాబురాదు. ఏదో శ్రీకోసం చేశావనుకుంటావు. లేదా శ్రీలు? డబ్బులేదా? ఇంతవని ఎందుకు చెయ్యాలి నేను? ఈ బీద తనం ఎందుకు? పోనీ! నాకేమన్నా పిచ్చా? మనకి తెలీని సంగతి ఏముందో దీంబోనని ఆగి యోచించరుకద! మీకు సరిపడకపోవచ్చు. కాని నాకేదో విశేషం కనపడుతోంది అనుకోరేం?" అన్నాడు.

"విశేషం వుందనే అనుకుంటున్నాం?" అన్నాడు నాగభూషణం.

"ఎక్కడ?"

"ఆ స్థలంపేరు చెపితే ప్రెసిడెంటుగారు పూరుకోరు. అట్లారా చెపుతా."

"తెలిసిందిలే. దానికి అతనే జవాబు చెప్పాడుగా!"

"చెప్పడానికేంలే. ఎట్లా చెప్పకుంటాడులే?"

నేనన్నాను "కాదురా, అంతా పాతపడ్డదీ. నీ కుటుంబాన్నీ, ఈమెనీకూడా...."

"రెడ్డీ. అదంతా దాటేశాను. గొడవపడలేను. వీవో పాతధర్మాలూ అవీ తలుచుకుని జీవితాన్ని చీకాకుపరచుకో తలుచుకోలేదు."

"మరి వీమిటి నీకు జీవితంలో కావలసింది?"

"శాంతీ, అందం."

"అవి ఈ పడవలోగాని దొరకవా?"

"మనసుకి స్థిమితం కావాలి. వీదీ అనుభవించడానికి, శుభ్రమైన అద్దమల్లే కావాలి. మనసు వీదైనా కాంతి ప్రతిఫలించాలంటే, ఈ మాటలు నీకు అర్థంకావు. రెండేళ్ళకిందట నాకు అర్థమయ్యేవికావు."

"నాకు నేర్పు."

"లాభంలేదు. నువ్వు పడవవాడివైనా లాభంలేదు. నీకు చుక్కాని పట్టే....నీ మనసుకి—చుక్కాని పట్టగల స్త్రీ కావాలి. అదీ స్త్రీ. తక్కిన పనులకి వీ స్త్రీఐనా పనికివొస్తుంది. త్యాగం లేదు, బండలులేదు. ఒకరి కొకరం మనసుల్ని స్థిరం చేసుకునేందుకు, జీవితంలో ఇటూ అటూ చూడనక్కర్లేవి తృప్తినిచ్చుకునేందుకు సాధనమైనాము" అన్నాడు.

"ఆ మాటలెట్లా వినవడ్డాయి రెడ్డి నీకు? నిజమేననిపించిందా?" అని అడిగాడు కాంతారావు.

"అసలు అతన్ని అట్లా పెంబడించి మాట్లాడించినందుకు సిగ్గేసిందనుకో! ఎందుకంటే, అతని స్తిమితంమీద, మనకి తెలీందీ, అందుకోలేనిదీ అనుభవిస్తున్నాడనే ఈర్ష్యతో అతన్ని పెంబడించా ననుకున్నాను."

"ఇంకేం? నువ్వూ ఓదాన్ని పట్టుకొనిపో ఆ కాలవలోకి." అన్నాడు నాగభూషణం. "సిగ్గులేకపోతే సరి! ఓ ముండని పట్టుకుని వాడు పారిపోయి దాక్కున్నాడు. వాణ్ణి పెద్దచేసి, అదేదో ఘనతలాగు, గాంధిగార్ని ప్రశ్నించినట్టు ప్రశ్నిస్తే అంతకన్న ఏమంటాడు? పడవ పీకమెక్కి- ఉపదేశం ప్రారంభిస్తాడు. వాడి తప్పేముంది?" అన్నాడు ఇంకా.

"మీరు చూసివుంటే తెలిశేది. మాటలతో ఇది అని చెప్పలేను అది ఓ అనుభవం. వాళ్ళిద్దర్నీ చూస్తే ఏదో గొప్ప విశేషాన్ని, స్థిరత్వాన్ని శాంతిని, హాయిని చూసి అనుభవించి నట్టుంటుంది."

"అంతేనా?—మహాఋషిని, దేవతని, వెన్నెలని, సీతా రాములని చూసినట్టే వుందనూ! నీ నొమ్మేంపోయింది?"

"వినరా, నాగభూషణం! వెక్కిరిద్దుగాని. యాడాదికోసారి మనం ఇక్కడ చేరామా? ఈ మూడురోజులూ ఏడాదిలోకల్లా ఆనందంగా గడిపిన దినాలనిపిస్తాయి నాకు. మీకూ అంతే. కాని ఈరోజుల ఆనందం, ఇంత అల్ల రీ, వాళ్ళిద్దరిమధ్యా ఏకాంతంలో, ఎందరిమధ్యవున్నా, వాళ్ళిద్దరిలో నిలిచే పరస్పర శాంతితో ఏమీ పోలవలేమనుకో."

"అవునురా! ఏరు అడ్డంలేకండా, సిగ్గుశరం లేకండా, అదేపనిగా మరిగారు గావుసు! ఇంకేం?"

"ఏం మరిగారు?"

"చెప్పమంటారా ప్రెసిడెంటుగారూ?"

"వొద్దులే. కాని అట్లాంటివాళ్ళసీ చూశాంగా. మరి మన రెడ్డిగాని మాణిక్యంగాని అట్లా మాట్లాడతారా?"

"నేను అడిగాను అతన్ని, 'మరి నీ కాంగ్రెసు ఉద్యమం ఏమైంది? అని."

"నేను లేకపోతే ఆగిపోయిందా?" అన్నాడు.

"నేను లేకపోతే కాంగ్రెసు ఆగదు. ఏ శాంతి లేకపోతే నేను ఆగిపోతాను. రెడ్డీ, ఎట్లా చెప్పను నీకు? అదేదో ఓ పొర కళ్ళముందు నించి తొలిగిపోయినట్టు అనిపించిందనుకో నాకు?" అన్నాడు.

"స్వార్థం" అన్నాను.

"మీ బతుకులో!" అన్నాడు. "ఏం పనులురా అవి; ఏదో ఘన కార్యాలు చేస్తున్నట్టూ, దేశాల్నీ ప్రజల్నీ ఉద్ధరిస్తున్నట్టూ మనని మనం మోసపుచ్చుకుంటో, ఇప్పుడెంత స్పష్టం అనుకున్నావు నా మనసు! అంత సేపూ మనకి తెలీకండా లోపల కుళ్ళూ, మన గొప్పే కద! మైకి మనని మనమే నమ్మించుకోడం, సుఖంగా వున్నామనీ, Enjoy ఎంజాయ్ చేస్తున్నామనీ, ఏదో లోకాన్ని స్వార్థరహితంగా ఉద్ధరిస్తున్నామనీ, ఎంతకీ డబ్బూ, కీర్తీ, స్వార్థం, లాభం. యీ పదాల్నించి తప్పించుకుని చేసేపని ఒక్కటిలేదు. కాని ఒక్కరం వొప్పుకోము. ఎవరన్నా నిజం అంచే మండిపడతాము. ఏదో ఎప్పుడో జరుగుతుందని ఎదురుచూస్తోనే కద బతుకు ఇప్పుడు అనేదాన్ని మరుస్తో, ఆ నిమషానికి ఆ నిమషం హాయి అని వెనకా ముందూ మరిచి బతికావురా?"

"సరేలే. నువ్వు ఎంత గొప్పవాడివయ్యేవాడివో! నీ వల్ల ఎంత మందికి ఉపకారం జరిగేదో!"

"ఏను. నిజంగా ఉపకారం చెయ్యగలిగినవాళ్ళు ఎవరో ఇద్దరు ముగ్గురు ప్రపంచంలో, గాంధిగారి వంటివారు. తక్కినవాళ్ళం లేకపోవడం వల్ల ఏ లోటూలేదనుకో. ఇతరులకి ఉపకారం అంటావా? ఎటు తిప్పి చూసీ, చివరికి డబ్బు వుపకారమేగా? డబ్బేం ఇస్తుందిరా మనుషులకి! ఆ డబ్బూ తిండి ఎంతో కొంత ఎట్లాగో వొస్తుంది. కాని అందం, శాంతి,

ఆందం చూడగల కన్ను, శాంతిని అనుభవించగల మనసు ఎక్కడ దొరుకుతాయి" అన్నాడు.

"అక్కడికి పోయి పడవలో కూచుని ఏదో వేదాంతం పుస్తకం గట్టిగా చదివారురా మనవాడు" అన్నాడు కుటుంబశాస్త్రి.

"అవును. వేదాంతం చదివాడు. కాని పుస్తకంలోంచి కాదు." అన్నాడు కోసలరావు ఆకస్మాత్తుగా.

"నన్నడిగితే. ఆమె కళ్ళల్లో అంటాను" అన్నాడు రామిరెడ్డి.

"ఏం లేదురా. ఏదో జరిగింది, అది బైటికి రానీలేదు గాని, ఏం చేశాడో! అది బైటికి వొస్తుందని, పారిపోయి దాక్కున్నాడు. అది అతని అదృష్టం వల్ల బైటపడలేదు" అన్నాడు సూరయ్య.

"మరి తిరిగి రాడేం?"

"వొస్తే, బైటపడుతుందని భయం."

"అదికాదు. పోతో, పోతో దాన్ని తీసుకుపోయినాడుగా!"

"ఎందుకు తీసుకుపోయినాడు?"

"మరి రాత్రులు చలి కాదురా? కంబళి మరచిపోయినాడు గావును!"

"కాంగ్రెసు డబ్బు సరిగా లెక్కలు తేలిందా మీ పూర్ణో!" అన్నాడు నాగభూషణం మాణిక్యంతో.

"ఎప్పుడో నిన్ను తంతారోయ్" అన్నాడు అతను.

"అంతేనా రెడ్డీ?"

"అంతే—నాచేత ఎంకిపాటలు పాడించుకున్నారు."

"నువ్వురా. కోసల్, నీ కథ చెప్పు."

"నాదా?"

గంట కొట్టారు. నాటకం ఆ రాత్రికి గయోపాఖ్యానం. లేచిపోయినారు సభవారు ఆనాటికి. కోసలరావు సయ్యద్ చెయ్యి పట్టుకుని "పిళ్ళం

దరూ ఏమున్నా అనసీ, శ్రీధర్ ఏం చెప్పసీ, అనలు వేరే కారణం వుందనుకో." అన్నాడు.

"ఏం కారణం?"

"ఈ చెట్లకీ, నవ్వలకీ, ఆకాశం నీలానికీ, ఆ నదికీ వున్న కారణమే" అన్నాడు.

* * *

ఇంక సాయింత్రం ఎవరి పూళ్ళకి వాళ్ల ప్రయాణమౌతారు. ఏడాది దాకా మళ్ళీ లోకంలో గడుపుతారు. డబ్బు సంపాదనలో, కాపరాల చీదర్లలో, బాధ్యతల్లో, అధికారాల్లో, మర్యాదల్లో, నిన్న సాయింత్రం అర్థకవి పాపారావు అంటున్నాడు. "మనందరం చచ్చింతరవాత — మననిట్లా ఓ చోట చేర్చి ఇట్లా ఆడుకోనిస్తే స్వర్గంలోనో, నరకంలోనో, ఎక్క-డైనా సరే, అంతకన్న దేవుణ్ణి కోరుకోవలిసింది ఏమీలేదు."

"మరి మన సంసారాలో!" అన్నాడు నాగభూషణం.

"చచ్చింతరవాత సంసారాలేమిటి ఇంకా!"

"నరకంలో చేరిస్తే! అవేవో కాల్చడాలూ అవీ వుంటాయిగా!" అన్నాడు సూరయ్య.

"అవునులే. కాని ఇందరమూ చేరితే యముడికైనా నవ్వరాదూ?"

ఆ దిగులే ఆవరించింది అందరి మనసులమీదా. ఏడాదికి ఏడు జరిగిన కొద్ది తగ్గిపోతున్నారు వాళ్ళు సంఖ్యలో, పటుత్వంలో.

"వాడా? వాడు పోయినాడు కదరా!" అంటారు.

"వాడికి చాలా జబ్బుగా వుందీరా! ఎట్లా వొస్తాడు?" అంటారు.

"ఇంక బతకడు, మళ్ళీ వాణ్ణి చూడం" అంటారు.

ఎవరో వొకరు, కుటుంబానికి డబ్బు మిగల్చకుండా పోయినాడా, ఆ నిర్భాగ్యుడెవరో, వెంటనే చందాలు పడతాయి. వేలకివేలు ఆ కుటుంబం సహాయార్థం.

"వారే—జీవితం కూడా అంతేరా. వయసు గడిచినకొద్దీ, మన స్నేహితులు, ఆత్మీయులు, కుటుంబంవాళ్లు ఒకరొక్కరే రాలిపోవడమే గాని, మళ్ళీ కొత్తవాళ్ళని సంపాయించలేము కదా! ఎవరో పరిచయమైనా, చిన్నతనంలో మల్లే అతకదు." అన్నాడు కౌస్తుభం.

"కౌస్తుభం! నీకెవరో అతికారుటగా?"

"ఆ అతకడం వేరురా. అట్టే లాభంలేదు."

"ఎక్కడ అతుకు పడ్డదో కనుక్కోరా."

కాని ఆ జోక్కుకి ఆస క్తి పోయింది వాళ్ళల్లో. Point of order పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఇచ్చే వోపిక కూడా లేదు. ఆ చివరిరోజు క్రైసిడెంటు కుటుంబకాస్త్రికి.

క్రిష్ణకి స్నానానికి వెళ్ళినవాళ్ళు మబ్బుగా వుండడంచేత ఆ ఇసిక లోనే కూలబడి వున్నారు ఆ ఉదయాన.

"రాదేంరా ఆ కోసలుడు?"

"వాడిది మహా బెట్టు. రానీ చెపుదాం."

"అవునుగాని, శ్రీధర్ సంగతి రాత్రి విన్నది నిజమేనంటారా?"

"సందేహం లేదురా."

"అయితే అర్థం?" అన్నాడు డేనియల్.

"అందుకే అసాధారణం అన్నారుకాదూ" అన్నాడు కౌస్తుభం.

"వారే కౌస్తుభం, ఆ కొత్తావిడతో నువ్వూ ఓ పడవ నడప రాదుట్రా?" అన్నాడు సయ్యద్.

"వెమికలు విరగతంతుంది. ఈయన సంపాదన ఆమె చేతులో పొయ్యాలి ముందు, దాంటోంచి తనకి తోచింది వొదులుతుంది కుటుంబ పోషణికి."

"వీమిట్రా కౌస్తుభం. నిజమా?"

"కాకపోతే—వీట్ని చూడండిరా..."

కిందికి పెల్లకిత్తలావొంచి సభాసదులకి కొస్తుభాన్ని చూపాడు చూపాడు సూరయ్య.

"పీడి పొట్టా, ఆ మీసాలూ....ఎవత్త కోరివొచ్చిందంటారు యీయననిచూసి."

"ముందు చూడలేదుట్రా ఈయన్ని ! ఈయన మీనం వెంట్రుక ఒకటివూడి తూము కాలవలో కొట్టుకొనిపోతోందట. ఎందరో మెరిసే యీ నునుకొత్త శరత్‌చంద్రికారేఖ ఎక్కడిది ఇది? అని ఏరి, ఇదీ ఎవరిదా అని వెతుకుతోవొచ్చి ఈయన్ని కలుసుకుని ప్రేమించిందట."

"వారే, పోనీ, మనకి కొస్తుభం అదృష్టంలేదుగాని, మనం మన భార్యలకే ఆ ప్రాపోజిషన్ పెడదామా ఏమిటి? ఓ పడవ నడుపు కుందామని!"

"ఎందుకు?"

"మాణిక్యంగాడు ఆ పడవ నడపడంలో మహత్యం రొమాన్సు వుంటుందంటున్నాడుగా. అదేదో చూద్దాం."

"పెళ్ళాలతో వీల్లేదేమోరా!"

"ఏంరా మాణిక్యం? పోనీ పడవ పంపకపోతేనేం? ఆ తోట మక్తాకి పుచ్చుకుని దాంటో గొబ్బులు తవ్వు."

"అదెవడ్రా రామకృష్ణుడో, ఎవరో, వాడి కావ్యంలో మొక్కలకి గొబ్బులు తవ్వతోవుంటేనేగాని ఆ స్త్రీలో అందం కనపడలేదుట్రా! ఎందు కంటావు?"

"ప్రెసిడెంటుగారి అనుమతై తే నేను మీ సందేహం తీరుస్తాను." అన్నాడు కవిబ్రహ్మయ్య.

"వొద్దులే. కాని ఒకకథ చదివాను - తెలుగుదే. ఎవరో వళ్ళమ్ముకునే మనిషిని ప్రేమించి తోటలోచేరి, ఆమెకి ఉయ్యాలకట్టి వూపుతాడురా. ఓ పెద్దమనిషి-ఆమె మాళదేమోకూడాను".

"మనం నిజంగా అట్లా కోటల్లోకో, కాలవలమీదికో పోతే, మన భార్యలెందరు మనవెంట వొస్తారంటారు?"

"సీత పేరు చెపితేసరీ, వొస్తారు."

"పద్నాలుగేళ్ళు అఖ్ఖర్లేదు. పద్నాలుగురోజులు చాలురా."

"రావణులున్నారని ఆశపెడితే!"

"ఆర్డర్" అన్నాడు ప్రెసిడెంటు.

"పోసి మనం అందరం కలిసి శ్రీధర్ దగ్గిరికి పోదామా? పోయి, రహస్యమేదో మనకీ చెప్పమని సిన్‌సియర్‌గా అడుగుదాము."

"ఎప్పుడో వొస్తాడురా మళ్ళీ. అప్పుడు అడుగుదాంలే."

"వాడుసరే, ఏదో అనుకో. ఆ మధురమ్మ వెళ్ళిపోవడం చూడు ..."

"ఏంరా అంత వింత, వెళ్ళిపోయిందంటే? మొగుడూ, బంధువులూ, పిల్లలు, చీదరా, వొండిపెట్టడాలూ, తిట్లూ అన్నీ వొదిలిపోయినాయి. హాయిగా పడవలో తిరుగుదామని తీసుకుపోయే మొగాడు దొరికితే వెంటవెళ్ళని ఆడది చాలా బుద్ధిహీనురాలు."

"హాయిగా ఏమిటీ? ఆ తిండి, ఆ గుడిశా...."

"మరి ఆ పైభవాలన్నీ వొదిలి సీత వెళ్ళిపోలేదా రాముడివెంట?"

"సీత వెళ్ళడమూనూ—"

"సీతలో భేదం, మోటివ్‌లో కాదురా. ఒక గొప్ప ఇంపల్సువని చెయ్యాలి. ధర్మమని అన్నాసరే, కామమని అన్నాసరే, సీతని అడివికి పంపిన ఇంపల్సే. ఇంకో రూపంలో రావణుడికి ఆమెని ఎత్తుకుపోయే బుద్ధి పుట్టించింది. అల్లాంటి ప్రోద్బలం నెటుతోవుంటే, ఎంత నాశనాని కైనా వొప్పుకుంటారు."

"మరి మనవాళ్ళకి ఏం ప్రోద్బలం?"

"అదేదో రొమాన్సు అనుకున్నారా వాళ్ళు."

"అదే అనుకోలేదు వాళ్ళు...." అన్నాడు వెనకనించివొచ్చి కోసలరావు.

"ఆ ధ్యాసేలేదు. ఏదో అసాధారణమైనదో, ఒక ప్రత్యేకమైనదో, అవసరమైనదో చేస్తున్నట్టు తెలేనే తెలీదు వాళ్ళకి. మనం రొమాన్సు అనుభవిస్తున్నాము. ప్రేమించుకుంటున్నాం—అని అనుకున్నారా ఏ ప్రియులై నా, ఆ ధ్యాస మనసులోకి వొచ్చిందా, తెలుసుకున్నారా, వాళ్లు విడిపోవడం అట్టే దూరంకాదు—మొత్తానికి ఆ సుందరానుభవం అంతటితో ఆఖరు."

"మరి ఏమిటంటావు వాళ్ళమధ్య?"

"ఏమీలేదు. శూన్యం. వుంటే అది వాళ్ళకీ మనకి తెలీనిది. గాని ఓమూలనించి ఓమూలకి ఎండుటాకుల్ని విసిరి, తోసి, ఓ మూల పారేసి నట్లయినారు వాళ్ళు. గాలి తోసిందనికూడా తెలీని ఆకుల్ని ఆడిగి ఎంత లాభమో వాళ్ళనడిగీ అంతే లాభం!"

"ఆ గాలి ఏదో నీకు తెలుసా?"

"వాడికి తెలీకేం? గాలి వాట్జి అనేకమూలలికి నెట్టింది. కాని చల్ల గా చీకట్లో ఇంకోమూలకి పాకి, తెల్లారి ఎందుకు నా పక్కలో వున్నావంటే, గాలినెట్టింది నేనేంచెయ్యనంటాడు వీడు."

"గాలి నన్నూ నా లాగునీ ఈ పురుగుల ముందుకి నెట్టింది. ఏం చెయ్యను? జిరగండి."

అంటో కోసలరావు వాళ్ళముందుకి వొచ్చాడు. అతని వేషం చూసి నవ్వుతున్నారు అందరూ. తురకలాగూ, నరిపోని పొట్టిచొక్కా.

"ఏమిట్రోయ్ అది?"

"ఏం చేస్తాడు? వాడి బట్టలన్నీ ఎవరో కాజేశారు" అన్నాడు డేనియల్.

"రాత్రి కట్టుకున్న పంచనంతా నిద్రలో వొంటిమీదే కత్తిరించే శారు" అన్నాడు సూరయ్య.

"ఏం చెయ్యను ఇంక? ఈ సయ్యద్‌గాడే ఆ పని చేసివుంటాడని వాడిపెళ్లెలో బట్టల్లో వీటిని తీసుకుని వేసుకుని తక్కి-నవాటిని మందు తున్న వంటబొయ్యిలో కుక్కి-వొచ్చాను."

"నావా? నావెవడు తియ్యమన్నాడు నిన్ను? చూశారా. చూశారా."

"పాపం ఎందుకుతీశావ్. కోసలరావ్? బూతమ్మ చిరుగులతో, బొత్తాములతో సహా లెక్క-పెట్టి పద్దువేసి పంప్ తుంది వీజ్జి."

"సరేగాని. కథకానీండి ముందు. కానీరా. కోసలరావ్. సయ్యద్, నీ టోపీకూడ ఇయ్యివాడికి."

"ప్రారంభించకముందు నేనొక్క-మాట చెప్పాలి. ఈ కోసలరావు చెప్పబొయ్యేవన్నీ వుత్తకోతలు. సర్వం అబద్ధం. ఎవరూ నమ్మకండి. రాత్రి పడుకుని బొద్దున్నకి ఓ మంచికథ అల్లాడు."

"నీకెట్లా తెలుసు?"

"పీడి పంచ కత్తిరిస్తూ వుండగా తనకి వినపడ్డదని కత్తిరించిన వాడు నాకు చెప్పాడు."

ప్రెసిడెంటు లేచి నుంచున్నాడు.

"సైలెన్సు. ఈవాళ మనకి వ్యవధిలేదు. భోజనాలకిపోవాలి. తరవాత బిజినెస్ మీటింగ్. కనక నిజంగాని అబద్ధంకాని....

"సందేహం కూడానా?"

"సైలెన్సు. అబద్ధమేకాని, మనం కోసలరావు చెప్పేది నిశ్శబ్దంగా వినాలి."

"కొంగలు ఆరుస్తున్నాయి మరి."

"కోసలరావ్. కానీ."

"శ్రీధర్‌ని నేను గంగాతీరాన పాంచజన్యపురంలో చూశాను."

నవ్వులు.

"ఏమిటి నవ్వుతారు?"

"భలే పేరు ఏరావే పూరికి?"

"గంగాతీరం నిజమే కదరా."

"సైలెన్సు."

"అది ఓ వైష్ణవ భక్తుల ఆశ్రమం. గౌరాంగమఠం. నది వొడ్డున పెద్ద తోట... తోట మధ్య..."

"గులాబి పువ్వులు."

"కాదు. క్రొంచకిసలయ, కికోర, కిన్నెరారావ, కిరణ్మయ, కింకిణీ—" అన్నాడు సయ్యద్.

"సైలెన్సు."

"రెల్లుపాకలు వేశారు. ఆశ్రమంలో వైష్ణవ గురువు. పొద్ద స్తమానం సంకీర్తనలు..."

"వారే. బాగా కొట్టేశాడురా. శ్రీధర్ సంగతా శ్రీకాంత్ సంగతా మాట్లాడుతున్నావు?"

"పొద్దున్నే పుచ్చకు వొచ్చావా?"

"సైలెన్సు."

"ఆ ఆశ్రమంలో ఓ గదిలో మన శ్రీధర్, మధురం కాపురం."

"చాలాదూరం తీసుకుపోయినావే మనవాళ్ళని!"

"ఎట్లా వెళ్ళారు అక్కడికి?"

"పడవలోరా. గోదావరి కాలవలోంచి. గంగలోకి ఎంత ? ఓ అంగ."

"ఏవో పాతాళ మార్గాలుంటా యంటారురా కాశీకి దాంట్లోంచి."

"సైలెన్సు."

"నేను వుడుక్కోను. నేను దుర్గాబాయిగారి అన్నని. వినండి. నేను చెప్పేది విన్నదాకా మిమ్మల్ని వొదల్ను. నేను మాతిక్యాల్ని కాను.

కౌస్తుభాన్ని కాదు. వజ్రాయుధాన్ని. మీ వెంటబడి మీ పూళ్ళకి వొచ్చి వినిపిస్తాను. ప్రస్తుతం ఇక్కణ్ణించి ఎవరన్నా కదిలారా ? తంతాను. ఆ ఆశ్రమంలో..."

"అసలు నువ్వెందుకు వెళ్ళావు అక్కడికి?"

"ఆదోకథ, క్లుప్తంగా వినండి. రిపైర్డు ఇంజనీరు శేషరాజు కొడుక్కి పెళ్ళి మర్నాడనగా మిత్రుల్ని పెళ్ళికి తీసుకొస్తానని, తన సహాధ్యాయి, మార్గరెట్‌ని తీసుకొని పారిపోయినాడు. వెళ్ళి కలకత్తాలో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఆ తండ్రి influence ఇంప్లాయన్స్ వల్ల ఆ వుద్యోగం తీయించేశాడు. ఉద్యోగంలేని కొడుకు ఇంటికి వొస్తాడనే ఆశలో. తిండికి మాడి, ఆ ఇద్దరూ ఏదో మఠంలో చేరారట. తల్లి మంచం పట్టింది, వాళ్ళని వెతుకుతో వెళ్ళాను."

"దొరికారా?"—సూరయ్య.

"లేదు. కాని దొరక్కేం చేస్తారు ? పర్యవసానం వొచ్చే ఏడు చెపుతాను."

"మరి ఈ కథని ఓ రాత్రిలోనే కల్పించావుకదా!"

"ఈ రెండోకథని నిమిషాలమీద ఇప్పుడే ఆశువుగా చెప్పావుకదా" అని సుబ్బారావు.

"తక్కిందీ చెప్పడానికి ఏడాది వ్యవధీ ఎందుకు సీకు?" అని పాపారాయకవి.

"సైలెన్సు."

"ఇద్దరూ కాషాయాలు కట్టుకున్నారు. రుద్రాక్షలు, శ్రీధర్‌కి గడ్డం. మధురం...'

"మధురమ్మ..."

"అక్కడ పేరు మారిపోయింది."

"కమల లతకింద మారలేదుకద!"

"లేదు. చాలా విశ్రాంతి. అందం. ఆ ఆశ్రమ వాతావరణం. స్త్రీ పురుషులు ఓ వందమైగా వుంటారు. పొద్దున్నే గంగాస్తానం, పుష్పమాలలు, హారతులు, నై వేద్యాలు, గానం, భజన."

"చదివాం లేరా అనస్నీ" అని కాంతారావు.

"వారే పోసీ, 'కోసలరావు కోత'లని వారపత్రికలకి రాయరాదురా నువ్వు! మమ్మల్నిట్లా ఏడిపించకపోతే?" అని డేనియల్.

"అక్కడ ఆ గురువుగారి తరవాత మన శ్రీధర్, మధురం ముఖ్యులు ఆశ్రమంలో. వీళ్ళని చూస్తే అందరికీ చాలా భక్తి. వీళ్ళిద్దరూ వాళ్ళందరితో కలిసి ఏ పనులు చేస్తోవుండనీ, ఒకరికి రెండోవారి మీదే కళ్లు. చిన్న చిరునవ్వు, 'నువ్వు వున్నావు' అన్నట్టు. రాత్రి పడుకునేప్పటి దాకా ఇద్దరూ కలుసుకోరు. ఆలయంలో మాత్రం ఇద్దరి కళ్ళూ కృష్ణ..."

"రాత్రులు ఒకగదిలోనేనా యీ భక్తులు?" అని సూరయ్య.

"ఆర్డర్."

"ఏమన్నానండీ తప్పు! దాంపత్య భజనకి."

"ఆశ్రమంలో మరి నూరు గదులున్నాయా?"

"నూరెందుకురా? నూరుమందికి యేభై చాలు."

"అందరూ భార్యాభర్తలా?"

"ఆ రాత్రికి."

"No more, Order, నో మోర్, ఆర్డర్,"

అంటోవుండగా పక్కనించి కృష్ణవొడ్డుకి ఓ గుంపు భజన చేసుకుంటో ఓ శవాన్ని మోనుకు పోతున్నారు. ఈతాకు చాపల్లో చుట్టి.

"కొంపతీసి కలరా వుండేమిట్రా ఈ వూళ్ళో!" అని నయ్యర్.

"మొదట నేను శ్రీధర్ని గుర్తుపట్టలేదు. అసలు శ్రీధర్ సంగతి నాకు బాగానూ తెలీదు. విన్నదీ కాస్తా జ్ఞాపకమూ లేదు. నేను ఆ కుర్రాడి

కోసం వెతుకుతున్నాను కదూ, అందుకని మొహాలు పరకాయించి చూస్తున్నాను."

"ఆడవాళ్ళని కూడానా?"

"తెలీక అడుగుతాను కోసలరావ్, ఎన్ని మఠాలని వెతకదలచుకున్నావు అట్లా?"

"వైష్ణవులు ఎన్ని మఠాల్లో వుంటే అన్నేసుగా, ఎందుకు బైలుదేరాడు మరి?

"వైష్ణవులు కావలసివొస్తే, గంగాతీరానికివెళ్ళనక్కర్లేదు. ఇక్కడా వున్నారు." అన్నాడు కోపంగా కోసలరావు.

ఈ లోపల పీనిగ భజన నదిని సమీపించింది.

"కట్టెలు లేవురా. ఎట్లా దహనం చేస్తారు?"

"పాతేస్తారేమో!"

"సైలెన్స్."

"ఎవరో అక్కడ శ్రీధర్ని చూపి, 'మీ తెలుగు అతనే' అన్నప్పుడు నిదానంగా చూసి గుర్తుపట్టాను మనవాణ్ణి."

"ఏంరా శ్రీధర్ నన్ను పలకరించావు కావేం? మరిచిపోయినావా?" అంటే గుడ్లు తేలేసి చప్పరించి పూరుకున్నాడు. మధురాన్ని చూసి 'ఈమె ఎవరు' అంటే. 'నా వైష్ణవి' అన్నాడు. అప్పుడు నాకీ కథంతా పూర్తిగా తెలీదుగా?"

కాని శ్రోతలు అతని వేపు చూట్టం లేదు. ఆ పీనిగని ఏం చేస్తారా అని చూస్తున్నారు, కృష్ణ నీలం నీళ్ళవేపు. వాళ్ళ పీపులవెనక వలయంగా కొండలు. ముందు కృష్ణ వాళ్ళ కింద తెల్లని ఇసిక. పైన చల్లని మబ్బుల్లోంచి వెలుతురు. చాలా ఆహ్లాదంగా వుంది ఉదయం. పక్కగా భిడ్డీమీదనించి వెళ్ళే రైళ్ళు. క్రిష్ణ అవతలనించి బెజవాడ, మోటారు కూతలూ, జనం గోలా, కొంచెంగా వినపడుతున్నట్టే వుంది వాళ్ళకి.

ఇంతలో పీనిగ భజన కృష్ణలోదిగి మధ్యకి వెళ్ళింది. ఆ పీనిగని ఇద్దరు ఇటూ ఇద్దరు అటూ పట్టుకుని పూపుతున్నారు.

"ఒరే, నీళ్ళలో పారేస్తున్నారు. వీళ్ళ దుంపతెగా."

"అట్లానే కలరా తెప్పించేది."

"ఎన్నటికి బుద్ధి అనేది వొస్తుంది ఈ దేశానికి?"

హటాత్తుగా చావలో పీనిగ తన్నుకుని చావ చించుకుని బైటపడి వూపేవాళ్ళల్లో ఇద్దర్ని గొంతులు పట్టుకుని నీళ్ళలోకి ముంచుతోంది. తక్కినవాళ్ల నవ్వుతో, సభవేపు పరిగెత్తుకుని వొస్తున్నారు.

వాళ్ళని తరుమతో వెనక పొడుగాటి నల్ల ని పీనిగ జోషువా.

గోల అంతా అణిగి అందరూ కూచున్న తరవాత కోసలరావు చెపుతున్నాడు.

"రెండురోజులైనా నన్ను గుర్తుపట్టడు. మాట్లాడడు శ్రీధర్. ఆంధ్ర అరవింద యోగి తయారౌతున్నాడేమో. బ్రిటిషు ప్రభుత్వంనించి ఈ మతంలో ప్రచ్ఛన్నుడైనాడేమో మనవాడనిపించింది."

ఆ సాయంత్రం గంగానదిలోకి వెళ్ళే మెట్లమీద కూచున్నారు సూర్యాస్తమయంవంకచూస్తో శ్రీధర్, మధురం. ఇంకా ఇద్దరు పదుచు వైష్ణవీలూ. నేనూవెళ్ళి కూచున్నాను. అవతల వొడ్డు అడివిలో నెమళ్లు తిరుగుతున్నాయి. గంగలో చేపలు ఎగిరి దూకుతున్నాయి నిర్భయంగా. గంధమూ పువ్వుల పరిమళాలు వెదజల్లే ఆ గుంపులో కూచుని గంగ నీటిమీది పవనాన్ని అనుభవించడమే ఒక అపూర్వానుభవమనిపించింది నాకు."

"నీకేం ఓ గది ప్రత్యేకంగా ఇవ్వలేదా ఏమిటి?"

"లేకపోతే, ఓ ముసలి వైష్ణవి గదిలోకి...."

"ఆర్డర్" అన్నాడు ప్రెసిడెంటు.

"నిన్న మొన్నా వీడినోరు ముయ్యలేక చచ్చారు ప్రెసిడెంట్లు. నోరుతెరిపే బూతులు. ఈవాళ వీడు మహాపతిత ఐనాడు. వీడ్ని ఎవడంట

క్రైసిడెంటుచేసిందీ ? వొరే, నాగభూషణం సరిగా మాట్లాడనిస్తావా ! నిన్ను క్రీష్ణలో పారెయ్యమా ?"

"వాళ్ళ గురువుగారి మహిమలు మాట్లాడుకుంటున్నారు బెంగాలీలో. వాడు, శ్రీధర్ నావంకనన్నా చూశాడు కాడు. నాకు వాడి వాలకం చూస్తే మండిపోతోంది."

"మీకెవరికన్నా ఇక్కడ తెలుగు వొచ్చునా ?" అన్నాను.

ఎవరూ మాట్లాడలేదు. మధురంమాత్రం, "ఎందుకండీ" అంది రహస్యం చెపుతున్నట్టు. తలవొంచుకునే, నావంకనన్నా చూడకండా. తెలుగు తెలీదుకదా తక్కినవాళ్లకి అని, "ఒరే శ్రీధర్, ఇదిగో విను. నువ్వు నాతో సరిగా మాట్లాడతావా నీ బతుకు ఇక్కడ అల్లరి చెయ్యనా ?" అన్నాను. అప్పటికి నోరు పెగిలింది వాడికి.

"అల్లరిచెయ్యడం నీకు అంత అవసరంగాతోస్తే చెయ్యి గోసాయీ, నిన్ను అభ్యంతర పరిచిందెవరు ?" అన్నాడు.

"ఇంతకీ నన్ను నువ్వు గుర్తుపట్టలేదంటావా ?" అని అడిగాను.

"ఎందుకదంతా, చాలా స్వల్పవిషయం" అన్ని, ఇంక నేను లేవట్టే వాళ్ళతో మాట్లాడుతున్నాడు.

"ఒరే శ్రీధర్, సరిగా నాతో మాట్లాడతావా ? ఒకటి దవడమీద పీకనా, నీ గడ్డం ఆదిరి వూడి కిందపడేట్టు" అని బెదిరించాను.

"నా మీద ఎందుకంత ఆగ్రహం గోసాయీ!" అన్నాడు వసిష్టుడుల్లే.

"ఇదిగో, నన్ను గోసాయీ, గీసాయీ అన్నావా సరిగా జరగదు. ఒక్క దవడకాయేగాదు, సరిగా మాట్లాడిందాకా తంతో తరుముతాను నిన్ను." అన్నాను గుప్పెట చూపించి.

"అంత నీ కవసరమైతే కానీ" అన్నాడు దత్తాత్రేయ మహా ముునిలాగ.

"ఇక్కడకాదు. ఆ ముందల్ని వొదిలి, లేచి ఇట్లారా." అన్నాను. లేచాడు చాలా ఇబ్బందిగా. 'అపరాధం అపరాధం' అనుకుంటో.

పక్కనవున్న సంపెంగ తోటలోకి తీసుకువెళ్లాను. ఆ సాయం కాంతిలో గంగానది వొడ్డున ఆ తోట ఎంత అందంగా వుందని! చెట్ల గుబుర్ల గడ్డిమీద పరచిన నీడల్లో, ప్రవహించే చిన్న కాలవ నీళ్ళల్లో స్నానాలుచేసి గంతులేసే పిట్టల ఆల్లరులతో.

అతన్ని ఓ తిన్నెమీద కూచోపెట్టి పాతకబుర్లు చెప్పి అరగంటకి మనిషిని చేశాను. ఆ భక్తిమత్తుని వొదిలించి, మన సమావేశాల సంగతి మాట్లాడి, మీ అందరి సంగతీ వాడిచేతనే అడిగించాను. మనుషుల్లోకి వొచ్చాడు చివరికి. అవీ ఇవీ చెప్పి వొజ్జి నవ్వించి. "ఏంరా ? ఈ రెండు రోజులూ నీ మొహంమీది గడ్డివామునుకింద దాక్కుని, నన్నెరగనట్టు నటించావేం ?" అని అడిగాను. దానికి పాపం, వాడు సిన్సియర్‌గానే మాట్లాడాడు.

"ఒక నిష్ఠలో, ఒక యత్నంలో వున్నప్పుడు, ఏ మాత్రం డిస్ట్రబెన్సు అయిష్టమవుతుంది." అన్నాడు.

"ఏమిటా ప్రయత్నం ? ఈ భజనలేనా ?" అని అడిగాను.

"చూడు, కోసల్. ఏదన్నారే ప్రపంచంలో అర్థం కావాలంటే సానుభూతితో దానిలో ఐక్యమై, ఆ దృష్టితో యోచించాలి. ఎక్కిరింపూ, ఏంలేదని కొట్టెయ్యడం, చాలా సులభం. ఎక్కిరింపుకో, కాని నన్ను cross examine క్రాస్ ఎక్జామిన్ చేసి ఏం లాభం నీకు ?" అన్నాడు.

"అదికాదురా, నువ్వు బుద్ధిమంతుడివని నాకు తెలుసు. నువ్వు దీంటో పడ్డావంటే, ఇంకేదో వ్యవహారానికి పీలుగా ఇక్కడ ఈ నాటకం ఆడుతో వుండాలి. కాకపోతే నిన్నెవరన్నా మోసపుచ్చి వుండాలి. నీమీద ప్రేమవల్ల ఆడుగుతున్నాను." అన్నాను.

"మరి ఆ రెండు నిశ్చయాల్లోంచి కదలకుమరి" అన్నాడు.

"ఏవి ?"

"నేను వివేకవంతుణ్ణనీ, వీకు ప్రేమాస్పదుణ్ణనీ." అన్నాడు.

"ఏంచెయ్యను ? కాకపోతే, ఈ విష్ణుభక్తి, భజనలూ, తులసి తావతాళాలూ, చాలా మహత్తరమైన పని నువ్వు అంగీకరించావనే అనుకోనా ? అసలు ఓ విష్ణో, కృష్ణో వున్నాడు. నిన్ను తరింపచేస్తాడు. దానికీ భజనలు తప్పని సాధన. అది ఈ ఆశ్రమంలో ఆ గురువుగారి నమ ఱంలో చేస్తేనే ఆ దయ కలుగుతుందని నమ్మమంటావా ? నువ్వు నమ్ము తున్నావని నమ్మమంటావా ?"

"ఆశ్రమాన్ని చూస్తే, మమ్మల్ని చూస్తే నీకేమనిపిస్తోంది ?"

"వొళ్ళు మండుతోంది" అన్నాను.

"ఎందుకు ?" అని అడిగాడు.

"సలక్షణమైన మనుషులు కాపరాలూ, ఉద్యోగాలూ, ఉద్యమాలూ వొదిలి ఇక్కడ హాయిగా తిని కూచుని భజనలు కొడుతున్నారని" అన్నాను.

"నీకేం ? నాయనా అదంతా వృత్త ఈర్ష్య. బాధ్యతలు లేకండా, ఓ భక్తిలో శాంతంగా వున్నామని" అన్నాడు.

"మూర్ఖుల డబ్బు హాయిగా వాడుకుంటో.ఇదీ చాలా గొప్ప మోసం" అన్నాను.

"విష్ణు లేడనుకో. దేవుడే లేడనుకో. భక్తిమాత్రం వాస్తవం. మా హృదయాల్లో వాస్తవం. ఈ ఆశ్రమాన్ని పోషించే ధర్మకర్తల మనసుల్లో వాస్తవం. జీవితంలో misfits మిస్‌ఫిట్స్ ఐ శాంతిలేక కొట్టు కునే కొందరు దౌర్భాగ్యులు ఒక శాంతిలో భక్తిలో బతుకుతున్నారు. హాయిగా తింటున్నారో, అని నీకాగోల ఎందుకు" అని అదిలించాడు నన్ను.

"మీ నీతి ? వాళ్ళందరూ భార్యాభర్తలా ! నీ మధురం...."

"హారే, కోసల్, మమ్మల్నిచూస్తే నీకింత నీతిగొడవ పుట్టుకొచ్చిం దేంరా" అన్నాడు బిట్టర్‌గా.

"కాదు, ఇదంతా ఏదో భక్తి అనీ, ఆశ్రమమనీ....వుత్త మోసం" అన్నాను.

"మీ కుటుంబాలూ, పతివ్రతలూ, ప్రేమలూ, ఎంత మోసం? ప్రపంచంలో భక్తులూ, యత్నాలూ, నియమాలూ, మర్యాదస్తులూ, అంతా ఎంత మోసం?" అన్నాడు.

"ఇదీ అంతేనంటావా?" అన్నాను.

"అనుకో, కానీ చాలా అందమైన సుఖమైన శుభ్రమైన మోసం. ఇన్ని మోసాలూ, అబద్ధాలూ, తంటాలూ పడి అక్కడ ఏమీ సౌఖ్యం ఎరుగరు మీరు." అన్నాడు.

"మరి ఇహ మీ గొప్ప ఏముంది? అని అడిగాను.

"ఏంలేదు. ఈ విధంగా శాంతిని సాధించాం."

"మరి ఆ కళ్ళ మూతలు, ఆ మడులు, ఆ ధ్యానాలు-ఏదో మహా మేమందరం పాపాత్ముల మైనట్టు....రాత్రులు ఏం చేస్తున్నారు మీరు?"

"మేమేం మహానీయుల మనలేదే! నువ్వనడమేగాని!"

"మరి బోధిస్తారుగా!"

"అవును. జీవితం అశాంతి గనక. భక్తిలో శాంతి ఉంది అని ఉద్బోధిస్తాము. అబద్ధమా? మాయే కానీ, ఆ పూజలూ భక్తీ లేకపోతే, ఇంతమంది మనుష్యులు ఒకచోట చేరి ఏళ్ళకొలది ఇంత శాంతంగా హాయిగా బతకగలగడం ఆలోచించుకోగలవా?"

"కాని ఇది వుత్త నల్లమందు."

"కానీ, మీ అధికారాలూ, కీర్తులూ, ధనాలూ, కళలూ, అన్నీ ఎంత నల్ల మందు, పైగా ఏ సుఖమూ ఇవ్వని మందు."

"అంతేనంటావా జీవితం?"

ఇంతలో మధురం వొచ్చింది శ్రీధరును వెతుక్కుంటూ, ఆమె అసలు ఎవరో అప్పుడు నాకు తెలీదు. ఆమెలో ఏమూలా ఏమీ అందం

లేదు. కాని మొత్తంమీద అందవికారమైనది కాదు పైగా ఆమెలో వుత్త సాధారణత్వం, ఆట్లాంటి మనుషులు మనదేశంలో సర్వసాధారణం. ఆమె వొచ్చి కూచుని ఎక్కడో చూస్తున్నా, మా మాటలు శ్రద్ధగా వింటోంది.

"జీవితం అంతేనని నీకూ తెలుసు. నన్ను వొప్పుకోకపోవడానికి జీవితంలో ఏదో పరమార్థం, వున్నతాదర్శం వుందని వాదిస్తున్నావుగాని, పోనీ, నువ్వు నీ జీవితంలో సాధిస్తున్న పరమ ప్రయోజనమేమిటో తెలుపుమా?" అన్నాడు శ్రీధర్. నా వొళ్ళు మండింది. ఆతని మాటల్లో లేదుకాని అతని స్థిరత్వం, అనుమాన రాహిత్యం self complacency superiority సెల్ఫ్ కంప్లసెంసీ సుపీరియారిటీ నన్ను ఉద్రేకితుణ్ణి చేశాయి.

"ఏం మాట్లాడు శ్రీధర్, ఎందుకు పడ్డావో. నీవంటివాడు ఇట్లాంటి డుర్గతికి ఎందుకు దిగాడో నాకు తెలీదు, కాని యీ తర్కమంతా, నీ నిష్ప్రయోజకత్వాన్నీ, సులభ సుఖమార్గాన్నీ, మనో లంపటత్వాన్ని సమర్థించుకోడం కోసం నువ్వు ఆలోచించుకున్న కుయుక్తులు"

మధురం చివాలున చాలా కోపంతోలేచి నుంచుంది.

"శ్రీధర్! ఎందుకు ఆయనతో వాదిస్తావు? వీదో చెప్పాలని చూస్తావు? ఆ మనిషికి ఏం తెలుసు? ఏం అర్థం చేసుకునే సంస్కారం వుంది? రా" అంది.

నేను భగ్నమన్నాను.

"నువ్వే. నువ్వే. వీడిపాలిటికి కాళివై నావు. శుభ్రమైన మిత్రుణ్ణి ఆస్కారమైన సంసారిని, దేశభక్తుణ్ణి, ఇట్లాంటి గతికి ఈడ్చుకొచ్చావు. నీ బతుక్కి నువ్వూ మాట్లాడడమేనా? దేశంవిడిచి పరిగెత్తుకొచ్చి, అతన్ని నీతో ఈడ్చుకు తెచ్చుకున్నావుగాని, నాలుగు తన్నులతో దెయ్యాన్ని వొదిలించినట్లు వొదిలించేవాళ్ళం అక్కడైతే" అన్నాను.

నావంక తేరిపార చూసింది.

"పాపం!"

అని శ్రీధర్ చెయ్యిపట్టుకుని అట్లా తోటలోకి తీసుకెళ్ళిపోతోండి. పోతోపోతో,

"మీకీ శ్రమ ఎందుకు? మీకీ బాధ ఎందుకు? మీ పనులు మీరు చూసుకోండి. మీ దేశం పోయి." అంది.

శ్రీధర్ మాట్లాడకండా వెళ్ళిపోతున్నాడు ఆమెతో.

నాకు మరీ హెచ్చింది క్రోధ్యం. నేను పగపట్టనేపట్టను. పట్టానా, నాశనం చేశానే.

వాళ్ళిద్దరి తోవకి అడ్డంగా నుంచున్నాను గులాబి గుబుర్ల మధ్య.

"నిలు. నా మాటలకి జవాబుచెప్పు ముందు. నీకేం లాభం ఇతన్ని ఇట్లా భ్రష్టుణ్ణి చెయ్యడం!" అని అడిగాను.

"అదే. ఆ నంగతే ఎప్పడన్నా యోచించావా నువ్వు." అంటీ అంత గట్టిగానూ.

అవును ఎందుకు?

"నాకేం ఈయన తన ఆస్తినికట్టబెట్టారా? నగలా, చీరలా? ఇంత మాత్రం మనిషి నాకు యీ నాలుగు నముద్రాలమధ్యా దొరక్కనా!"

"మరి ఎందుకు?"

"మరి ఎందుకు?" అని ఎక్కిరించింది.

"మరి ఎందుకు? ఆలోచించు, పదిజన్మల తరవాత ఏ కొంచెమన్నా అర్థాని కొస్తుందేమో? రా శ్రీధర్."

అని నన్ను తోసేసుకుని అతన్ని తీసుకుని వెళ్ళిపోయింది. నిర్ఘాంతపోయి నుంచున్నాను.

ఆ రాత్రి పూజలూ సంకీర్తనలూ జరిగాక, గురువుగారు తన గదిలోకి వెళ్ళిపోయినారు. ఎవర్నీ అడక్కుండానే నేను ఆయన వెనకనే గదిలో ప్రవేశించాను.

మూల సెమ్మాలో వొత్తులు వెలుగుతున్నాయి! సాంబ్రాణి కడ్డీల ధూపం. పట్టు పరుపుల మీద, బాలీసుల్ని ఆనుకుని జార్లబడి కళ్ళు మూసుకుని కూచునిపున్నారు ఆయన. నేనేమీ పలకరించకండా ఎదురుగా కూచున్నాను. పది నిమిషాలకి గావును నిట్టూర్చి కళ్ళు విప్పి నన్ను చూశాడు.

"ఎవరు?" అన్నాయి ఆయన కళ్ళు.

"నేను తమ ఆశ్రమ అతిథిని. తమని సందర్శించడానికి వొచ్చాను."

"ఇదికాదు సమయం"

"కాని....నాలుగు మాటలు."

"చప్పన."

"మీ ఆశ్రమంలో...."

"ఆగు నీకు సరిగా సత్కారం జరుగుతోందా? కృష్ణుడి దయను ఏమైనా చవి చూడగలిగావా?"

"తమ దయవల్ల. నేను ప్రస్తుతం మీ ఆశ్రమవాసి శ్రీధర్ సంగతి మాట్లాడడానికి వొచ్చాను. అతనూ నేనూ...."

"అసలు సంగతి క్లుప్తంగా చెప్పు."

"ఆ మధురం అతని భార్యకాదు."

"ఊ."

"మీ ఆశ్రమంలో ఇల్లాంటి వ్యవహారం...."

"నీకు ఏం ప్రమేయం?"

"మీకు తెలీదేమోనని...."

"తెలుసు."

"తెలిసి....ఇదేం? లేచివొచ్చిన వాళ్ళ వ్యభిచారగృహమా ఇది? ఈ భక్తి అనేది చాటుపెట్టుకుని...."

"అయిపోయిందా? వెళ్లు, కళ్ళు విప్పిచూసి నేర్చుకో!"
"ఆతనికి సంసారం, భార్య, పిల్లలు...."
"అదంతా పూర్వజన్మ."
"వాళ్ళని అధోగతిలో వొదిలి...."
"ఏం? వాళ్ళు దరిద్రంలో వున్నారా?"
"లేరులెండి. ఉంచేమాత్రం మీరు...."
"ఇక్కడికి పిలిపిద్దామని."
"శ్రీధర్ గొప్ప దేశ సేవకుడు, పీరుడు...."
"అవును."
"అట్లాంటివాణ్ణి...."
"గొప్ప వైష్ణవ భక్తుడైనాడు."
"ఎందుకు? ఇదా భక్తి? ఎందుకా భక్తి."
"హిందువుడివేనా?"
"కనకనే, మీవంటి సోమరి గుంపులవల్ల నే...."
"నేనా సోమరిని? నేను పడేశ్రమ నువ్వు ఒక్కరోజు...."
"ఎవరికా శ్రమ?"

"ఎవరికా? అంధుడా? కల్మషుడా? నీకు ఎన్ని జన్మలకి జ్ఞానోదయ మవుతుంది? శ్రీకృష్ణ నామ మాధుర్యం చవిచూడని నీ పుటక....పాపం, పాపం."

ఆంటోవుండగా భక్తులు ప్రవేశించారు. రాత్రికి ఆయన పాద స్పర్శకోసం. గురువు బాలీసుల్ని ఆసుకుని తీవిగా ఇట్లా పాదాలు చాచాడు.

అని కోసలరావు తన కాళ్ళనిజాచి వెనక్కి ఆనుకొన్నాడు. చప్పున గొంతుదాకా మాయమైనాడు. అతని వెనక పెద్ద గొయ్యిచేసి వుంచారు జోషువా, సాంబం. దాంటో పడ్డాడు పాపం.

సభలో కలకలం తగ్గింతతవాత.

"అయిందా? ఇంకా వుందా?" అన్నాడు సూరయ్య.

"వినండి మరి—తరవాత కోతుల్లాగు గోతులు తీద్దురుగాని—"

మర్నాడు మధ్యాన్నం శ్రీధర్‌తో అన్నాను.

"ఒరే, నేను వెడుతున్నాను. మిమ్మల్ని ఇంతటితో వొదులుతా ననుకోకు. పత్రికల్లో రాస్తాను. ఉపన్యాసాలిస్తాను. మీ గుట్టు బైటపెట్టి, మీ బతుకులు బాహాటంగా వీధుల్లో ఈడుస్తాను." అన్నాను.

"ఎందుకు?" అంది మధురం చాలా మధురంగా.

"ఇదంతా వుత్త మోసం."

"మీ లోకమే మోసం. మీ బతుకులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, అన్నిట్లో ఎంతెంత మోసాలు! మీ మునిసిపాలిటీలు, ప్రభుత్వాలు—అంతా కపటం. అన్యాయ ధనార్జనేకద! ఇంతదూరం వొచ్చి యీ ఆశ్రమంలో మోసం కనిపెట్టారా? చాలా ఘనులు." అంది. ఎంత తృణీకారం ఆ పలుకుల్లో!

రాత్రి గంగవొడ్డున కూచుని నా కోపాన్ని ఆర్చుకుంటున్నాను చల్లగాలిలో. ఒక వైష్ణవుడు వొచ్చి, "గురువుగారు నిన్ను రమ్మం టున్నారు" అన్నాడు. నేను వెళ్ళేప్పటికి సంకీర్తన జరుగుతోంది. చాలా శ్రావ్యమైన స్వరసమ్మేళనంలో. కృష్ణ విగ్రహం, పక్కన అర్ధనిమీలిత నేత్రుడై గురువు, పద్మాల, జాజి, కురవీకపు పరిమళాలు, గంధం, అత్తరు వత్తులు, హారతి....చాలా రమ్యంగావుంది. గురువుగారు నన్ను దగ్గిర కూచోమని సైంజ్ఞ చేశాడు.

అట్లా ఆ గానం వింటోవుంటే నా తల దీమ్మెక్కింది. చాలా మధురంగా, కళ్లమూతలు పడ్డాయి. ఏదో శ్రావ్యంలో గాలిలో నా ప్రాణం తేలిపోయినట్టయింది. భూమి, ఈర్ష్యలూ, ద్వేషాలూ, అన్నీ చాలా దూరం. అంతా మాధుర్యం: ప్రేమ, శృంగారం, అనిపించింది.

ఎంతసేపయిందో దేదీప్యమానంగా శ్రీకృష్ణ విగ్రహం నడిచి నాముందుకు వొచ్చి ఆగింది. ఆ విగ్రహం మొహంకదిలి ఏదో చెప్పలేని దయతో, వెలుగుతో నామీద చిరునవ్వుతో చూసింది.

తరవాత అక్కడే నిద్ర.

కళ్ళు తెరిచేప్పటికి ఆ మందిరం తలుపులు మూస్తున్నారు. ఆ మత్తుతోనే బైటికెళ్ళి పడుకున్నాను. అర్ధరాత్రో ఎప్పుడో మెళకువ వొచ్చింది. చాలా నిర్మలంగా వుంది మనసు. ఆశ్రమ స్వరూపమే మారింది నా మనసులో. అక్కడ ఆ పైష్ణవులందరూ మనుషులకి అందని, అర్థంకాని, ఉన్నతమైన మధురత్వంలో ఓలలాడే ధన్యులని పించింది.

పెద్ద భయం, ఇంక ఆక్కడ వున్నానా నేను ఆ ఇంద్రజాలంలో పడతాను. ఇంక నాకు విముక్తి వుండదు. నేను మాలలు ధరించి భజనలు కొడుతో గడిపేస్తాను జీవితాన్ని.

లేచి, సంచిని చంకపెట్టి ఎవరితో చెప్పకండా రైల్వుస్టేషన్‌కి పరుగు ప్రారంభించాను వెన్నెల, తోట, నా వెనక ఎవరో "ఎక్కడికి పోతావు? ఎంతదూరం పోగలవు నన్ను తప్పించుకుని?" అని నవ్వి పిలుస్తున్నట్టయింది.

"అక్కడే వుండిపోక ఎందుకు దయచేశావు బాబూ మాకీ అబద్దాలన్నీ చెప్పడానికి" అన్నాడు కలెక్టరు జాలయ్య.

తోట దాటబోతున్నాను. ఆ చివర పొగడ చెట్టుకింద కూచుని ఉన్నారు ఇద్దరు భక్తులు నిశ్చలంగా. వాళ్ళతో చెప్పి పోదామని సమీపించాను.

గంగానదీ ప్రవాహంమీద తళతళలాడే వెన్నెల. చిన్నచిన్న వెన్నెల రేకులు చిందులు తొక్కుతున్నాయి గాలి లేపుతున్న అలలమీద, వెండిచీరెలు కట్టుకున్న కిన్నెరలు నాట్య మాడుతున్నా రనిపించింది. ఆవతల వొడ్డున అడివి చీకటి మిస్టీరియస్‌గా. మృత్యువు తరవాత జీవితంమళ్లే. వెనక ఆశ్రమం తోట. ఎంత ప్రశాంతత! అతను నిశ్చ

లంగా, కొండ అంత స్థిరంగా, శాశ్వతంగా కూచున్నాడు శ్రీధర్. ఏదో అందాలు చూస్తున్న శాంతమైన చిరునవ్వు, గొప్ప మురళీగానం వింటున్నట్టే. అతని పక్కనే కొంచెం వెనకగా మధురం. ఆమె తన్మయత అతనిలోనా, శ్రీకృష్ణునిలోనా. ఆ అందంలోనా ? లేక అంతా వొకచేనా?

ఏం పుట్టిందో నాకు. ఏమీ ఆలోచించకండా వాళ్ళముందు సాష్టాంగ పడ్డాను.

మెల్లిగా శ్రీధర్ నా భుజంమీద చెయ్యేశాడు.

"వెడుతున్నాను. శలవు." అన్నాను.

"వెళ్ళి మళ్ళీ తొరగా రా. నీ కోసం చూస్తున్నాడు" అన్నాడు.

"ఎవరు?"

"శ్రీకృష్ణుడు."

లేచి "ధన్యులు" అని వొచ్చేశాను.

నిజంగా తోచింది నాకు. వాళ్ళిద్దరికీ శరీరాలు చాలా అప్రాముఖ్యమని. ఒకరి సహాయంతో ఒకరు. ఆ గురుకృపతో, మన మెరగలేని లోకాల సంచారం నేర్చుకున్నారని."

అని ముగించాడు కోసలరావు కన్నీళ్ళతో.

"మరి ఇప్పుడేమంటావు ఈ నాడు?" అన్నాడు డేనియల్.

"ఏ సంగతి"

"వాళ్ళు ఎందుకు పారిపోయినారో అట్టా?"

"పారిపోలేదు. వెళ్ళారు. వెళ్ళలేదు. అక్కడికీ.... అక్కడ ఉన్నారు ఇక్కడ బదులు. ఎట్లానా? ఎందుకా?

ఎందుకు చుక్కలు మిణుకు మంటాయో,
ఎందుకు పువ్వులు విప్పుకుంటాయో,
ఎందుకు శిశువులు చిరునవ్వుతారో,
ఎందుకు మేఘాలు తేలిపోతాయో?
అందుకూ.

ఈ లోకం

మూ పెద్ద తగాదా ఐన తరవాత మూడువారాలకి జయలక్ష్మి ఓనాటి ఉదయం చీటీ పంపింది నాకు. మొగలిపూవుల పరిమళాలు చల్లే పిన్ను- కాయితంమీద రాసి—

"ఇంక భరించలేను, నేనుగా అడుగుతున్నాను, ఈవాళ మధ్యాన్నం నించి freeగా రా." అని. గర్వాల జయలక్ష్మి. పెంకెపట్ల జయలక్ష్మి.

కాని....కాని.... నాకు తెలుసు. కలుసుకున్నా లాభంలేదు. ఎవరికీ తృప్తిరాదు. సాయింత్రం లోపలే మళ్ళీ పోట్లాడుకుంటాము. ఎంత ఆలోచించినా ఈ సమస్య తెగదు నా మనస్సులో. ఇద్దరం వివేకవంతులం. మంచి హృదయం కలవాళ్ళం. పిచ్చి పాత అభిప్రాయాలనుంచి మనస్సుల్లో బైటపడ్డవాళ్ళం. అవసరమైనంతవరకు ప్రజాభిప్రాయాన్ని దిక్కరించగల చేవగలవాళ్ళం. పది నెలలుగా మమ్మల్ని విడవని మమతతో కలుసుకుంటున్నవాళ్ళం. కాని దినాలు గడిచిన కొద్దీతీవ్రంగా పోట్లాడుకుంటాము. చాలారోజులు ఒకరి నొకరం చూసుకోలేనంత ద్వేషంతో; జన్మలో మరిచిపోగలమా అన్నంత వాడిగల మాటలతో; ఇంతకన్న అధములు వుంటారా అన్నంత పరస్పర తృణీకారంతో.

కాని పోట్లాడి విడిపడ్డ తరవాత, ఎందుకు బతుకుతున్నామా, జీవితంలో యీ కాపిని గంటలూ ఎందుకు వృధా చేసుకుంటున్నామా అని నిశ్చయంగా పరితాపపడి నిలవలేక నిమిషాలమీద కలుసుకుంటాము.

ఎందుకు తగాదా అని ఆలోచించుకుంటే, ఎందుకు తగాదావడ్డామో ఆ విషయాలు తర్కించుకుంటే ఏమీలేదు. వృత్తతగాదా పడడంకోసమే.

కలుసుకోగానే మొదటపలకరింపే వెక్కిరింపుతో. దాని తరవాత కొంచెం తృణీకారం, కోపం, క్రమంగా ద్వేషం, మా కావిలింతలుకూడా అట్లానే. ఆమెకొక నాకూ ఉంది దిక్కు. నేను కాక ఆమెకీపుంది దిక్కు, శృంగార తృష్ణ తీర్చుకోడానికి.

ఆలోచించగా ఒకరి నొకరం విడవలేమనీ, వొదిలి బతకలేమనీ, ఆమెని బైటికి రమ్మనే ధైర్యం నాకు లేదనీ, నాచేత ఆ పని చేయించే బలం ఆమెకి లేదనీ, అందువల్ల నే యీపరస్పర ద్వేషమనీ అనుకుంటాను. ఆమె ఎట్లానూ రాదని తెలిసి, ఆ ధైర్యంతోనే.

"పోనీ వొచ్చెయ్యి" అంటాను.

"ఇన్నాళ్ళకి వొచ్చిందే మహాసాహసం" అని వెక్కిరిస్తుంది ఆమె.

"వొచ్చే సాహసం నీలో లేదనే నే ననలేదు" అంటాను.

"నేను రానని నిశ్చయంగా తెలుసును గనకనే అనగలిగాడు ఆ మాట" అంటుంది ఆమె.

"అవునులే, నువ్వెందు కొస్తావ్? అంతా మర్యాదగా, రహస్యంగా జరగాలి. నీవల్ల నేనెంత న్యూనత పడుతున్నానో...."

"ఆహా మాట్లాడుతున్నాడయ్యా మొగాడు! తనకిట న్యూనత! సిగ్గులేదూ...."

"నోరుమూయ్యి. ఇప్పుడు రా. ఇట్లా వొచ్చెయ్యి—"

"పద. వొస్తున్నా పద...."

ఇదంతా వొకరికి అధైర్యం వొకరికి నిశ్చయంగా తెలిసి. ఈవాళ.

"రమ్మంటోంది, వెళ్ళకూడదు, వెళ్ళను. వెళ్ళి ఏం లాభం? కాని పావం రమ్మంటోంది. నాకోసం చూస్తో వుంటుంది. నేను వెళ్ళకపోతే చాలా గాయపడుతుంది. సిగ్గుపడిపోతుంది. ఆడదాన్ని అట్లా అన్యాయం చేయకూడదు" అనుకుంటానుగాని నా అనలుభోపల జరిగే దేమిటంటే....

"ఆమె రొమ్ము, నన్ను ఆహ్వానించే రొమ్ము. చేతుల ఒత్తిడితో నా రొమ్ము కింద కదిలే కఠినమైన రొమ్ము. కాంక్ష కై పెక్కి- నన్ను కరిచిపట్టుకునే పళ్ళు.... వెళ్ళక రాత్రి నిద్రపోగలనా? ఇంక జన్మలో ఆ అనుభవం చిక్కు-తుందా నాకు! నన్ను తిడుతోనే నా పెదిమల్ని వొదల లేని పెదిమలు! ఆ వెక్కి-రింపులోని చందమామ వంకర!"

కాదు. ఈవేళ స్పష్టంగా మాట్లాడి వొస్తాను. ఇక లాభంలేదని, విడిపోవాలని, నా కోసం చీటీ రాయవద్దని, చాలా నిశ్చయంగా చెప్పేసి వెళ్ళిపోతాను. వూరు వదలి బొంబాయిపోయి, నా పాతమిత్రుల కొగిళ్ళలో ఈమెని మరిచిపోతాను. ఏమిటి ఈ మాత్రం అందం దొరకదా ఏమిటి నాకు, కాని మళ్ళీ కలుసుకున్నానా వొదుల్చుకోగలనా? అట్లా కాదు.

అని సామాను సద్దమన్నాను నౌకర్ని. బొంబాయికి బర్త్ రిజర్వు చేయించాను. తాత్కారం చేసి చేసి నాలుగింటికి బైలుదేరాను జయలక్ష్మి ఇంటికి. వెడుతూనే యోచించుకుంటున్నాను నా మొదటిమాటలు ఆమెని ముందు మాట్లాడనియ్యకూడదు. సిట్యుయేషన్‌కి నేను మాస్టరు కావాలి. ఆమెకి ఛాన్సు ఇచ్చానా, నాకేసి వీపుతిప్పి.

"ఎవరు" అంటుంది కావలిసి. లేకపోతే, వికారంగా నవ్వుతుంది. "రానిచ్చిందా అహం భావం?" అంటుంది. కాదు. నేను మాట్టాడుతోనే ప్రవేశించాలి.

"ఇదీ ముందు విను లక్ష్మి. నేనంతా యోచించి చివరిమాటలు చెప్ప డానికి ఒచ్చాను. ముందు నా మాట చివరిదాకా విను. నేను వెళ్ళిపోతు న్నాను. నువ్వు స్యూపతపడతావని వొచ్చాను. ఈసారికి మాత్రం." ఈ విధంగా సీరియస్‌గా మాట్లాడుతోనే ఆమెని స్వాధీనం చేసుకోవాలి.

ఆమె కళ్ళుమూసి కావలించుకోవాలి. ఆమె కళ్ళు నన్ను వెక్కిరించకుండా మళ్ళీ ఒక్కమాట వినకుండా....

ఎప్పుడూ జీవితంలో అనుకున్నట్టు జరగదు గదా!

తలుపు లోపల గడియవేసి వుంది. కళ్ళు తిరిగాయి. నాతోపాటు యింతవరికన్నా వీటీ రాసిందా? రాయదు. అది తెలుసు నాకు. అయితే మరి? ఆలస్యం చేశానని కోపమా? తలుపు వెనక నవ్వుతోందా? లోపల్నించే. నాచేత లెంపలు వాయింపచేసి. ప్రాధేయపడేయించిగాని తలుపు

గట్టిగా తలుపుకొట్టాను.

దూరంనించి దాసీది కనకం వొస్తున్నానని కేకవేసింది. పది నిమిషాలు నిళ్ళద్దం. ఓ చేతినిండా నురుగుతో, కనకం తలుపు తీసింది. అమ్మగారు తలంటి పోసుకుంటున్నారుట.

గదిలో కూచున్నాను. అరగటయింది. దూరంగా నీళ్ళు పోసుకుంటున్న చప్పుడుతప్ప ఇంకేం వినపట్టంలేదు. బల్ల మీద "ఆంధ్రజ్యోతి" పేజీలు తిరగేశాను, చలం దీక్షితులుగారికి రాసిన లేఖలు. శృంగారాన్ని నమ్మిబతికిన చలం చివరికి మహర్షి పాదాల్ని ఆశ్రయించాడు. ఈ దేశంలో ప్రతివారూ చివరికి ఆక్కడికి చేరుకోవలిసిందే గావును. నేను ఎప్పుడో చూసిన భగవాన్ పటం జ్ఞాపకం వొచ్చింది. ఆ భగవాన్ చలాన్ని యీ శృంగారపు చిక్కుల నించి రక్షించగలిగారా? కాని చలం శృంగారాన్ని చిక్కు అనడు. నా ప్రారబ్ధంవల్ల నాకీ జయలక్ష్మి ప్రాప్తించింది. తృప్తిలేని, గౌరవంలేని తృణకీకారాల జయలక్ష్మి. ఎందుకో ఆ బొగరూ? ఏం చూసుకుని? రాదేం ఇంకా? కావలిపే ఈ ఆలస్యం. ఒకటి చెయ్యాలి నేను సరాసరి నీళ్ళగదిలోనికి వెడితే; దాసీది వుంటుంది. వుండనీ. దాన్ని బైటికి గెంటుతాను, అల్లరి చేస్తాను. నేనంటే ఏమిటో తెలియచేస్తాను.

"స్నానం కావొచ్చింది" అంటో కనకం వీధిలోకి వెళ్ళింది.

స్నానాలగది లోపల తలుపుగడియ నాకోసమేకాదు. ఆమెని చూడాలి. ఇంకా పెక్కిరింపులు లేవు. ఎందుకు తగాదాలు? ఆమె పాదాక్రాంతుణ్ణవు తాను. బతిమాలతాను. తగాదాలూ పెక్కిరింపులూ ఇక మనమధ్య వొద్దని. కాని బొంబాయి ప్రయాణమో! చూద్దాం. ముందు జయలక్ష్మిని చూడాలి.

"జయా!" అని నమ్రతగా స్నేహంగా పిలిచాను.

"ఏం సంగతి!"

పెక్కిరింపు.

"ఎంతపేపు"

"నాలుగు గంటలు కాలయాపన చెయ్యగలిగిన అయ్యగారికి యీ పది నిమిషాలూ భారమైనాయి గావును. మొగుడ్డి" అని వీధరించుకుంది.

దాసీది లేదు, నన్ను రానీకూడదా?

నా కోపాన్ని మింగుకుని దీనంగా,

"ఒక్కసారి నిన్ను చూడనీ."

"వీల్లేదు. నేను వొచ్చేలోపల దొడ్లోకి వెళ్ళి స్నానం చేస్తున్న నీటి కాలవని ఆరాధించండి."

ఏమిటి ?

"ఏం మాట్లాడరేం? నేను పెట్టుకున్న పువ్వుల్ని, నేను తాకిన కాయితాల్ని దాచుకుని పూజించిన రోజులు జ్ఞాపకం తెచ్చుకోండి."

విసుక్కుని దొడ్లోకి పోయినాను. తూములోనించి నవ్వుతో రూకుతున్నాయి తెల్లటి నీళ్ళు—వట్టివేళ్ళ నున్నిపిండితో పరిమళమైన నీళ్ళు.

ఇంతేనా? ఈమెని విడవలేనా? వొదిలి పోలేనా? ఆ గదిలో నగ్నమైన ఆమె వొళ్ళు నా కళ్ళముందు నిలిచింది. ఆ వొంటిని తడిపి వొచ్చిన

ఆ నీళ్ళు గంగాజలంకన్న పవిత్రమైనాయి నా కళ్ళముందు. ఆ నీటిలో నా వేళ్ళని ముంచాను భక్తితో. ఏమిటి ఇట్లా బొతున్నాను? ఏమిటీ ఆరాధన! స్త్రీ శరీరం ఎన్నో రహస్యాలతో, మధురమైన ఆశలతో, అనుభవపు పిలుపులతో, వెలుగునీడలతో....అంతకన్న పరమావధి ఏముంది పురుషుడికి! కాని, కాని మళ్ళీ ఆ మాయలో పడుతున్నానా? ఇంతేనాఇంక? మళ్ళీ జయలక్ష్మితో తగాదాలు, అనుమానాలు, జయలక్ష్మితప్పితే ఇంకోరు. స్త్రీ లేంది బతకలేను. స్త్రీతో వేగలేను. ఈ చక్రంలోంచి విముక్తి లేదా? కాదు· అట్లా కాదు. ఆ సమస్యనేదో ఇక్కడే ఇప్పుడే తేల్చుకోవాలి. మోహప్రవాహంలో ఇట్లా కొట్టుకుపోవడానికి వొప్పుకోను. ఈ కనపడే లోకం వాస్తవం. నా వాస్తవం తెలుసుకుంటేనే గాని కదలను. ఇదంతా మాయ అంటారు. వాస్తవంగా మాయకింద చూడగలమన్నవాళ్ళున్నారు. ఇదంతా ఓ కల అని నిశ్చయంగా చెపుతారు. సత్యమేదో నేను తెలుసుకోలేనా?

ఆ నీళ్ళకాలవ వెంట పదడుగులు నడిచాను. ఆ నీళ్లు ఓ మురిగిన పేడకుప్పని పాయలై చుట్టుకుంటున్నాయి. స్త్రీ హస్తాలవలె. చప్పున పెద్ద విరక్తి తోచింది. ఇంతే స్త్రీ మోహం. స్త్రీ హృదయం. ఇంతకన్న నీచం ఇంకేంలేదు, ప్రపంచంలో. ఈ భావాలు నా మనసులోంచి కాదు. నాలోంచి. 'నేను' అనే లోతునించి కలిగాయి. భక్తినుంచి చప్పున పెద్ద విరక్తి. "చలం" భగవాన్. నాకింక విముక్తి జ్ఞానం రావా? అని పెద్ద అరుపు అరిచాను నా లోపల.

నా కళ్ళముందు ప్రపంచం తళతళమంది. దివ్యచక్షువు తెరుచుకున్నట్టయింది. ఇల్లు దొడ్డి అన్నీ మాయమైనాయి. నా ముందు ఆ మురిగిన పేడకుప్ప తప్ప యింకేం కనిపించలేదు. ఆ పేడకుప్ప పెరిగి నా లోకమైపోయింది. నా దృష్టి ఆ పేడని చీల్చుకుని చూస్తోంది. ఆ పేడకుప్పనిండా పురుగులు—పెద్దవీ—చిన్నవీ—కంటికి కనపడనంత సూక్ష్మమైనవి. మైక్రోస్కోపులోంచి చూస్తున్నట్టుగా వుంది. వాటి సంభాషణ కూడా వినిపించి అర్థమౌతోంది నాకు.

ఆంధ్రదోమల మహాసభ తరువాత, నెల్లూరు వెన్నలో చేపల సంభాషణ అర్థం చేసుకోవడానికి చేసిన సాధన ఫలితంగా, ఇప్పుడీ పేడలో పురుగుల జీవితం వ్యక్తమయ్యే ప్రజ్ఞ కలిగినట్టుంది నాకు.

ముందు నా కళ్ళముందు ఒక బడి కనపడ్డది.

టీచరు! "ఈ భూమి ఆకారం ఎట్లా వుంటుంది!"

తెలివిగల విద్యార్థి: కుప్పలాగు వుంది."

టీచరు: "ఫీ. స్టుపిడ్ next next ... నెక్ట్స్ నెక్ట్స్ ఎన్నిసార్లు చెప్పాలి మీకు. భూమి గుండ్రంగా వుంది. అందరూ అనండి..."

విద్యార్థులు: "భూమి గుండ్రంగా ఉన్నది."

టీచరు: "గుండ్రముగా వుందనడానికి నిదర్శనం ఏమిటి?"

విద్యార్థి: "ఎంత తిరిగినా పేడ తప్ప ఏం కనిపించదండీ."

టీచరు: "రైట్, పదిమార్కులు.... వినండి. ఈ ఖగోళశాస్త్రజ్ఞులు ఏమంటారంటే....కొన్ని యుగాల కిందట, మొదట. ఈ భూమి పేడిగా బొగలు కక్కుతూ ఉండేదిట. ఇప్పుడు చల్లారింది. అటు తరవాతే యీ జీవసృష్టి ప్రారంభమైంది."

(ఇందాకనేకదా ఆవు పేడవేసింది. ఆ వేడిసంగతి గావును! అనుకున్నాను నేను.)

పక్కనే ఇంకోచోట ఒక సభ జరుగుతోంది. అక్కడ కాషాయ వస్త్రాలు వేసుకున్న పురుగూ, నల్లటి సూటువేసుకున్న తెల్లని పురుగూ సభలో ఎత్తు స్థలంమీద కూచున్నారు .... ఆ సూటు పురుగు ఉపన్యాసం ఇస్తోంది.

"నిన్న రాత్రి నాకు ఈశ్వరుడు కలలో కనబడ్డాడు. ఈ కొత్త మతవిధానాన్ని నాకు ప్రసాదించాడు.లోకమంతా పాపంతోనిండింది.అవినీతి హెచ్చింది. స్త్రీ పురుషులు నియమాలు లేకుండా వర్తిస్తున్నారు. మన

స్వామీజీగారు చెప్పినట్లు బ్రహ్మచర్యాన్నే మరిచినారు. ఈ కొత్తమతం మీకు నా ద్వారా ఈశ్వరుడు ప్రసాదించాడు. ఇంక కొత్తయుగం ప్రారంభం కాబోతోంది. ఇంక మానవుడికి మరణభయం లేదు. నేను అభయహస్త మిస్తున్నాను" అని చెయ్యి చాపాడు.

ఇంతలో పొరుగమ్మ మటి వొచ్చి పేడ అవసరమయిందనుకుంది గావును. ఓ ముద్ద చేతిలోకి తీసుకుంది. ఆ ముద్దలో యీ ఉపన్యాసకుడు కూడాలేచి వెళ్ళిపోయినాడు. సభాసదులంతా 'బొందితోనే కైలాసానికి వెళ్లాడని' అతనికి గొప్ప సమాధి కట్టించడానికి తీర్మానాలు చేసుకుంటున్నారు.

ఆ పక్కనే ఓ చక్కని గూడులో ఓ ఆడపురుగు తన పిల్లతో అంటోంది—"ఒసే ఎన్నడన్నా మన వంశంలో వుందే ఇట్లాంటి నీచపు గుణం? ఆ పాడు మురికి నల్లపురుగుని నీ తోకతో దాని ముదనష్టపు తోకని కలవనిచ్చావే! మీ అమ్మమ్మ ఎంత పతివ్రత! మీ తాతమ్మఎంత పుణ్యసతి కింద ప్రసిద్ధికెక్కింది? నీకిదేం పోయేకాలమే! నీ మూతిమీది ఆ రంగే మిటి!" అంటోంది.

ఇంకోవేపు చూశాను. రెండు పురుగులు పోట్లాడుకుంటున్నాయి.

"నా గీతాలు ఆచంద్రార్కంగా నిలుస్తాయి. ఈ పేడకుప్పలో నా అంత అందంగా రాసేవాణ్ణి చూపగలవా? నీ మొహం నువ్వూ ఓ కవివే! అసలు పద్యం రాయడమంటే నీకేమన్నా తెలుసా!"

రెండో పురుగు: "నా కవిత్వం. ఈనాటి ప్రజలకు కాదు. నాలుగు యుగాలు పోయాక పుట్టబోయే పురుగులకి. అవి నీకన్న కొంచెం తెలివైన మెదడుతో పుడతాయి" అంటోంది.

ఇంతలో ఓ బొండుపురుగు సమీపించి "నాకో పుస్తకం అంకితం ఇవ్వరా మీలో వొకరు? నా పేరు ఆకల్పాంతం నిలుస్తుంది! నేను పుస్తకాన్ని చాలా అందంగా పేడకి ఒక్క పంక్తి చొప్పున అమ్మి వేయిస్తాను" అందోంది.

వీళ్ళ వెనకనే ఒక గొప్ప పురుగులసభ జరుగుతోంది. ఓ పురుగు తన కావ్యాన్ని యింకో బండ పురుగుకి, తన నోటి జిగటతో ధారపోస్తోంది. పాదాలమీద పువ్వులవంటి పేడపుండల్ని చల్లి నమస్కరించింది. అందరూ చప్పట్లు కొడుతూవుండగా ఒక బక్కనక్క ఆడపురుగు లేచి, తన కవిత్వం చదవడం ప్రారంభించింది. యీ దేశ ఔన్నత్యం మీదా, ఈశ్వరుడు శాశ్వతంగా పురుగుల హృదయాల్లో వెలుగుతూ, తన కలలో కనపడి తనకి యీ కవిత్వాన్ని ప్రత్యేకంగా ఎట్లా ప్రసాదించాడో, పూర్వపు స్త్రీలు ఎంత పతివ్రతలో ఈ నాటి స్త్రీలు యెంత హీనులో, ఇంకోపక్కన మొహానికి పాచిపోయిన పేడని పూసుకున్న నవనాగరికపు పురుగు, మొగ పురుగుల వంక కన్నుకొట్టి ఇకిలిస్తోంది.

ఇంక కొంతదూరంలో ఒక మొండిగోడల ఇల్లు కనపడ్డది. దాంటో కొన్ని పురుగులు తలకిందుగా వేళ్ళాడుతున్నాయి. కొన్ని తల ల్లోంచి కడ్డీలు గుచ్చుకున్నాయి. కొన్ని మేకులమీద పడుకునివున్నాయి. ఆ గోడకి ఒక చెక్కవుంది. దానిమీద "యోగాశ్రమం. దీంటోకి స్త్రీలు ప్రవేశించకూడదు" అని వుంది.

వాకిలిముందు ఒక పెద్దసభ వుంది. దాంటో ఆ ఆశ్రమపు అధ్యక్ష పురుగు ఉపన్యాసం ఇస్తోంది.

"ఈ లోకం అనిత్యం, మాయ, ఆత్మ శాశ్వతం. తుచ్ఛసుఖాన్ని వొదలండి. ఇంద్రియాల్ని అరికట్టితేనేగాని ఆత్మజ్యోతి దర్శనం కాదు అందరూ యోగసాధన చెయ్యండి. యోగప్రభావం వల్ల గాలిలో పైకిలేచే శక్తి వొస్తుంది."

అంటోవుండగా ఆ వేపుకి వొచ్చిన ఓ కోడి ఆ యోగిపురుగుని ముక్కుతో పైకెత్తింది. పురుగుల కళ్ళదృష్టి అంతయెత్తుకి చూడలేదు గనక ఆ యోగి అట్లా పైకిలేచి వెళ్ళి పోయినాడనుకొని భక్తితో అన్ని పురుగులు సాష్టాంగపడ్డాయి.

కొన్ని పురుగులు ఒక్కచోట చేరి, నభచేస్తున్నాయి. "మన పేడ వేరు, మన జాతి వేరు. మనం చాలా తెలివిగలవాళ్ళం, ప్రతిభావంతులం. ఈ పేడంతా ఒకటే, పురుగుజాతి అంతా ఒకటేనని అబద్దాలు చెప్పి, మన ఐశ్వర్యాన్ని, మన భాషని, మన సంస్కృతినే అణగదొక్కేస్తున్నాయి. పక్కనున్న నల్ల పురుగులు, అవి పేడని పుండలుగా చేసుకునిగాని తినవు. అవి పురుగు జాతికి కాళ్ళు అవసరమంటాయి. మనం ఎట్లానన్నా సత్యాగ్రహం చేసి ఐనా సరే విడిపోవాలి" అంటూ పుండగా పైనించి అవు పుచ్చపోసింది. ఆ ధారతో ఆ దేశమంతా జలమయమయింది. వెంటనే మిగిలి బతికిన ఒక జడలపురుగు, "ఈ వరదలు మన తాతలుచేసిన పాపాలకి ఈశ్వరుడు కోపించి చేసిన ప్రతీకారం. ఇంకనన్నా యీ భేదత్వాన్ని మాని సమత్వానికి రండి" అంటున్నాడు.

కాని ఒక తెల్లని గడ్డంపురుగు, "ఇదేమి మూర్ఖం, మన తాతలు చేసినదానికి మనమీద కోపం కలుగుతుందా ఈశ్వరుడికి? ఇంతకాలం పట్టిందా అతను తెలుసుకుని కోపించడానికి? అదేదో నీటిధార పడ్డది. శాస్త్రజ్ఞులు దానికి కారణం కనుక్కోగలరు!" అన్నాడు. ఆ మాటలకి పురుగుజాతికి కోపమొచ్చి, ఆ గడ్డంపురుగుని మోసుకుపోయి గట్టిపేడలో పూపిరాడకుండా పాతి చంపేశాయి.

ఒకమూల ఓ గుంపు పోగయింది. ఓ వంకర్ల ఆడ పురుగు ఎక్కడో ఓ దారాన్ని సంపాయించి చుట్టుకుంది. కొంచెం బాగా తెలుపుగా పాచిపట్టిన పేడని మొహానికి రాసుకుని, మూతికి కొంచెం రక్తపు మక్కని అంటించుకుని, చేతులో ఓ చీకిన ఆకుమక్కని వేళ్ళాడేసుకుని, కులుకుతో తిరుగుతోంది. వెంటనే మొగపురుగులన్నీ, "దేవతా, ఏ లోకం నించి వొచ్చావు? ఏ సౌందర్య సందేశాన్ని తెచ్చావు? నిన్నే విధంగా మేము ఆరాధించగలం!" అని సాష్టాంగపడ్డాయి. నాలుగైదు కవి పురుగులు ఆమె మీద పద్యాన్ని రాసుకుంటో వెంటపడ్డారు. ఇంతలో ఆమెని తక్కిన ఆడపురుగులు చూసి, "ఇదీ రాక్షసి, విపరీతం, దీన్ని నిలువునా చీల్చేస్తాము" అని మీదికి రూకాయి. వృద్ధపురుగులు "ఇట్లాంటి

స్త్రీ పురుగుల విపరీత వేషాల వల్ల నే ఆయువు తగ్గింది, పేడకి రుచి పోతోంది, పేడ కంపాలు కలుగుతున్నాయి" అని అరుస్తున్నాయి. కాని యువకపురుగులన్నీ నవీనపురుగును రక్షించి ఆమెని తమ యిళ్ళకి ఆహ్వానించారు. ఆమెని రక్షిస్తామని శపథాలూ, ప్రమాణాలూ పట్టారు. ఒకరి కన్న ఒకరు ఆమెకి ఎక్కువపేడసీ, చీకిన ఆకుల్నీ, దారాన్నీ వాగ్దానం చేసి ఆమెని వేలం వేసుకుంటారు. కాని ప్రతివారూ ఎట్లాగన్నా ఆ దారాన్ని తొలగించి, ఆ దారం వెనక ఏముందో చూడాలని చాలా తహ తహ పడ్డారు. పక్కనున్న చిన్న కుప్పలోంచి ఓ బొండుపురుగు చూసింది. ఆ నారీ పురుగుమణిని, తటాలున దూకి యువక పురుగుల్ని తన్ని ఆమెని ఎత్తుకొనిపోతోంది. మొదట్లో ఆ దారపు పురుగు "హా, హా, రక్షించండి" అని అరిచింది. కాని త్వరలోనే బొండుపురుగుని కావిలించుకొని ముద్దులాడింది. ఆ సంగతి తెలీక ఆమెని ఎత్తుకుపోవడం దౌర్జన్యమనీ, తమ జాతికే అవమానమనీ, యీ పురుగులన్నీ దండెత్తడానికి యుద్ధసన్నాహాలు చేసుకుంటున్నాయి.

ఇంకొకచోట ఒక పెద్ద సభ జరుగుతోంది. అఖిల సారస్వత సమ్మేళనం. దాంబోకి చాలరకాల వింతపురుగులన్నీ వొచ్చాయి. ఒక మూల ఒక సంపాదకీయ పురుగు ఒక చచ్చిన చిన్న పురుగుమీద నుంచుని ఉపన్యాసం యిస్తోంది.

"ఈ పురుగు పేడ వాంగ్మయానికి చాలా సేవచేసింది. ఈ పురుగుకి మనం ఒక్క సన్మానమూ చెయ్యలేదు. ఇప్పుడు మనం విరాళంగా చందా లిచ్చి గొప్ప స్మారకచిహ్నం కట్టాలి. అందరూ నుంచోండి. ఈ పురుగు ఆత్మ ఊర్ధ్వలోకానికి పంపి శాంతి నివ్వాలని ప్రార్థిద్దాము" అంది.

కాని ఎవరూ నుంచో లేదు. పైగా గుసగుసలాడుతున్నారు సభాసదులు.

"చందాలన్నీ వీడే కొట్టెయ్యడానికి"

"అయినా ఆ కవిగాడికి ఆత్మశాంతి ఏమిటి? వాడు రాసినవన్నీ ఆవినీతి బూతు కథలే,"

"వాణ్ణి పొగడడానికి, వాడిలాంటివాడు వీడొడు దొరికాడు."

అక్క-డే ఓ ముసలిపురుగు కొంత పేడని పోగుచేసుకుని దానిమీద కూచుంది. దాని పొదాలమ్రుందు పిల్ల కవి పురుగులు తమతమ రచనల్ని అర్పించి, వరసగా చదువుతున్నారు. ఆ పురుగు తన యిష్టప్రకారం "ఈ కావ్యం తుక్కు. ఈ కావ్యం పదేళ్ళు నిలుస్తుంది. ఈ కావ్యం వెయ్యేళ్ళు నిలుస్తుంది" అంటోంది ఆడకవుల కావ్యాలు మాత్రం చాలా మెచ్చుకుని. ఆచంద్రార్కం-గా నిలుస్తాయని దీవించి, తన పీఠం మీద కూచోపెట్టుకుంటోంది అందమైన పురుగుల్ని.

ఇంతలో అక్క-డికి పెద్దపెద్ద జుండాలతో అరుపులతో ఓ పురుగు గుంపు ప్రవేశించింది.

"లాగెయ్యండి వాణ్ణి కిందికి లాగెయ్యండి. ఇదంతా పేడ గలవారి సారస్వతం. దీనివల్ల నే సామాన్యులకి అన్యాయం జరుగుతోంది. ఈ పేడ నంతా ఒకచే తూనికగల ఉండలుగాచేసి పురుగులన్నిటికి సమానంగా పంచవలసినదే గాని, కొన్ని బలిసిన పురుగులు మాత్రం ఇట్లా గుట్టల కింద చేసుకుని దానిమీద కూచోడానికి వీల్లేదు. లాగెయ్యండి వాణ్ణి కిందికి లాగెయ్యండి. వీళ్ళు రాసే గ్రంథాలూ, కవిత్వాలూ, ఎవరికీ అర్థం కావు. దేవుడూ, భక్తి, శృంగారం ఇట్లాటివే రాస్తారు వీళ్ళు. వీళ్ళనీ, వీళ్ళ కవిత్వాన్నీ ధ్వంసంచేస్తేనేగాని శాంతిలేదు లోకానికి. లాగెయ్యండి, వీళ్ళని" అని అరిచారు. అంతటితో ఆ అధ్యక్షుణ్ణి కిందికి లాగేసి పడేసి, ఆ సభని చిందరవందరచేసి పోయినారు వాళ్ళు.

వాళ్ళు పోగానే తన ప్రియురాళ్ళతో కూడా పైకిలేచి దులుపుకుని, మళ్ళీ పేడని కుప్పచేసుకుని కూచుంది ఆ అధ్యక్ష పురుగు.

"పరవాలేదు, పరవాలేదు మహాపురుషులకి ఇలాంటి పతనాలు చాలా సహజం" అంది. వెంటనే కళ్ళు మూసుకుని బిగ్గిరిగా ప్రార్థన నారంభించింది.

"పరమేశ్వరా, నమస్కృతులు, బహించుటకు ఈ పేడను సృష్టించుటే గాక, అపారమైన దయతో, దీనియందు గొప్ప రుచిని కూడా ప్రాసాదించియున్నావు. నేను సంపాదించుటకు నా పురుగు భార్యనూ, అధిక సంసారించుటకు అనేకమంది సుందరులైన ప్రియురాళ్ళనూ, నా ఆజ్ఞను పాలించుటకు పుత్ర పుత్రికలనూ ప్రసాదించినావు. కోళ్ళనించీ, కాకులనించీ, పెద్ద లద్దె పురుగుల నుండీ మమ్మ సర్వదా రక్షింపుము."

అనగానే పురుగులన్నీ ప్రార్థనాగీతా న్నందుకున్నాయి—

"పురుగూ పావనుడవూ నీవు. పురుగూ పాపులు మేము.

పేడా మాకు పెట్టామంచే, పెట్టక తన్నీవు!"

ఇంతలో పెద్ద పెద్ద జండాలు పట్టుకుని ఓ గుంపు ప్రవేశించింది. దాంటో బక్కపురుగు, ప్రార్థన చేస్తున్న సభాధ్యక్షుణ్ణి పక్కకి నెట్టి, గంభీరోపన్యాసం ప్రారంభించింది.

"సోదరీ, సోదరులారా, స్వదేశ మిత్రులారా, పురుగు మహారాజ్య ధుర్యులారా, నేనెవరో మీకు తెలపనక్కర్లేదు. ఈ ఎన్నికలలో మీ వోట్లన్నీ నాకే యివ్వాలి మీరు. నా పార్టీ విజయమందితే, నేను ప్రధాన మంత్రినై, యీ రాజ్యంలో దరిద్రమూ, ద్వేషమూ, బాధా ఏమీ లేకుండా, అందరికీ సమానమైన హక్కుల్నిచ్చి, నేను రామరాజ్యాన్ని స్థాపించ బోతున్నాను. మనదేశము మహా పురాతనము? తక్కిన దేశాలన్నీ మొన్న పుట్టాయి నిన్న నశించాయి. కాని యీ పురుగు దేశముందే యిది దేవతలు స్వయంగా నిర్మించుకున్న భూమి. దీనికి పతనం లేదు. ఇది అనంతకోటి యుగాల వరకు ప్రపంచానికి జ్యోతియై వెలగాలంచే, నాకు మీ వోట్లు ఇవ్వండి...." అని ముగించగానే పురుగులన్నీ "మోయించు జయభేరి, వాయించు నగారా" అని ఒకదానిమీద ఒకటి దబదబ బాదడం ప్రారంభించాయి.

ఇంతలో జయలక్ష్మి స్నానంనీళ్ళు పేడకుప్ప చుట్టూ పెద్దమడుగు కడుతున్నాయి. పేడ నాని పెళ్ళపెళ్ళలుగా ఆ నీళ్ళలో కూలిపోతోంది

పురుగులు ఆ నీళ్ళలోవడి కొట్టుకుపోతున్నాయి. బతికివున్న పురుగులు పళ్ళూ, కుంకం, కొబ్బరికాయలూ పళ్ళాలు పట్టుకు వెళ్ళి, ఆ నీటి ప్రవాహానికి పూజలు చేశాయి.

ఆ ప్రవాహాన్ని, స్వర్గనది అనీ, ఆ సురుగుని పవిత్ర పాదోదక ఫేనమనీ, వీదో జటా జూటంలోంచి కారుతోందనీ వర్ణించి, దాంట్లో స్నానాలుచేసి, పాపాలు పోయినాయని చెప్పుకుంటున్నాయి.

ఒక పురుగు– "ఛా ఇదీ వుత్త బురద నీళ్ళు." అంటే తక్కిన పురుగులు "ఓరి మత భ్రష్టుడా, పాషండుడా, వుత్త నీళ్ళకి ఈ సుగంధ మెక్కడినుండి వొస్తుంది?" అని ముక్కులతో పొడిచి దాన్ని నీళ్ళలోకి తోసేశాయి.

"ఇదేమిటి ఈ తుచ్ఛపు అవిశ్వాస పురుగుని ఈ పవిత్రవాహినిలోకి తోశారు? దానికి సద్యోమోక్షం వొచ్చేస్తుందే!" అని వీధ్వాయి కొన్ని పురుగులు.

ఆ నీటిప్రవాహంలో స్నానంచేసి కొన్ని ఆడపురుగులు ఒకచోట చేరి ఒక సభ చేశాయి. ఒక పురుగు ఆ నీళ్ళలో తిలోదకాలు వొదిలి.

"మన కష్టాలకై పరితపించి, ఈ మొగ పురుగుల నిరంకుశత్వాన్నించి మనని తప్పించడానికై పారస్వతం ద్వారా పాటుపడ్డ ఆ మహా పురుగుకి మనం యీవాళ యీ అర్పణ చేస్తున్నాము" అంది.

"ఏదీ, ఆ పురుగు?" అన్నాయి కొన్ని కంఠాలు.

"లేదు. తన ఆత్మని శాశ్వతం చేసుకోడం కోసం దక్షిణంగా పర్వతాలలోకి పోయింది" అన్నారు కొందరు.

అన్ని పురుగులూ లేచి సుంచునీ పాటలు పాడి ఆ పురుగు ఆత్మ శాంతికై ప్రార్థించాయి.

ఆ నీటి వొడ్డున కొన్ని పురుగులు తగాదాలో పడ్డాయి.

"వేడ తినాలిగాని, దానిలోని చిన్న తెల్లని పురుగుల్ని తినడం మహాపాతకం" అంటాయి కొన్ని.

రెక్కలున్న పురుగుల్ని తినకూడదని కొన్నీ, నీళ్ళలో దొరికే పురుగుల్ని తినకూడదని కొన్నీ వాదించాయి.

"ఆసలు పచ్చి పేడనేగాని మగ్గిన పేడని తినకూడ"దని కొన్ని పురుగులు బోధిస్తున్నాయి. అదే ఆరోగ్యకరమనీ, పచ్చిపేడని వుండలు వుండలుగాచేసుకుని, నిర్నయంగా రోజుకి ఓ వుండని మింగితే పురుగులు రెండువందల ఏళ్ళు బతుకుతాయనీ, రోగాలూ, వుప్పెనలూ, వ్యభిచారాలూ విప్లవాలూ, మగ్గిన పేడ తినడం వల్లనే కలుగుతున్నాయనీ యూధి చేశాయి.

పేడరసాన్ని పులిపించి తాగడంవల్ల చాలాఘోరాలు తటస్థిస్తున్నా యనీ పులవపెట్టకండా తాగితే వొంటికి మంచిదనీ, పేడ మద్యాన్ని నిషేధించమని ప్రభుత్వానికి అర్జీలు పెడుతున్నాయి కొన్ని పురుగులు.

కొన్ని పురుగులు పేడని అణువులకింద విడిగొట్టి పేడ అణువు స్వరూపాన్ని తెలుసుకుంటే సృష్టిరహస్యం అర్థమౌతుంది అంటున్నాయి.

ఒక కాషాయపు పురుగు,

"నేనే పరమేశ్వరుణ్ణి. ఇదంతా లీల. నేనే కర్తను, కర్మను, క్రియను. నేనే గీతం. నేనే భావం" అంటోంది.

ఇంతలో జయలక్ష్మి దాసీది వొచ్చి పొయ్యి అలకడానికి ఆ పురుగుల్ని చూడకుండా, ఆ పురుగులున్న పేడనంతా ముద్దచేసి తీసుకు పోయింది.

ఆ ముద్దకిందనించి రెండు తెల్లటి పురుగులు బైటపడ్డాయి. ఒక దానికి జయలక్ష్మి మొహం, ఇంకోదానికి నా మొహం. రెండూఒకదానితో ఒకటి పెనవేసుకుంటున్నాయి. అది పోట్లాటో మోహమో తేల్చుకోలేక పోయాను. వాటి దగ్గిరగా ఓ నల్లటి కాకి వాలింది. దాన్నిచూసి ఆడపురుగు భయపడి, మొగపురుగు వెనక దాగింది. ఆ కాకి తన మీదికి వొస్తుందేమో నని ఆడపురుగుని ముందుకునెట్టి మొగవాడు ఆకులకింద దూరాడు. ఇంక దిక్కులేక ఆడపురుగు పెళగడం ప్రారంభించి నిమిషంలో జయలక్ష్మిగా

మారిందీ. వెంటనే పేడకుప్ప నాకళ్ళముందు మాయమై ప్రపంచం మామూలుగా ప్రత్యక్షమయింది. జియలక్ష్మి తలలో కదంబం, గులాబి పువ్వులు పెట్టుకుని, స్నానం మరిమళాలతో, ఆకుపచ్చ వెంకటగిరి చీర కట్టుకుని, నవ్వుతోంది నన్నుచూసి.

"ఆరాధన అయిపోయిందా?"

నేను చూసిన దృశ్యాలు నా మనసునించి తప్పిపోలేదు.

"ఏం బతుకు మనది? ఏమిటి అర్థం?"

"ఈ తగాదాలేనా? అదే నేనూ అడగాలనుకున్నాను."

"తగాదాలు కాదు, అసలు ఈ ప్రేమ."

"బతుక్కీ ప్రేమకీ కూడా అర్థం కనపట్టం లేదా మీకు?"

"ఏమిటో యిప్పుడు పుట్టి రేపు నశించే పురుగులం."

"కాని ఈ రాత్రికి దేవతలం. ప్రేమలో అమృతులం, లోపలికిరా."

"నేను రాను. బొంబాయి వెడుతున్నాను రాత్రికి."

"నేనే తీసుకుని వెడతానుగా నిన్ను!"

"ఎక్కడికి?"

"బొంబాయిని మరిపించే దివ్యనగరానికి."

"నేను బొంబాయే వెడతాను."

"వెళ్ళి?"

"వెళ్ళి నిన్ను మరిచిపోతాను."

"నన్నూ-నిన్నూ మరిపింపచేస్తాను."

"పోట్లాడతావు నాతో."

"నా పోట్లాట మాత్రం ఏం శాశ్వతం? ఎందుకంత బాధగా తీసుకోవాలి నువ్వు? ఏదో రేపు పొద్దున్నకి నశించేవాడివి? పద."

రెండు పురుగులూ గూట్లోకి వెళ్ళాయి.

పతివ్రత

రైల్లో అంతా యోచనేలేదు. అలిసిపోయినాడు. సైఫాయిడ్ జరం. ఇంకా పూర్తిగా నయమై పత్యంకూడా తీసుకోలేదు. సుశీలరాసిన ఉత్తరం చదివాడు. తనకి సరిగా తెలీనుకూడా తెలీదు బయలుదేరుతున్నానని. దుర్గతో చెప్పనన్నాలేదు. తను రైల్లోంచి రాసిన ఉత్తరంతో తెలుసుకుంటుంది? కాని ఏం తెలుసుకుంటుంది? తనేం రాయగలిగాడు? తనకి మాత్రం ఏం స్పష్టం? ఇప్పటికైనా ఎట్లా తెలుసు తనకి ఎందుకు బైయలుదేరాడో! చెప్పినా ఎవరికర్థమౌతుంది! పరాయి మొగాడితో కాపరమున్న సుశీల దగ్గిరికి తను ఎందుకు బైలుదేరాడో!

అంతా అడివి. ఏదో "పాలెం", జేబులో ఉత్తరం. దాంబోవుంది చిరునామా? అది బండి వాడికి చెప్పాడు. సాయంత్రానికి చేరుకుంటామన్నాడు. రాత్రయింది, ఎంతకీ ఇదుగో అదుగో అంటాడు. ఆకలిగా కూడా వుంది. ఎప్పటికి? సుశీలనించి ఆ వుత్తరం వొచ్చిందాకా ఆమె బతికి వుందనేతెలీదు తనకి! ఎన్నేళ్లు? పదేళ్ళు? ఇప్పుడెట్లావుందో! మరి తను రావడం ఇష్టపడుతుందా? ఈ అడివిలో ఎవరో మొగవాడితో కాపరం వుండి వుంటుంది? అతను వొప్పుకుంటాడా? సుశీల వుంటుందిగా. ఫరవాలేదు. బొమ్మంటుందా? ఈ అడవిలో బొమ్మంటే తానేం కాను?

దుర్గని భరించలేకపోతే పోనీ, ఈ సుశీలదగ్గిరికి ఎందుకు? ఎందుకో ఎవరికి తెలుసు?

చుట్టూ చీకటి, ఎప్పటికీరాదా ఆవూరు? వూరుదాటాం అన్నాడు ఇందాక, మరి ఇంకా ఎంతదూరం? ఏవో జంతువులు అరుస్తున్నాయి, పెద్దపుల్లు కావుకదా!

అవును. దుర్గనించి రెండుసార్లు పారిపోయినాడు తను. కాని రెండుసార్లూ తీసుకొచ్చింది వెనక్కి, ఎందుకుతీసుకుపోనిచ్చాడు తనని! తనకీ ఇష్టమే. తీసుకుపోవాలనే వుంది తనకీని. వొంటరిగా బతకలేడు. డబ్బుంటేనేం? తనవాళ్ళనే వాళ్లు లేకపోతే! పిల్లలూలేరు మరి! ఎందుకు పుట్టలేదో! అందుకనే ఈ సుశీల తప్ప గతి లేక, జ్వరం బలహీనంలో వొళ్ళుతెలీక, ఆ వుత్తరం చూసి బైలుదేరాడు. వుత్తరంలో తనని రమ్మనిలేదే? ఎందుకు రమ్మంటుంది? తనెందుకు సుశీలకి? ఇప్పుడు? ఎప్పుడుమాత్రం తనెందుకు సుశీలకి? కాని ఏం ప్రేమగా వుండేది? ఎంత సేవచేసేది? దుర్గ కనక తనని అట్లా ఉపేక్షచేసిందిగాని సుశీల ఐతేనా! అన్నిరోజులూ తనపక్కన కూచోదా రాత్రింబగలు! వుండనీ ప్రియుడు వుంటేనేంగాక. తనని వొక్క నిమిషం వొదిలేదా? తన తరవాతనే ఏ ప్రియుడైనా? తన నడుంపోటు రోజుల్లో మూలానికి తాళ్ళు కట్టుకుని నడుం తొక్కేది రాత్రంతా. అలిసి పడిపోకండా తాళ్ళు పట్టుకుని. ఆ ఋణం ఎన్నడన్నా తీర్చుకోగలడా? తెల్లారకట్ట తను నిద్రపోయేప్పుడు, లోటలో జూకా పొడకింద ఆ కంసాలి అతనితో పడుకునేదిట. అన్నారు అట్లా. నిజమో కాదో! సుశీలే నిజమని అందిగా! నిజమైతేనేం? ఎప్పుడూ తను సుశీలని తలుచుకుంటాడని, ఆమె ఫోటోని ఎదురుగా పెట్టుకున్నాడనేగా ముఖ్యమైన కోపం దుర్గకి. దుర్గకి గర్వం. పాతివ్రత్య గర్వం, సుశీలని తప్పుడుమాట లంటుంది. డబ్బుగర్వం. గొప్పఇంటి బిడ్డనని గర్వం. తనకోసం చేసిన త్యాగాలు చెప్పుకుచెప్పుకు గర్వం. ఎన్నడన్నా సుశీల ఒక్కనాడు అందా తనుచేసిన సేవనంగతి! తను ఆమెని వెళ్ళకొట్టిన రోజున అన్నా? ఎంత బుద్ధిహీనుడు తను! సుశీలని వెళ్ళకొట్టిన దౌర్భాగ్యుడు! ఆమె ఇంటికే వెడుతున్నాడు మళ్ళీ! మరి ప్రజలగోల పడలేక పొమ్మన్నాడు సుశీలని. చాలా ఏడ్చింది పాపం! ఆమెకోసం కాదేమో, ఆ విచారమంతా తన కోసమేనేమో!

బండి ఆగుతోంది. ఎందుకు? అడగడానికి నోటమాటరాదు. నీరసం, ఈ అడవిలో ఆగిపోతుందా? తోవతప్పిపోయినారా? మాటలు.

ఎవరు? అంటున్నారు? దీపం కూడానా. ఎవరు? ఆళవి! గుండెదడ! ఎవరు? ఏమీటా మాటలు?

చీకటి-చీకటి?

* * *

కలా! నిజమా? ఎక్కడవున్నాడు తను? ఎవరిది? సుశీల! సుశీల ఎట్లావొచ్చింది? చచ్చిపోయిందీ గావును. తన పక్కనకూచుందీ.

"సుశీలా," కాని గొంతులోంచి చప్పుడు వినపట్టంలేదు. చచ్చిపోయినాడు నిజంగానే! సుశీల చచ్చిపోయి ఎంత అందంగా వుందో! ఈ లోకంలో మాటలు వుండవుగావును! తన బాధ అంతా ఏమయింది? దేహం వుంటుందా? తనకి వొళ్ళూ చేతులూ కనపడుతున్నాయి.

"సుశీలా!"

పలకదేం? తను పిలవందే! మాట వినపడందే! స్వర్గమా ఇది? నరకమా? ఈ పెద్ద అడివి? పిట్టల అడావిడి. పువ్వులు చిన్న ఎండగడ్డిలో. తమాషా అందాల నీడలు పచ్చగడ్డిమీద, ఏంలోకం ఇది! ఇక్కడ ఏం చేస్తారు? కాని తను అడివిలోకి బైలుదేరాడు కాదూ? సుశీలకోసం? చెట్ల మధ్య ఎవరో కదులుతున్నారు. బుజాల గొడ్డళ్ళతో. ఇక్కడా గొడ్డళ్ళు వుంటాయిగావును? ఏవో అంటోంది సుశీల. తనకి వినపడదు....

ఏదో పోస్తోంది తన నోట్లో: బావుంది. జావా! భూలోకం మళ్లేనే వుందే ఈ లోకం! తనచావుని దుర్గ ఏమంటుందో! చాలా ఏడుస్తుంది గావును?

నిద్ర, నిద్ర మళ్ళీ.

మళ్ళీ కళ్ళుతెరిచేప్పటికి — తన పక్కన సుశీల. ఇంకా పిట్టలు ఈలలు వేస్తున్నాయి. ఏదో వుడుకుతున్నవాసన — సుశీల తన పక్కన చెయ్యిజాచాడు, దయగా తన చెయ్యిపట్టుకుంది. మాట్లాడుతోంది...

"నెమ్మదిగా వుండా?"

"సు—శీ—లా...."

"పడుకోండి. మాట్లాడకండి."

"వెళ్ళి....పో....కూ?"

"వెళ్ళను, పడుకోండి."

"చెయ్యి ఇట్లాతే."

చెయ్యీ చెయ్యీ కలిపి అతనూ సుశీలా అట్లా ఎగిరిపోయినారు. చీకటయింది. చెట్లనిండా మిణుగురు పురుగులు, ఆ కొంతల్లోంచి ఎగురుతూ చెట్టుచివర కూచుని కిందికిచూస్తున్నారు. ఆకుల్లోంచి ఆకుకి నీలం వెలుతురు గీతలుగీస్తో మిణుగురు పురుగులు ఎగురుతున్నాయి. పైన నల్లని ఆకాశంనిండా మెరిసే చుక్కలు. కింద వెలుతురుజరీ మెరుపులచెట్టు వీమిటి ఇంత అందం? ఎదురుగా గద్దగూడుగావును. ముక్కులు ముందుకు చాచుకుని పడుకున్నాయి మూడు పిల్లలు. వాటిని ఆవరించుకుని తల్లి గుడ్లిప్పిచూస్తో పక్కనే కొమ్మమీద హాయిగా తండ్రి. మిణుగురు పురుగులు ఆ పిల్లల ముక్కులమీద ఆడుకుంటున్నాయి. మెత్తని చిన్ననూగులో వాటి వీపుమీదనించి జారుతున్నాయి. "చూడు, చూడు" అంది తనచేతిని లాగుతో సుశీల.

అప్పుడే తెరుచుకుంటున్న ప్రతి పువ్వులోంచీ, చిన్న చిన్న కిన్నెరలు ఆశ్చర్యంగా, బైటికి వొచ్చి పువ్వురేకులమీద నుంచుని చూస్తున్నారు, పెద్దగా కళ్ళువిప్పి, మెరిసే రంగుల బట్టలు, నీలం, ఆకుపచ్చ, గులాబి, నారింజ, పసుపుపచ్చ, ఊదా, ఎన్నిరంగులు ఆ బట్టలు; బట్టల్లోంచే అంద మైనవొళ్ళు మెరుస్తోంది. ఒకర్నివొకరుదూరంనించిచూస్తో నవ్వుతున్నారు. చెట్టుతొర్రల్లోంచి ఏవేవో వాయిద్యాలతో బైలుదేరారు పెద్దపెద్ద మీసాల గడ్డాల నవ్వులెప్పించే మొహాల వాయిద్యంవాళ్లు. ఏదో ఎన్నడూవినని సంగీతం నృత్యం చేసుకుంటో, మిణుగురు గీతల మీద కొమ్మమీద నించి

జారుతో, ఒకరునొకరుకావిలించుకుంటో, వొదులుతో, బుజాలమీద చేతులు వేసుకుని వూగుతో పెద్ద కోలాహలం, ఆనందం, వడివడిగా రంగుల్లో రంగులు కలుస్తో విడిపడుతో.

"మనమూ వెడదామా, వాళ్ళల్లోకి?" అంది సుశీల.

సుశీల వంక చూశాడు. ఆమెకూడా కిన్నెరా? నవ్వుతోంది కళ్ళలోంచి.

"చూద్దాం వీంలోకం ఆది?"

"ఏ లోకం? మన లోకమే. అసలు మనలోకం ఇది. అక్క-డంతా ఆదో కల."

చంద్రుడు ఉదయిస్తున్నాడు. చెట్టులో కిన్నెరలందరూ ఎగిరిపోతున్నారు. "లాపోదాం." సునాయానంగా ఎగిరారు ఇద్దరూ. ఆ అడవిమీద నించి కిందరాత్రి. మృగాలు, పాములు, పిల్లులు, గోదురు కప్పలు, సివంగులు....చాలా కొద్దినిమషాల్లోనో, గంటల్లోనో—ఎగిరే గుర్రగూబల, గబ్బిలాల మధ్యనించి వెడుతున్నారు. రాత్రిలో ఒకరినొకరు పిలుచుకుంటో, గాలి మధ్యలోనే అల్లర్లు చేసుకుంటో, సరసాలాడుకుంటో, ఎంతోమంది ఒక్క- నిమషం మెరుస్తో మాయమౌతో....

సముద్రం. ఇసికమీద కొత్తప్రియుడి వేళ్ళమల్లే సందేహిస్తో పడుతోంది వెన్నెల, ఎదురుగా ఎర్రని చంద్రబింబపు రేఖ నేటి సీలంలోంచి లేచింది గంభీరంగా, గొప్ప అధికారంతో. ఒక కొన సముద్రంలో ఇంకో కొన ఆకాశంలో, ఇసికనిండా కిన్నెరకన్యలు, యువకులు, గంతులేస్తో, అల్లరిచేస్తో, దొల్లుతో, నవ్వుతో, దూకుతున్నారు అలలమీద. అలలతో సైకిలేచి, చేతులు చేతులు కలిపి, అద్దంమల్లే మెరిసే సీటిమీదనించి జారుతున్నారు. అలల అడుగునపడి లేచి, అలల నుడుగులో పైకి ఎగిరి, పడుతున్నారు. ఎంత ఆనందం? తానూ సుశీలా దూకారు సముద్రంలో, నీరు తడపదు. వుత్తకాంతిలో తేలుతున్నట్టుగా వుంది. అలల

మీద బంగారుచారల్లో కావిలించుకుని దొల్లారు తానూ సుశీలా. ఎంత అందంగా కనపడ్డా, ఏ కిన్నెరా, తన సుశీలను పోలిలేదు. ఎంత నవ్వు ఆమె కళ్ళల్లో! ఎంతకాలమైనా ఇట్లాగే ఆడుకోవొచ్చా! ఆకలీ రోగమూ వుండవా? తెల్లవారదా? ఇంక పగలూ, ధ్యాసలూ, పనులూ వుండవా?

చంద్రరేఖ పైకి లేచింది. కాంతి తెల్లనయ్యింది. ఎగిరిపోతున్నారు అందరూ.

"పోదామా, మనమూ? తెల్లారుతోంది" అంది సుశీల.

"తెల్లారుతోందా?" అని తను భయంగా.

"తెల్లారితేనేం?" అని ఆమె ధీరంగా.

అట్లా ఆ ప్రియులతో కలిసి పోతున్నారు. మధ్యలో ఆకాశంలో కొంగలబారులమల్లే, వెడుతో కొత్త గుంపులు, కొత్తసంగీతాలు, కంఠాలు, నవ్వులు, కొత్తరంగులు, అందాలు.

తానూ సుశీలా చాలాపైకి ఎగురుతున్నారు. చుట్టూ ఏవో కంఠాలూ, గానాలు.

తూర్పున ఎర్రనిచార, ఆ మెత్తని కాంతిని మెల్లిగా పడమట ఓ మబ్బు లాక్కుని ఆపింది. గుంపులు గుంపులుగా కూచుని ఒకరిమీద ఒక రానుకుని, ముద్దులుపెట్టుకుంటో, కళ్ళలోకి నవ్వుకుంటో కూచున్నారు. భూమిమీదికి కనపడేపేపకన్న ఆకాశంపేపన అమితమైన శుభ తేజస్సుతో మెరుస్తున్నాయి మబ్బులు. క్షణక్షణమూ కాంతులు మారుతో, ఆ కాంతిలో లేచి ఎగిరిపోతున్నారు ఎక్కడికో చాలామంది, సుశీలవేపూ అతనివేపూ చేతులుపూపుతో. చిన్న ఎండ వొచ్చింది. దూరంగా కొండచివరలా, తరువాత చెట్లమీదా, మైదానాల్లో నదులమీదాపడి ప్రకాశిస్తోంది తెల్లని ఎండ.

"మనమూ వెళ్ళిపోదాం రా" అంది సుశీల.

ఆమె బుజంచుట్టూ చెయ్యేసి వొచ్చేశాడు.

కళ్లు తెరిచేప్పటికి అడవిలో వందిరికింద పక్క-మీద ఆమె బుజం మట్టూ చెయ్యేసి కూచుని వున్నాడు. వాళ్ళ పాదాలముందు ఎండచార పడుతోంది. పిట్టలు ఆడుకుంటున్నాయి చెట్లల్లో. గోరింకలజత ఎదురుగా నేలమీద కూచుని చూస్తోంది. గోరింటపూల పరిమళం అల్లుకుంది అడివిలోంచి వాళ్ళచుట్టూ. కాని సుశీల ఆట్లా వుందేం? తన తల ఇంకా నీరసంగా బరువుగా వుంది కళ్లు తిరుగుతున్నాయి. రాత్రిలాగులేదు సుశీల. వుత్తమనిషి. నిద్రలేని కళ్ళతో, చెదిరిన జుట్టుతో, నలిగిన బీరెతో, ఆదుర్దాగా అతనివంక చూస్తోంది. మాట్లాడదా మనుకున్నాడు గాని నీరసం.

ఏదో ఇచ్చింది తాగడానికి, తరవాత మళ్ళీ నిద్రో మగతో. మళ్ళీ మెలకువ వొచ్చేటప్పటికి సూర్యుడు పందిరిపైకి వెళ్ళిపోయినాడు. చెట్లల్లోంచి వొచ్చే ఎండ ఆకుపచ్చగావుంది. ఆ వేడి రక్తంలోకివెళ్ళి ఓదారుస్తోంది. గాలిలో ఏవేవో నిర్మలమైన పరిమళాలు కొయ్యా, ఆకులూ నానిన వానన వాటితో కలిసి. కొత్త కొయ్యల తుమ్రత. చెట్టును కొడుతున్న చప్పుడు, మనుషులో పిట్టలో. తన పక్కన సుశీల కూచుని వుంది. ఆమె ప్రియుడు కనపడడేం? ప్రశ్నలువేసే వోపకలేదు. ఆమె నించి మాటలూ భరించలేడు.

దుర్గ ఏం చేస్తోవుంటుందో! తనకోసం పత్రికల్లో ప్రకటన వేయించదుకద! ఇంతదూరం వస్తాయా పత్రికలు! తనని, వెతికి పట్టుకుని తీసుకునిపోదుకద! తను వెళ్లనన్నా లాక్కు పోతారా? ఎంత పొరపాటు చేశాడు తను! సుశీల వెళ్ళిపోయింతరవాత వ్యపహారం మీద మద్రాసు వెళ్లాడు. తనని హోటలుకి వెతుక్కొనివచ్చి ఇంటికి తీసుకుపోయినాడు చెంచుకిష్టయ్య. తనకి భార్య లేదుకదా, తను ఆస్తినంతా ఏం చేసుకుంటాడు? బంధువులందరికీ, దూరంబంధువులకికూడా ఆతనిమీద చాలా ప్రేమకలిగింది. ఆ చెంచుకిష్టయ్యకి ఎన్నేళ్ళకీ ప్రాక్టీసు రాలేదు హైకోర్టులో. పైగా తాను ఆతన్ని వొకీలుగా పెట్టుకోలేదని కోపంగూడాను? తనకి మొహమాటం. ఎవరన్నా గట్టిగాపిలిస్తే

వెళ్ళకుండా వుండలేదు. కొందరికి చాతనౌను. కాని పైకి తాను తన మెత్తదనాన్ని కనపరచదు గావును. గట్టిగా డబ్బాయిమ్మంటే, ఇవ్వను పొమ్మనే శక్తిలేదని తన సంగతి ఎవరికీ తెలీదు. తానే గట్టివాడైతే సుశీల ఆటలు ఆ విధంగా సాగేవా? కాని గట్టివాళ్ల సంసారాలు మాత్రం ఏమాత్రం శోభిల్లుతున్నాయి? తన మెత్తదనం వల్లనే, సుశీల ఇప్పుడు తన పక్కన కూచునివుంది ఈ నిమిషం.

చెంచుకిష్టయ్య కూతురు దుర్గ, మరి మొదటినించీ ఎత్తువేశారేమో! తనని చాలా ఆదరంగా చూశారు, బి.ఏ. చదువుతున్న దుర్గ పుస్తకాల్ని నిర్లక్ష్యంచేసి తన సేవకి నిమగ్నురాలయింది. తనకి పాఠాలు చెప్ప మంది. ఆమెకోసం మరిచిపోయిన కెమిస్ట్రీనంతా తిరగవేసుకున్నాడు. ఆమెకి రాకనా? అదంతా ఒక స్క్రీంలాగు కనపడుతోంది ఇప్పుడు, మద్రాసులో తనపని తీరినా, సుశీలలేని ఇంటికి వెళ్ళడానికి బుద్ధిపుట్టకో. మరి దుర్గ స్నేహమో! తిరిగి వెళ్ళిపోలేదు ఇంటికి. సుశీలని చాలా త్వరలో మరిచిపోయినాడు. ఎంతసేపటికీ తనకి దుర్గకూతురే కనిపించింది. తనూ చిన్నవాజ్ఞేనని గుర్తే లేదు. సుశీలతో తాను పడ్డ బోభతో తనకి ఎన్నో ఏళ్లు వొచ్చినట్టు అనిపించింది గావును?

"ఎక్కడికీ వెళ్ళరేం?"

"ఎక్కడికి వెళ్ళను?"

"అదేమిటి? బీచి, పార్కు, ఒక ఎగ్జిబిషన్ కూడా వుంది. సినీమాలు.... "

"ఏమిటో పాతమద్రాసు. ఆవన్నీ మీకు, చిన్నవాళ్ళకి."

"మీరేం మహా పెద్దవారా?"

"నువ్వు వెళ్ళవేం?"

"వొంటరిగానా? నాన్న, అమ్మా రారు."

"మరి నీకు స్నేహితులు లేరా?"

"వున్నారుగాని, సరదా వుండదు. అదీగాక మీరున్నారు."

"నాకోసం వుంటున్నావా? బోనీ నన్నూ రమ్మంటావా?"
"నా బలవంతాన వొద్దు."

ఎప్పుడూ ఆడవాళ్ళతో తిరగలేదుఆతను. దుర్గ డ్రస్ చేసుకుని వొస్తే-ఈమెతో నేనా? అనిపించింది. చాలా అందం దుర్గ. కళ్ళు చెవులని అందుకోవాలని చూస్తాయి. విదానంగా వున్నా చూపులు ఏమిటో చెపుతున్నట్లు వుంటాయి. కొత్త యవ్వనం, శరీరకాంతిలో, పెదిమల మీది ఉత్సాహంలో, నడకలో.

తరవాత రోజూ పెడుతున్నారు. ఇతర్లకు కొనిపెట్టడంలో సరదా అప్పుడు తెలిసింది తనకి. కొననీదు. తన సంతోషం ఆమెకేం తెలుసు? తనకే ఓ కూతుయుండి, ఎదిగి చదువుకుంటో వుంటే. ఇట్లా మద్రాసు చూపించి ఎన్ని కొనిపెట్టేవాడో! సుశీలకా? సుశీలకి అందమైన వొస్తువుల మీద దృష్టి వీదీ? మళ్ళీ అందం తెలుసు. పంచమినాటి చంద్రుడు గోడమీద పడుతుంటే అట్లా చూస్తో నుంచునేది. చలికాలంలో సూర్యకాంత, ఇంటి ముందు తాడిచెట్టు చుట్టూ పూస్తే ఏదో ఆవేశంతో ఆ పూలని తాకుతో నుంచునేది, కాని తనకేం అళ్ళకర్లేదు. ఓ పువ్వునన్నా కోసేది కాదు.

నెలరోజులయింది. తను వెళ్ళిపోవాలన్నాడు ఇంటికి.

"వెళ్ళిపోతారా? ఎందుకు వెళ్ళడం?" అంది కళ్ళలో ప్రీళ్ళతో దుర్గ.

"వెళ్ళక ఎన్నా రా, మా హూరు.'
"ఇప్పుడే వొస్తా."
"చదువూ?"
"అవును. మీరు వెళ్ళిపోతే ఇంకేం తోచదు."
వుండాలనే అనిపించింది ఆమె విచారం చూడలేక.
ఈనాడు అదంతా నిజమా నటనా, అని సందేహం.

ఆ రాత్రి ఇంగ్లీషు సినీమాకి వెళ్ళారు. వాళ్ళిచ్చిన హెరాల్డు కాయితం తనపక్క-మీద పడేశిందిగావును?

పడుకోబోతున్నాడు. గదికిందనించి రేరాజి పరిమళం, లైటు ఆర్పితే మాధవంద్రుడు గదినిండా, పొగకన్నా దట్టంగా. ఇంట్లో ఇంకా మాట్టాడుతూనే వున్నారు పిల్లలూ, పెద్దలూ. దుర్గ పరిగెత్తుకుంటో వొచ్చింది.

"హెరాల్డు ఇక్కడ పడేశానా? తమ్ముడు చూస్తానంటున్నాడు." పక్కమీదనుంచి తీసుకుంది.

"ఇదేనా" అని చూడ్డానికి తన పక్కకి కిటికీ దగ్గరకి వొచ్చింది. చూసింది. తనూ చూశాడు.

స్పెన్సర్ ట్రేసీ లోరటాయంగ్‌ని కావలించుకుని ముద్దుపెట్టుకుంటున్నాడు హెరాల్డులో. చిన్నగా నవ్వి తనవంక చూసింది. ఏమయిందో ఆ నిమిషాన? ఏం కాలేదు. తనేం చెయ్యనేలేదు, కాని ఏదో జరిగింది. ఆమె కదలలేదు. కాయితం వంకనే చూస్తోంది. లోపల్నించి ఆమెలో నించి ఆమె రొమ్ము ఆపిన విశ్వాసంతో బరువెక్కింది వెన్నెల్లో. వూపిరి చాలాసేపు ఆపినట్టు ఒక్క- మాటుగా ఉక్కిరిబిక్కి రయ్యింది.

"ఏమిటి? ఏమిటి?"

ఆపుకోలేని దుఃఖం, మొహాన్ని తన భుజానికానించి, ఒకచేత్తో ఆమె ముఖాన్ని ఎత్తి, భుజంనించి రెండో చేత్తో కనీళ్ళు తుడిచాడు.

ఇంకా అర్థం కాలేదు. అట్లాంటివెన్నడూ ఎరగడు, సినీమాలో ఆ దేశంవాళ్ళు ఏం చేసినా, వాళ్ళగోల అది, తననేం కదిలించదు.

"ఏమిటీ? ఏమిటి?" అన్నాడు మళ్ళీ.

"ఇందాక....వాళ్ళు....ఇట్లానే...."

అని తనని ఆనుకుని ఏడ్చింది.

తనకీ, ఆమెకీ సరిపోయినంత విద్యుచ్ఛక్తి ఆమెలో ఆ రాత్రి, తన రక్తానికి వేడినిచ్చింది, ఆ వెన్నెలలో, నుశీలలో, నలిగిచచ్చిన తన యవ్వనం.

దగ్గిరికి లాక్కుంపే అందుకోనమే చూస్తున్నట్టు తనలోపలికి తన మీదికి జారిపోయింది. తన షర్టులోంచి ఆమె బ్లౌజులోంచి ఆమె ఉద్రేకం. తన మెడవెనక కలుసుకున్న ఆమె వేళ్ళ అలజడి. తనపేపు వెతుకుతున్న గుడ్డిగా వెతుకుతున్న ఆమె పెదిమలు.

ఇంక వొళ్ళు తెలీలేదు.

ఆమెని పట్టుకునే తలుపు దగ్గిరగా జరిగాడు.

ఒక చెయ్యి విడిపించుకుని తెరిచివున్న రెక్క మూస్తున్నాడు.

చప్పున తప్పించుకొని వెళ్ళిపోయింది. తన వెనక తలలోని మొల్లల పరిమళాల్ని వొదిలి. అప్పటికీ వెళ్ళి వుద్దేశ్యం రానేలేదు. తవకి, ఆ రాత్రంతా "న్యాయమా, నీతా?" అనే ఆఘోరించాడు తాను. ఇంక వెళ్ళితీరాలి. వెళ్ళిగాని పిల్లతో చాలా అధర్మం. దుర్గ అట్లా చేసిందని కోపంలేదు. తనమీద ఇష్టమూ అనుకోలేదు. నవ యవ్వనంలో వుంది. వెళ్ళికాలేదు. ఆ సినీమా చూసి కదిలిపోయింది ఆ వెన్నెలరాత్రి. వెళ్ళి చెయ్యకుండా పిల్లల్ని ఎదిగిస్తే ఇదే ఖర్మం. మర్నాడు తన దగ్గిరికి రాదను కున్నాడు. కానీ కాఫీ తీసుకుని వొచ్చి తలవొంచుకుని నుంచుంది.

"నువ్వూ తెచ్చుకోలేదేం?"

"తెచ్చుకోనా? మీకు కోపం వొచ్చిందనుకున్నాను. రాలేదా?" అని అతని తలని తాకి వెళ్ళిపోయింది ఒక్క గంతులో! ఎంత ఉత్సాహం ఆమెలో!

తన కాఫీ తెచ్చుకుంటో తలుపు దగ్గిరిగా వేసి వొచ్చింది. ఒక్క నిమిషం ఆమెని తన వొళ్లో కూచోపెట్టుకున్నాడు. ఇద్దరూ ఒక కప్పులోంచే తాగారు. తన వొళ్ళోకి దుర్గని తీసుకోనూలేదు. ఆమె తన వొళ్ళోకి రానూలేదు. ఆమె వొళ్ల తనకి తగిలిన చోటనల్లా ఏదో భూమికి సంబంధించని ఆనందానుభూతి కలిగింది. ఎందుకు అంత తొందరలో మాయం కావాలి ఆ అనుభవం! ఎట్లా మాయమవుతుంది? ఎందుకు? మనుష్యులకు అంతమాత్రమే కటాక్షించాడు గావును ఈశ్వరుడు.

"ఎవరన్నా వొస్తారేమో!"

"రారు."

"వొస్తే?"

"రానీండి. తప్పేముంది?"

ఆనాడు ఇదంతా ముందే అందరూ యోచించుకున్నదేమో నన్న అనుమానం రాలేదు. ఈనాడూ నమ్మలేదు. కాదు; నిజంగానే ప్రేమించింది తనని. మరి అట్లా మారిందేం? అంతే మనుషులు.

ఆమెకోసం తను చూడడం. నిమిషానికోసారి నవ్వుతో, దూకుతో వొచ్చి తన వెనక నించి మెడని కావిలించుకుని, తను తిరిగేలోపల పారిపోవడం.

మళ్ళీ రాత్రి ఆ సినీమాకే తీసికెళ్ళింది. వెనకగా కూచున్నారు. మళ్లీ ప్రేసీ ముద్దు పెట్టుకునే సమయాన తన దగ్గిరిగా ఆనుకుంది పక్క- కుర్చీ లోంచి....లోరెటాని ముద్దు పెట్టుకోడం తను చూడనేలేదు.

వారం రోజులయింది. తప్పు. తప్పు తాను వెళ్ళిపోవాలి అనుకుంటోనే వున్నాడు. కాని ఆమెతో చెపితే. ఆమె పెదిమలమీది దైన్యం చూడలేడు. ఆరాత్రి—అప్పుడే కృష్ణపక్షం తొమ్మిదింటికి పున్నాగచెట్ల వెనకవించి లేచే పసుపుపచ్చ చంద్రబింబాన్ని చూస్తో, కాళిదాసు శ్లోకం చదువుకుంటున్నాడు.

తన లోపలిబాధ ఎక్కువగా వుంది. ఆడవాళ్ళు సహించగలరేమో! పోనీ కన్యలకి ఇబ్బంది లేదేమో! దాహంకొన్నవాడికి ఒక్కొక్క చుక్క- నీటితో పెదవుల్ని తడుపుతున్నట్లుగా వుంది తన బతుకు.

ఎప్పుడు వొచ్చి నుంచుందో చప్పుడుగాకుండా తన వెనక. నిట్టూర్పుతో అతను వెనక్కి తిరిగేప్పటికి ఆమె రొమ్ము అతని చేతికి రాచుకుంది. చేతిని అట్లానే వుంచి ఆమెవంక తిరిగాడు. ఆమె వొం

బోంచి బైలుదేరిన గగుర్పు ఆమె స్తనం చివరినించి తన గుండెలోకి పాకి చింది. చేత్తో వెతికాడు.

ఆమె తప్పించుకుంది. తలుపు దగ్గిర ఆమెని పట్టుకుని వెనక్కి-లాగాడు.

"ఇప్పుడు కాదు,"

"వీల్లేదు."

"నా మాట నమ్ము. ఇప్పుడుకాదు."

ఆని వెళ్ళిపోయింది. వెనక్కి- తిరిగి దయగా నవ్వి.

నిరాశ పొందిన నరాలతో, తోచక ఆటూ ఇటూ కొట్టుకుని నిద్ర పోయినాడు. కాని ఎంత మధురమైన కాలం! అట్లాంటి బాధైన దొరకదు ఎంత కొట్టుకున్నా. ఆ అదృష్టం తొలిగిపోయింతరవాత.

నిద్రలో పెదిమలమీద ముద్దులు. తన మీద ఆనుకున్న బరువు. వెన్నెట్లో తెల్లనివీరె. నార్సినస్ పరిమళం మెడకిందనించి. మెల్లి గా తాను ఆమె పొట్టమీదనించి వేళ్ళని....

తలుచుకుని ఈనాడు ఏమైనాదో, సుశీల "వీమిటి? ఏమిటి?" అంటోంది ఆదుర్దాగా! మళ్ళీ నిద్ర. చల్లగాలిలో, చెట్లనీడల్లో, రంపపు కోత రాగంలో—నిద్ర.

జబ్బుపడి లేచింతరవాత ఎంత అందంగా వుంటుంది లోకం. దేహమో, మనసో, తన పాతపొరల్ని, విషాల్ని, మామూలుతనాల్ని వొది లించుకుని కొత్తగా సహజంగా అనుభవిస్తుంది గావును! మనుషులమీద ఎంత ప్రేమ—బతికివున్నానని ఎంత సంతుష్టి!

ఆ జబ్బుతో చచ్చిపోయి, ఈ దేహభారంనించే బైటపడితే, ఇంకా కొన్నివేల రెట్ల అందంతోనో కనపడకూడదా ఈ పాత లోకం! తన కల జ్ఞాపకం వొచ్చింది! చాలా నిజంగా కనపడ్డదీ కల, సుశీలకి, తెలుసునా?

మాట్లాడటోయినా, రెండురోజులు మాట్లాడనీలేదు సుశీల. రాత్రంతా తన వొళ్ళు పరుతో తన నిద్రని చూస్తో కూచుంది. ఆమె అనిపించింది అతనికి—కూచుంటుందని తెలుసు. పూర్వమూ అంతే, అట్లాంటి సేవ ఆమెలో, తను తన్నినప్పుడు, వెక్కిళ్ళు విరక్కొట్టినప్పుడుకూడా, తనకేం బాధ కలిగినా, పొక్కు-ంటో వొచ్చేది పక్క-దగ్గిరికి.

"ఎందుకు వొచ్చారు?" అంది మధ్యాన్నం. అదే మొదటి ప్రశ్న. ఎదురుగా రెండు కొయ్యరంగు చారల పిట్టలు కూచున్నాయి వాళ్ళవంక చూస్తో. చెట్లనీడలో హాయిగా! విశ్రాంతిగా? ఎండ కింద మెరుస్తో చెట్ల ఆకుల్లో చీకటి గుబుర్లు గాలికి వూగుతో.

"ఇబ్బందా?" అన్నాడు తను.

"ఏం ఇబ్బంది"

"అతను?"

"అతనా? ఏంలేదు."

"వుండనా!"

"తప్పకుండా."

ఊరుకుంది అటు తరువాత. మళ్ళీ అడుగుతుంది "ఎందుకు వొచ్చా" రని. ఎందుకు వొచ్చాడు? ఏం చెపుతాడు? చెప్పడానికేం వుంది? తన యాతన నిజంగా వుందా? ఇప్పుడు ఆలోచిస్తే ఊహించుకున్నానేమో అని అనుమానంగా వుంది. ఏం చేసింది దుర్గ? ఎందుకంత దుర్భరమయింది బతుకు? పెద్ద తప్పు తను సుశీలని మరిచి పోలేక పోవడమే. ఎందుకు మరిచి పోలేక పోయినాడు? అందంలో, యవ్వనంలో, విద్యలో, జ్ఞానంలో, ధనంలో అన్నివిధాలా అధికురాలు దుర్గ సుశీలకన్న.

సుశీల తనవంక చూస్తోంది. కళ్ళు మూసుకుని నిద్ర నటించి. యీ చిక్కు- విడతీసుకోవాలి, లేకపోతే ఏం జవాబు చెపుతాడు సుశీలకి,

సుశీల అట్లా కదలకండా అడివికేసి చూస్తో కూచుంది. సుశీల ఎప్పుడూ అంతే వూరికే కిటికిలోంచో, నేలకేసో, చూస్తోనో, ఏమీ చూడకుండానో అట్లా కూచునేది. దుర్గ ఎంత భేదం? ఏదో ఒకటి చెయ్యకుండా మాట్లాడ కుండా, తిట్టకుండా వుండలేదు. సుశీల అంతే. ఏదన్నా అవసరం కలిగితే తప్ప కదలదు. మాట్లాడదు. ఏ ప్రియుడికోసమో కలకంటోంది అనుకుని ద్వేషసదేవాడతను.

ఏమిటి దుర్గలో పడని సంగతి తనకి? ఆమె గర్వం, మళ్ళీ తన మీద కాదు గర్వం, కాని ఆమెలోనే గర్వం. ఎవరిమీదా కాదు. మళ్ళీ మర్యాద, వినయం అన్నీ వున్నాయి. కానీ గర్వం, గడ్డకట్టిన గర్వం— తనని దేనికీ ఇచ్చుకోలేని గర్వం. మనసు లోపలి కారణంలేని గర్వం. గొప్పే అది, కాని సరిపడలేదు, తనకి.

ఎందుకాగర్వం అనియోచిస్తే ఆమె పాతివ్రత్యంవల్ల ననిపించింది. పూర్వం పతివ్రతలు సమస్తమూ లోపల్నించి అర్పించేసుకునేవాళ్ళు తమకీ వేరే వ్యక్తిత్వంలేకండా, వాళ్ళకి తాము పతివ్రతలమని తెలీనేతెలీదేమో; నాటకాల్లో పద్యాలలో "నేనే పతివ్రతనైతే" అని పాడిస్తారుగాని! తాను ఓ పాతివ్రత్యం చేస్తున్నానని చేస్తే ఏ మాత్రం చెయ్యగలదు! ధర్మపరుణ్ణి అనుకుంటో, జాలిలేకండా చేసే దానాలమల్లేనా వుంటుంది ఆ పాతివ్రత్యం. ఏమైనా ఈనాడు మాత్రం, పాతివ్రత్యం, స్త్రీలలో ఒక గర్వకారణ మయింది; దుర్గణమైంది. అపురూపం కాపడంవల్లనేమో, సుశీల నిరంతర వ్యభిచార గుణందని తెలిసికూడా తానింకా ఆ సుశీలనితలుచుకోడం భరించి వుండదు. ఆదే తనమీద కోపం, కాని తనకెందుకులేచిపోయిన ఈ సుశీల మీద? లేచిపోయిందా? లేచిపోలేదు. తను వెళ్ళకొట్టిందాకా వెళ్ళనేలేదు. తను ఎంత హింసించినా? అప్పుడు కూడా ఏడ్చింది తానేమైపోతాడోనని. మరి సుశీలమీద ఎందుకు తనకంత జ్ఞాపకం! ఏమో; ఆదే తెములు కోవాలి ఇప్పుడు. కాని దుర్గ గర్వం తన నెందుకు బాధించింది? ఆ ఇచ్చు కోలేనితనాన్ని భరించలేడేమో మరుషుడు. అంతే ఆ మొదటిరోజుల్లోనే.

తన భార్యకాగానే, అధికారాన్ని పూనింది. తనమీద ఇష్టం నిజమే. ప్రేమ కూడాను. కాని అధికారిణి తాను. తన సౌకర్యాలన్నీ చాలా జాగ్రత్తగా చూసింది. కాని నౌకర్ల చేత చేయించేది. తాను చెయ్యవలసిన అవసరం లేదంది. నిజమైన ప్రేమవుంటే నౌకర్ల చేత చేయిస్తుందా? మరి నౌక ర్లెందుకు? అది—ఎప్పుడూ పని ఆమెకి, మీటింగులు, ప్రయాణాలు, టీపార్టీలు, తను పుత్తళ్ళ. అందువల్లనే భరించలేకపోయినాడు, పదేపదే సుశీలని తలుచుకున్నాడు. సుశీల మల్లే ఎన్నడూ పేడవలేదు దుర్గ. ఎంత కోపంలోనూ, బాధలోనూ, తనే దిక్కవలేదు ఆమెకి. ఆమె గర్వం, ఆమె కన్న ఆమెకి ఎక్కువ దిక్కు ఎవరూకాదు. ఎన్నాళ్ళయినా అంత అందంగానే వుంది. కాని ఆ మొదటిరోజుల విద్యుల్లత లలే లేవు. ఆమెని ఎంతదగ్గిరిగా పట్టుకున్నా, ఆతనికి ఏ సుఖమూ కలగదు. తమని ఇచ్చు కునే గుణంలేనివాళ్ళనించి పొందే అసంతృప్తే అది. పురుషుడి సౌఖ్యం కన్న, తమ సౌఖ్యంకన్న, మోహంకన్న, కలయికకన్న, తామ అధికుల మనే గర్వం రాయి గట్టిస్తుంది స్త్రీని. ఈనాడైనా, ఇంత చవకైనా సుశీల సామీప్యమే ఉజ్వలం. ఎన్నడూ తనకి తాను జ్ఞాపకం ఉండదు, సుశీలకి. పురుషుడికి ఏవో వరాన్నో, అనుగ్రహాన్నో, ఇస్తున్నామన్న ధ్యాసేలేదు. తానిచ్చిందానికన్న. ఇతరులే తనకిచ్చారనే కృతజ్ఞత.

మర్నాడు పొద్దున్నే ఆతను వొచ్చి కూచున్నాడు, కలపవర్తకం ఆతనికి.

"ఇక్క-డే వుండండి, ఏమనుకోకండి. ఎంతకాలమైనా వుండండి" అన్నాడు సుశీల ప్రియుడు. హృదయ పూర్వకంగానే అన్నట్టు వినపడ్డాయి మాటలు. ఆతనెందుకు తనని అంగీకరించాలి, ఆదరించాలి. అంతా సుశీల ప్రజ్ఞ, ఆమె హృదయ విశాలత్వం, ఏమిటో దుర్గ పూర్తిగా మనిషిగా వుండదు. చాలామంది ఆడవాళ్ళమల్లెనే, మోహంలో ఐనా, దుర్గ కరీరానికి ఇష్టమే. కాని మనసులో సంకుచితత్వం, గర్వం, పేదతనం వుంది. తననించేకాదు. ఆ మనిషే అంత, నాలుగు రోజులయిం తరువాత సుశీల కొత్తగా కనపడ్డది ఓ ఉదయం, ఏమిటా అని చూస్తే చెవులకి

కమ్మలు తీసేసింది. తన ఇంటినించి వొచ్చేప్పుడు తనిచ్చిన సొమ్ములన్నీ జాగ్రత్తగా తనకి వొప్పచెప్పేసి వొచ్చింది. తనకి వీడుపు వొచ్చి తీపికెళ్ళమనీ, ఇంకా డబ్బుకూడా ఇస్తాననీ అనాలనిపించింది! వెళ్ళ మనగానే వెళ్ళిపోతోందని కోపమూవుంది. ఇక్కడ వొంటిమీద ఏమీ వొస్తువులులేవు. అడివి అని భయమేమో? కాదు. అసలు ఆట్టే సమృద్ధిగా లేవు వీపీ. డబ్బుకి తంటాలే గావును. మర్నాడు బిస్కట్లూ, ఓవల్టిన్, బ్రివిల్, డబ్బాలపళ్ళూ అన్నీ తెచ్చారు ఎవరో!

"ఎందుకివన్నీ?"

"మీ కోసమే!"

"నా కెందుకు?"

"మీకు బలంపట్టడంలేదు."

"చాలా ఖర్చయివుంటుంది."

"ఫరవాలేదు."

ఆ మాటలో ఎక్కువ ధైర్యంలేదు. చప్పన అనిపించింది. ఆ కమ్మలకీ, యీ సామానులకీ సంబంధమవుందా అని సుశీలకి సగలంటే చాలా ఇష్టం.

"నీ కమ్మలు కనబడవేం?"

"తీసేశాను."

"ఏమీ?"

"బాగుచేయిద్దామని."

"నిజం చెప్పు."

తల వొంచుకుంది.

"మాట్లాడవా?"

"ఏంలేదు. ఈ వీడు ఈ వ ర్తకం ఆట్టే లాభంగాలేదు."

మాట్లాడకుండా తను తెచ్చుకున్న మూడువేలు జేబులోంచి తీసి ఇచ్చేశాడు. తీసుకోలేదు. తీసుకోకపోతే వెంటనే వెళ్ళిపోతానన్నాడు.

ఎదురుగా చిలకలగుంపు ఎగురుతోంది, ఆ ఉదయం. రెండు జింకలు తొంగిచూస్తున్నాయి దూరంగా. వాటి మధ్యలమధ్య ఎండచారలు పడుతో.

వారం గడిచింది. కోడిగుడ్లతో, సూపులతో ఆతనికి తొరతొరగా బలంపడుతోంది. ఆ సైఫాయిడ్‌లో బతికాడతను. ఆ జరంలో తనవేపు రాక నౌకర్ల చేత చేయించినందుకేగా తనకి ఆ చివరికోపం వచ్చి, బయలు దేరి ఇక్కడికి ప్రయాణమయింది తను!

మెల్లి గా అడివిలోకి కొంచెందూరం ఆటూ ఇటూ షికారుకూడా పోతున్నాడు. వాళ్ళపాక, పనివాళ్ల గుడిశలే ఆ అడివికి ఇళ్ళు. చెట్లు చాలా కొత్తెయ్యడంవల్ల విశాలంగా వుంది. ఒకరోజు సుశీలకూడా వొచ్చింది అతనితో. కొంతదూరం వెళ్ళి నడవలేక వెనక్కి తిరిగాడు. కళ్ళుచూపు అందనంత ఎత్తు చెట్లలో పడమటిఎండ పసుపుగా ఎర్రగా, చెట్టునించి చెట్టుకి కాంతి వరదలతో పూర్చేస్తోంది. ఏదో ఓ మూలనించి ఇదివరకు వినని పక్షి ఆరుస్తోంది మధురంగా. వాళ్ళిద్దర్నీ పైనించి వెయ్యికళ్ళు, పక్కనించి ఏవో మృగాలు కనిపెడుతున్నట్లు వుంది. ఉడతలు, పక్షులు, కోతులు, "ఇట్లాపోదాం" అని పక్కగా వెళ్ళారు కొంతదూరం. అక్కడ నగం ఎండిన ఏరు, రెండుప్రక్కలా కస్తూరి తుమ్మచెట్లు, ఆ పచ్చనిపూల పరిమళం భరించడం కష్టంగా వుంది. అక్కడక్కడ ఏటిమీద కొమ్మలు కలుపుతున్నాయి చెట్లు; తేటనీరు, పక్కన మనిషి తొక్కని ఇసిక పరుపు. నీడలో కూచున్నారు అలిసి. వెల్లికిత్తలా పడుకున్నాడు అతను. కొమ్మల్లోంచి ఆకాశం చూస్తో, ఇంతకన్న ఏ శాంతి కావాలి మానవుడికి?

"ఎంత చిక్కిపోయినారో?" అంది మెడదగ్గర బైటపడ్డ వెమికల్ని

"దుర్గ మంచి అమ్మాయేనా?"

"ఊ."

"నాకుమల్లే కష్టపెట్టలేదు కద మిమ్మల్ని?"

"లేదు."

"మరి ఎందుకు వొచ్చేశారు?"

"నిన్ను మరిచిపోలేక."

"పొండి. అబద్ధం. ఏదో కారణం వుంది."

"ఆ కారణమంతా నిన్ను మరిచిపోలేక పోవడం వల్లనే.'

"మరిచిపోలేక ఏం లాభం?"

"అంతే."

ఆమె కంఠంలో కొంత భయంకూడా వుంది, ఆమెని మళ్ళీరమ్మని పిలుస్తాడనా?

ఉడతలు పరుగెత్తుతున్నాయి. ఎర్రటోపీల పిట్టలు నీళ్ళ కోసం వొచ్చాయి. దూరంగా కొంగ ధ్యానం చేస్తోంది.

ఆమె చేతిని తన అరిచేతులో పట్టుకుని ఆకాశంవంక చూసి ఆలోచిస్తున్నాడు. ఆమె కూడా మోచేతిమీద ఆనుకుని వొరిగి అతని కేసి చూస్తోంది. తన మొహాన్ని తిప్పి ఆమె కేసి చూశాడు.

"అంత జబ్బుతో బైలుదేరారు. చచ్చిపోదురు."

ఆమె కళ్ళలో తడి. గాలికి ఆమె జుట్టు అతని బుజంమీద ఎగురుతోంది.

"నాతో ఇట్లా వొస్తే ఏమీ అనడా?"

"ఏమో! నాకేం తెలుసు?"

"అంటే?"

"అనసీండి."

ఆవును అంతే సుశీల. కొడతారు అంటే కొట్టనీండి అంటుంది. తనదగ్గిర ఉన్నప్పుడు తక్కిన వాళ్ళతో అట్లానే అని వుంటుంది. తను చాలా కఠినంగా కొట్టేవాడు. భరించలేక అవతల మనిషితో "కొట్టాడు" అనివుంటుంది. కొడతాడు అని వాళ్ళు జాలిపడితే, "కొడితేనేం, నీ కొగిలి కన్నా?" అని వుంటుంది. ఏమయ్యేవాళ్ళో ఆ మొగవాళ్ల ఆ మాటకి! ఇంక ఆమె రుణాన్ని ఎట్లా తీర్చుకోగలమా అన్నట్టు అయివుంటారు. ఆ మాటలు మాటలేకాదు. నిజం. ఆమెని కొట్టవలసి వచ్చే గతి తనకి పట్టడం, ఎంత కొట్టినా లాభంలేకపోవడం, ఆ రోజుల తన వేదన, ఆమెని తాను విడవలేనితనం జ్ఞాపకం వొచ్చి ఆమెవంక చూసేప్పటికి ఆమె తన కన్నీళ్ళని తుడుస్తోంది.

"ఏమిటి?"

"జ్ఞాపకాలు."

"నేనా?"

"నీ కోపమైన నా బాధ!"

ఆమె ఏడుపు ఆపుకోలేకపోయింది.

"ఛండాలురాల్ని, మిమ్మల్ని కాల్చేశాను," అని గుక్కలు మింగ లేక వీడ్చేసింది.

అతని చెయ్యి ఆమె మెడమట్టూ! ఆమె తల అతని రొమ్ముమీద.

ఆమె జుట్టులో ఎండపడి అతని కళ్ళల్లోకి. మెల్లిగా ఆమెని పైకి తీసుకుంటున్నాడు. తన చేతులో ఇరిగిపోతున్నట్టు, వశ్యమయ్యే ఆమె నంతా. అతని అభిలాషని గ్రహించింది.

"వొద్దు."

చివుక్కుమంది అతని అహంభావం. కావలసిరావడం. కాచి ఆ చిన్న ఇబ్బందిని కూడా గ్రహించింది ఆమె.

"ఇంకా మీకు బలం పట్టలేదు."

అదే సుశీల. ఎప్పుడూ తను ఇష్టపడ్డవాళ్ళకోసమే, వాళ్ళ సంగతే, తను అని ఎక్కడా లేదు ఆమెకి.

వాళ్ళు బైలుదేరేప్పటికి చెట్లని వొదిలి పచ్చికనించి బారల బారలుగా కలవు తీసుకుంటున్నాడు సూర్యుడు. ఉడతలూ, పిట్టలూ వెళ్ళి పోతున్నాయి ఇళ్ళకి.

రాత్రి వొంటరిగా నక్షత్రాలవంక చూస్తో కొంచెం బాధపడ్డాడు ఆమె ఆ నిమషాన ఆ ప్రియుడి చేతుల్లో పడుకుని వుంటుందని. ఆ నిమషాన ఆమెని అతనేం చేస్తోవుంటాడోనని తలుచుకుని. సాయింత్రం అప్పటి తను జ్ఞాపకం వొస్తాడా ఆమెకి! కాని ఇప్పుడు ఎక్కువ బాధ రాలేదు. ఆమె అతనిదీ, అతని భార్య, తనకి ఎరువు. తను తీసుకుంటున్నాడు ఆమెని. అనుకునేటప్పటికి కొంతి వొచ్చింది.

అన్ని చిత్రాలు మానవ హృదయంలో....ఆ నక్షత్రాల కన్న లోతు రహస్యాలు.

దుర్గని, తన ఆస్తిని, పూరిని, మిత్రుల్ని, వ్యాపారాన్ని అన్నిటినీ వొదిలిరావడం తాను; ఎట్లా వొచ్చాడు? తనకి తెలీకుండానే సుశీలపైన తనకెంత విశ్వాసమో, పరస్పరం అంత గాయాలు చేసుకున్న సుశీలమీద! ఎవరన్నా తెలిస్తే నవ్వరా! తనకి మతీ, నీతీ, వుండనుకుంటారా ? ముందు సంగతి? ఏమో! సుశీల ఎన్నడూ తనని అన్యాయం చెయ్యదు. వొంటరినీ కాని అంతటితో ఆగదు, ఎట్లానూ తప్పదు సుశీలని తాను తీసుకోడం. తెలిసి అతను ఆమెని తంతాడా? మళ్ళీ ఆమెకి మొదలా యాతన! వీల్లేదు. తను వెళ్ళిపోవడమే మంచిది. తనతో వొచ్చేస్తుందా పోనీ! ఏమో? వొచ్చి మళ్ళీ ప్రారంభిస్తుంది. తను సహించగలడా? మళ్ళీ తంతాడు. ఎందుకు వొచ్చినట్టు తను, సుశీలని సుఖంగా బతకనీక!

మొదటిసారి సుశీల తననించి వ్యభిచరించడం జ్ఞాపకం వొచ్చింది.

పుకార్లు విన్నాడు. ఆకాశరామన్న ఉత్తరాలూ వొచ్చాయి. కాని నమ్మలేదు తను.

ఓ వెన్నెలరాత్రి కళ్ళతో చూశాడు. వెర్రెక్కిపోయిందీ. ఆమె తిరిగి రావడంకోసం చూస్తున్నాడు.

"ఎక్కడికి వెళ్ళావు?"

"తోటలోకి. నిద్రరాక."

"నిజం చెప్పు."

అంతే తెలిసింది గావును ఆమెని తను చూసినట్టు. అంతే. ఒక్కమాటలేదు. కొట్టాడు. చచ్చేట్టు కొట్టాడు, మాట్టాడదు. పొమ్మన్నాడు. ఆ నిమిషాన పొమ్మన్నాడు. పోలేదు. మంచం పక్కన కింద కూచుని అతని కాళ్ళు పట్టుకుని ఏడుస్తోంది. తన్నాడు. ఎక్కడ తగిలిందో, పడిపోయింది. లేవతీశాడు. పెడ పట్టుకు వేళ్ళాడింది. పైగా "పాపం—పాపం! పిచ్చి నాయనకి చాలా కోపం తెప్పించాను."

ఆ మాటలతో తనకి ఎంత వొళ్ళుమండిందో, ఏడుపు వొచ్చింది రోషంతో, తనని తలుచుకుని తనమీద, బాధమీద జాలివల్ల.

"ఏడవకు, ఏడవకు" అని తన తలని, తల్లిలాగు రొమ్ముకి అద్దుకుంది, అంతే. దాంతో అతనికి వొళ్ళు తెలీలేదు. ఆ రాత్రి మళ్ళీ మొదటిరాత్రికన్నా ఎక్కువ మాధుర్యాన్ని సుఖాన్ననుభవించాడు. తన కసీ, క్రోధం, బాధ అన్నీ ఏదో వింత ఆకర్షణగా మారిపొయినాయి. తనూ చాలా బలాఢ్యుడు—తలచుకుంటే ఇప్పుడు నవ్వు. మొదట తను, తరువాత అతనెవరో, మళ్ళీ తను — ఆ రాత్రే. తనదీ. తనదీ! తనది కాకండా ఎట్లా పోతుంది! రానీ వాణ్ణి. కాచలా కాళాడు ప్రతిరాత్రీ. రాలేదు వాడు. సమయం చూసి పెముకలు విరిగేట్టు తన్నించాడు వాణ్ణి వాడి పొలంలోనే. అప్పటికి శాంతించింది అతని కోపం.

కాని మళ్ళీ అర్నెల్లకే, తన కన్ను మరుగుకాగానే. ఇంకోడితో మళ్ళీ ప్రారంభం.

పుకార్లు, అప్రతిష్ట, సిగ్గు, తలెత్తుకోలేకపోవడం, వాతలు పెట్టాడు ఓ రాత్రి, మాట్లాడదు. అతని చెయ్యి కాలిందని విసిరింది రాత్రంతా మందుపూసి, ఎట్లా వొదలడం?

తనూ బలాఢ్యుడే. ఎందుకా గుణం!

బతిమాలి అడిగాడు. పొమ్మన్నాడు. పోదు.

ఆమెని తాకను పొమ్మన్నాడు. సరేనంది.

ఎందుకో ఆగుణం చెప్పమని బతిమాలాడు. చెప్పదు. తెలీదు గావును ఆమెకే.

ఆమెనించే ఆరాలుతీశాడు. సంగతులు, కార్యం కాకముందునుంచీ అంతేట ఆమనిషి, తరవాత ఇంకోరు.

ఎందర్ని తన్నిస్తాడు? చివరికి విధిలేక గెంటాడు ఇంటోంచి, పోకపోతే జుట్టుపట్టి ఓరాత్రి బైటికి ఈడ్చి తలుపువేశాడు. మనసు రాయి చేసుకుని వూరుకున్నాడు. ఏమయిందో తెలీదు. తరువాత ఈ ఉత్తరం వొచ్చిందాకా ఈ ఆడివినించి. ఆసలు తానెప్పుడూ సుశీలనే వాంఛిస్తున్నా డేమో ననిపించింది. గతిలేక సుశీలను వెళ్ళగొట్టాడు గాని, సుశీల వెళ్ళిం తరువాత జీవితం అయోమయమైపోయింది. ఏ వస్తువ ఎక్కడవుందో తెలీదు. తనకి భోజనానికి ఏమి ఇష్టమో మరిచిపోయినాడు. బట్టలు ఎన్ని తగాదాల్లోకూడా, తను ఎంత తన్నినప్పుడూ, ప్రియుడికోసం ఆమె తపిస్తున్నప్పుడుకూడా, తన సేవలో ఒక్కలోపం కలగనీలేదు. అందుకే ఏంతోచక వెళ్ళిపోయినాడు తను మద్రాసు.

దుర్గకి నౌకర్లు వుత్తచాకిరీచేసే మనుషులు, మొహం చిట్లించుకొని మాట్లాడదు వాళ్ళతో, ఆమె వికాసమల్లా ఇరుగు పొరుగు ధనవంతులు వొచ్చినప్పుడే. బట్టతో, మాటతో విలవ కడుతుంది మనుషుల్ని. తనని తాను వొదులుకొని, మరిచిపోయి ప్రవర్తించదు ఏ నిమిషంకూడా, తన దేహాన్నికూడా చీదెని ఎరువిచ్చినట్టే ఇస్తుంది.

ఈ ఆడివిలో ఈ కూలీలందరికీ మిత్రురాలు సుశీల. కూలీల ఆడవాళ్ళ గుడిసెలముందు కూచుని, వాళ్ళకూరలూ, బాధలూ, పిల్లలూ, అన్నీ తనే పంచుకుంటుంది. కలపరంపం చేస్తోవుంటే అక్కడ కూచుని పలకరిస్తుంది కూలీల్ని. నవ్విస్తుంది. మనిషినించి మనిషికి ఆప్యాయంగా ప్రవహించే సుహృద్భావంగావును అది. ఆ భావం ఎక్కువై ప్రియుల తాపం భరించలేక పోయిందేమోనని ఆమెకి Excuses ఎక్కువసెస్ వెతికాడు.

చాలా శాంతంగా హాయిగా గడిచిపోతోంది కాలం. ఆమె ప్రియుడు వర్తకానికి చాలా రోజులు వెళ్ళిపోతోవుంటాడు. ఓ రోజు వొచ్చి ఆడిగాడు. తను ఇచ్చిన మూడువేలలోంచీ వోవెయ్యి అప్పుగా వర్తకంలో ఉపయోగించ వొచ్చునా అని. మూడువేలూ తీసుకోమన్నాడు. కాలం: నున్నని నెమ్మదైన జలధారమల్లే మెరుస్తో వెడుతోంది. లెక్కలు చూసుకోడానికి ఏమీలేదు. క్రమంగా చలి తగ్గడం, కొత్తరకాల పిట్టలు రావడం, కొత్త రంగులతో, కొత్త ఈలలతో. కొన్ని మృగాలు ఎక్కువగా తొంగి చూడడం, చెట్ల ఆకులు ఎరుపుగా మారడం. ప్రతిసాయంత్రం ఉదయం అట్లా తిరిగివస్తాడు. సుశీలకి పని ఎక్కువగావుంది. తనతో రావటం లేదు. ఒక్కొక్కప్పుడు ఆ ఏటివొడ్డున ఇసికలో కూచుంటాడు. సుశీల తనతో అంతకాలం వుండకపోయినా, అంతసేపూ ఆమె చూపులు తన వెంట ఉన్నట్టే వుంటాయి. ఆమె హస్తాలు తనని సద్దుతో తనని కావిలించుకునే వుంటాయి.

ఒక మధ్యాన్నం యేటివొడ్డున అదే స్థలంలో కూచున్నాడు. వరసగా చాలా కొంగలు చేరాయి. ఆ తేటనీటిలో ఆడుకునే చిన్నచాపల్ని మింగేస్తున్నాయంటే దిగులేస్తుంది. పెద్ద ముక్కుల నీలంపక్షులు నీటిమీద బాణాలవలె దూసుకుంటో. పొదల్లో గుంపులు గుంపులు పూరపిచ్చికలు. తటాలున పరిగెత్తే కుందేళ్ళు. తొంగిచూసే దుప్పులు, నీళ్ళమీద ఎగిరి ఎగిరి పడే ఎండ. గాలికి నీళ్ళు కదిలినప్పుడల్లా, మెరుపుమార్పులు, ఏమిటో ఇదంతా ఈ ఆట, ఈ అందం ? ఎవరికోసమో ! ఎందుకోసమో ! అని ప్రశ్నలు అర్థాలు యోచించవలసిన అవసరం లేకండా ఆ గాలి

మళ్లేనే మనసుమీదనించి చిన్నస్పర్శతో తేలిపోయే ఆలోచనలతో నిద్ర పోయినాడు. ఎండలో ముక్కులు మెరిపే కొంగలకేసి చూస్తో.

కళ్లు తెరిచేటప్పటికి ఎండలేదు. మృదువైన గాలి తన తెల్లని జుట్టుని, ఇదేమిటి ఇక్కడ? అన్నట్లు కదిలించి చూస్తోంది. సాయంత్రపు మెత్తని వెన్నవంటి కాంతి. తన పక్కన సుశీల తనకి తగులుతో పడుకుంది. నిద్రపోతో, చాలాసేపు చూశాడు. నవ్వే శాంతమైన ఆమె కను రెప్పల్ని, ఏం భయం, ఏం అశాంతి, ఆమెకి? ఏం లేదు. హాయి. తిట్లూ, దెబ్బలూ, వీదరికం, వేటిని చూసినా భయంలేని, వాటినే జీవితంతో మామూలు భాగంగా తీసుకునే ఆమెకి ఏం భయం? తను, తన అహం, తనబాధ, తన ఆత్మకి గాయం, తన గౌరవం, అనుకునే వాళ్ళకే భయాలూ బాధలూ.

ఆమె తనదీ, తనది కాదు— ఎట్లా చూసుకుంటే అట్లానే. ఆమె లోంచి ఏ బిగించే బలాలూ రావు. వేరు పరిచే తడికలూ వుండవు.

మెల్లిగా పక్కకి తిరిగి ఆమె చుట్టూ చెయ్యి వేశాడు.

నిద్రలోనే చిరునవ్వు. ఎవరనుకుందో? ఎవరనుకుంటేనేం ? తను అని తెలిసినప్పుడు వేరుతనం రాదు. ఆ కళ్ళలోకి. ఆ చల్లని గాలి ఆమె కుచ్చెళ్ళతో ఆడుకుంటోంది. మెల్లిగా, మెల్లి గా, ఆమెమీద తన అపారమైన ప్రేమని ఆపుకోలేక తన మోచేతినానుకుని బలువు తెలీనిక ఆమె రొమ్ము మీదికి వొంగాడు, ఆమె వూపిర్ని తన మొహం మీద అనుభవిస్తో, ఆమె యీ అడివిలో సహజమైన ఒక ప్రాణి అనిపించింది అతనికి.

మెల్లిగా కళ్ళు తెరిచి చూసింది. నవ్వింది దయగా, అరిచేతుల్ని ఆమె వీపుకిందికి ఇసిక లోకి పోనిచ్చి ఆమెని దగ్గిరగా తీసుకుని, "నాకు బలం వొచ్చింది." అన్నాడు పెదవుల్లోకి.

ఆ రాత్రి నక్షత్రాల కాంతిలో, అప్పుడే వుదయించి చంద్రవంక

వెలుతురు పందిరి కిందికి పాకుతోంది! ఆమె యజమాని లేడు. సుశీల వొచ్చి తనపక్కన పడుకుంది!

"అతను ఏమంటాడు?"

"వూరికే ప్రశ్నలతో గోలపడకండి. ఏం జరిగితే అది జరుగుతుంది. అన్నీ నాకు వొదిలెయ్యండి."

"ఎందుకు ఊరుకుంటాడు? అతని మనిషివి."

"ఎన్నడో మొదటిరోజే చెప్పాను అతనితో. నేనెవరో కూడా తెలీదు అతనికి అనాడు. నా భర్త నన్ను కోరిననాడు నా భర్తదాన్నేనని. భయపడకు, నా పావని నువ్వు, నిన్ను నేను వదలను!" అని అతన్ని దగ్గిరికి తీసుకుంది.

"ఎందుకు?"

"ఎందుకేమిటి ? నీ భార్యని కానా? ఏం జరిగినా అదెట్లా అబద్ధ మౌతుంది?"

చంద్రుడు ఆశీర్వదించాడు. నక్షత్రాలు నమస్కరించాయి ఆ పతివ్రతకి.

౧౯౩౦

పదేళ్ళకి స్వదేశానికి తిరిగి వొచ్చాను. ఇండియా రాయబారి కింద నన్ను జూలూలాండుకి పంపారన్నమాట జగద్వితమే. సూలు పోటీ పరీక్షలో, మా బావమరిది ధర్మాన నాకు మొదటి బహుమానం రావడం వల్లనూ, ఇంగ్లీషు వుపాధ్యాయుడు నన్ను ఆరుసార్లు జైలుకి పంపడం వల్లనూ ఆ ఉద్యోగం నాకు నేనే పిలిచి ఇప్పించుకున్నాను. రోడ్డుమీదివాళ్ళని తన్నవచ్చునా ఎంత తాగితే మాత్రం, అన్న విషయాలపై నాకూ పోలీసు వాళ్ళకీ భేదాభిప్రాయాలు ఏర్పడబట్టి మొదటి రెండు సారులూ నన్ను బలవంతాన జైలుకి పంపారు. ఖద్దరు కట్టుకున్నాను, గనక "గాంధీకి జై" అంటూ జైలుకి వెళ్ళాను. మూడోసారి ఎక్కడ వున్నామో ఏం చేస్తున్నామో తెలీక కాంగ్రెసువాళ్ళని పోలీసువాళ్ళు మీటింగులో తంతూవుంటే, పాతకోపాన ఓ ఇన్‌స్పెక్టర్ని పీసాకాయికో నెత్తిమీది కొప్పెటప్పటికి మళ్ళీ జైలులో పెట్టారు. విడుదల ఐనప్పుడు తక్కిన వాళ్ళకన్న నాకు ఎక్కువ పూలదండలు వేసి పూరేగించడంవల్ల తరవాత ప్రతిసారీ జైలుకి వెళ్ళడం తప్పిందీకాదు.

రెండు మూడు సంవత్సరాలు భారత ప్రతినిధిగా ఆ దేశంలోవున్న తరవాత నా ఉద్యోగం ఉందో లేదో నాకు నిశ్చయం లేకపోయింది. ఈ దేశంలో నన్ను నియమించిన ప్రభుత్వం నిలిచిందో వూడిందో తెలీలేదు. కాని అప్పటికే నేను స్వయంపోషక ప్రావీణ్యుణ్ణైనాను. అంటే అక్కడి స్త్రీలు నా మీద experiment ఎక్స్‌పెరిమెంట్ చేయ మొదలు పెట్టారు. నారంగు వాళ్ల నించి భేదించడం వల్ల, నాలో శృంగారభేదంకూడా వుంటుందని ప్రతీతి కలిగింది. కొంతకాలం ధనంగల వితంతువుల చేతులు మారాను, నాకోసం డిమాండు అమితమై, వాళ్లలో వాళ్లు కాంపిటిషన్

భరించలేక, స్త్రీలు ఒక మీటింగుచేసి, నన్ను నా స్వదేశానికి పంపితేనే గాని అంతర్జాత్యుద్ధం తప్పదని భయపడి, relief order రిలీఫ్ ఆర్డర్ నాచేతి కిచ్చారు. రెండు నెలలు వీడ్కోలు విందులూ పడకలూ జరిగాయి. బలము సీదాపోయి, ఇంక బతుకుమీద ఆశవుంచే భారత మాతని చూడాలంచే పడవెక్కక తప్పదలుకున్నాను. మొత్తానికి, జూలూచేశంలో భారత జాతికి కామ ప్రతిష్టని. అందులో స్వతంత్ర భారత స్తంభనకీర్తిని ఆప్రతిహతంగా నిలబెట్టగలిగానని నా గర్వం.

రేవుపట్నానికి వెళ్లి ఓడల ఆఫీసులో ఇండియాకి వెళ్లాలని అడిగాను.

"ఇండియా? ఇండియా?" అని తల గోక్కున్నాడు ఆ ఆఫీసరు.

"అవును."

"ఇండియా ?.... అవును.... ఇండియా. ఒక దేశం వుండాలి అట్లాంటిది." అని పక్కవాళ్ల ని పిలిచాడు. వాళ్లు లేచివొచ్చి ఆయన చుట్టూ సుంచున్నారు.

"ఇండియాకి వెళ్లాలిట. ఇండియా ఎక్కడ వుంది?"

"నయాంకి తూర్పుగా, చైనాకి నైరుతిగా వుండేది పూర్వం" అన్నాడు ఒక జాగ్రఫీ పండితుడు.

"ఇప్పుడు అక్కడ లేదా?" అన్నాను గద్గదకంఠంతో.

"వుండే వుండవొచ్చు.... ఎందుకంచే, చాలా రోజులయింది ఆ దేశం సంగతి విని." అన్నాడు ఒకాయన.

"అంత కళ్లు మూసుకుపోయినాయా మీకు?" అన్నాను కోపంతో. నన్ను వేళాకోళం చేస్తున్నారని.

"కోప్పడకండి, మేమే కాదు. ప్రపంచంలో ఎవరికీ అట్టే తెలీనట్టుంది ఆ దేశం సంగతి ఇప్పుడు" అన్నారు ఇంకోరు.

"ఏం ?"

ఆలోచించారు వాళ్ళు. ఒకాయనకి జ్ఞాపకం వొచ్చినట్టుంది.

"అ....అదీ....స్వయం నిర్ణయం అయిపోయింది" అన్నాడు.

"అవును. స్వయం నిర్ణయం అయిపోయింది" అన్నాడు ఇంకో ఆయన జాలిగా.

"అవును పాపం స్వయం నిర్ణయం చేసుకుంది" అన్నాడు పెదవి విరిచి ఇంకో ఆయన.

"అంటే?" అని అడగాను.

"అంటే. తన సామానుల్ని తానే తయారుచేసుకుంటోంది."

"అయితేనేం? తప్పా?"

"తప్పేముంది? ఇతర ప్రపంచంతో సంబంధంపోయింది."

"మరి ఎగుమతులు?"

"తనసరకుల్ని తానే వుపయోగించుకుంటోంది."

"ఇతరదేశాలతో రాయబారం?"

"ఇండియాకి అవసరంలేదు."

"మరి యుద్ధాలూ, సంధులూ?"

"ఏమఖ్ఖర్లేదు. ఎవరినించీ ఆ దేశానికి భయంలేదు."

"ఎందుచేత?"

"సహాయనిరాకరణం చేస్తుంది."

"ఓ."

అని దీక్ఖలు చూస్తున్నాను.

"మరి మాదేశం స్టీమర్లు రావా ఈ దేశానికి?"

ఇంతలో ఇంకో ఆయన వొచ్చాడు.

"ఇండియా సంగతా? ఇండియాకి" స్టీమర్లులేవు, యుద్ధనౌకలులేవు, ఏదేశంనించీ స్టీమర్లు ఆ దేశానికిపోవు అవసరంలేదు. ఆ దేశాన్నించి ఇంకోదేశానికి స్టీమర్లు రావు."

ఆరువారాలు కాచుకొని సింహళం వెళ్ళే వోడని ఒకదాన్ని పట్టుకున్నాను. ఆవోడ అధిపతి.

"ఇప్పుడు లోకంమారింది. మిమ్మల్ని దిగనీరు సింహళంలో, దిగనిచ్చినా, ఇండియాకి రాకపోకలు లేవు సింహళంచించి. అయినా ఎందుకువెడతారు ఆదేశం? వొద్దు, నామాట వినండి" అన్నాడు.

ఎట్లాగయితేనేం బతిమాలి బొంబాయిలో నన్ను దింపడానికి ఏర్పాటు చేసుకున్నాను. అంటే నా శక్తిగల ప్రియురాలి influence ఇంప్లాయోన్ ఉపయోగించి.

ఓ అర్ధరాత్రికి బొంబాయి చాలా కులాసాగా ప్రయాణంచేసి చేరుకున్నాను. పోవొద్దని నామెడమట్టూ చేతులు పెనవేసుకుకూచున్న బర్మీను వనితనీ, నా నడుంమట్టూ కన్నీళ్ళతో వేళ్ళాడుతున్న జపాను ప్రియురాలినీ తప్పించుకొని చిన్నపడవలో ఎక్కాను. ఆ పడవ నన్ను వొడ్డునదించి చక్కాపోయింది.

హార్బర్‌లో లైట్లు వెలుగుతున్నాయి. కాని ఎవరూలేరు, ఏవోడలూ లేవు. నావెంట నాలుగు బరువైన పెట్టెలు తీసుకొచ్చాను. ఏం తోచక ఆ పెట్టెల్ని వొదిలి అటూ ఇటూ నడిచాను. ఒకచోట పడిపోయిన ఒక గదిమీద 'కస్టమ్స్' అని హిందీలో ఒక బోర్డువుంది, ఒక్కొక్క పెట్టెనే మోసుకుపోయి అక్కడ పెట్టుకుని తలుపుకొట్టాను. చాలాసేపటికి కళ్ళు నులుముకుంటో ఒకాయన గడియతీసి తలుపులోంచి తొంగి చూశాడు నేను గబగబా ప్రశ్నలడిగాను. ఇదివరకు నేర్చుకున్న తురకంలో.

"కార్లు లేవా? కూలీలు లేరా? కష్టము లేదా?" ఇట్లాంటివి.

వాటన్నిటికీ అతను, మంచి హిందీలో "ఎవరు" అన్నాడు.

చెప్పాను.

"ఓడలోంచి దిగారా? ఓడలోంచి??" అని వింతగా సముద్రంకేసి చూశాడు.

చాలా interest ఇంటరెస్టుతో, అపూర్వమైన విశేషం జరిగినట్లు. నా సంగతంతా కనుక్కున్నాడు.

"తమాషా, తమాషా" అంటో తలుపు వేసుకొంటున్నాడు.

నేను అడ్డపడి ఆపి, "నేనేం చెయ్యాలి?" అని అడిగాను.

"నిద్రవొస్తోంది" అన్నాడు.

"మరి కష్టమ్సు సంగతేమిటి?" అన్నాను.

"పూర్తో వున్నాడనుకుంటాను, పిలిపిస్తాను" అన్నాడు.

"మీరెవరు?"

"నేను బాంబే గవర్నర్ని, సముద్రంగాలికి ఇక్కడ పడుకున్నాను" అన్నాడు; ఆ పడిపోయిన పాత గదిలో.

పిచ్చివాడితో మాట్లాడుతున్నాను, ఆ గవర్నరు తెల్ల ని ఖద్దరు నిక్కరూ బనియనూ వేసుకున్నాడు.

"మరి నే నెక్కడికిపోను?"

"ఎక్కడికిపోవాలి మీరు?"

గొర్రిపూడి మావూరు.

"రైలు దొరికిందాకా హోటలుకి వెళ్ళాలి."

"హోటలా? హోటలేమిటి? సరే వెళ్ళండి" అని తలుపు మూసుకుంటున్నాడు.

ఇంతలో అతని మల్లేనే—అంటే ఖద్దరూ నిక్కరూ, బనియనూ—కాని ఆకుపచ్చరంగువి వేసుకున్న ఇంకొక అతనువొచ్చాడు, ఆ గవర్నరు "అమ్మా, రక్షించావు. ఇతనిసంగతి చూడు" అని వెళ్ళి తలుపు వేసుకుని పడుకున్నాడు.

మళ్ళీ ఈ కొత్త అతనికి నాకథ అంతా చెప్పాను. అంతకన్న ఆశ్చర్యంతో బాధ్యతతోనూ విన్నాడు.

"మీరెవరు?"" అన్నాను.

"నేను పోలీసు. అదృష్టమే, ఈ వుక్కుకి నిద్రపట్టక ఇటు షికారువొచ్చాను. సరే వుండండి ఇక్కడే." అని వెడుతున్నాడు.

"ఇక్కడా? ఎట్లావుండను? నిద్రపోవొద్దా?"

"ఓ Taxi టాక్సీ తెప్పిస్తే—" అన్నానుమళ్ళీ.

"Taxi !!! అంటే?"

"అంటే...." తలగోక్కున్నాను.

"ఇక్కడ బావుండిలేదా? చల్లనిగాలీ ఆదీ. పూర్వో వుక్కు. అదిగాక కష్టంను ఆయన వొస్తేనేగాని రైలెక్కడానికి పిల్లేదు."

"ఎప్పుడు వొస్తాడు?"

"కబురు పంపుతాను. రేపు"

"అదేమిటి? ఎప్పుడూ వుండదా ఇక్కడ?"

"ఎందుకూ వుండడం? మీకు తొందరా?"

"కాదా?"

"ఎందుకు తొందర?"

"మావూరు పోవాలి."

"ఎవరన్నా మీవాళ్ళకి చాలా జబ్బుగా వుందా?"

"లేదు వెళ్ళాలి."

ఆశ్చర్యంగా చూశాడు. 'తొందర' అనేమాట వినవట్టు.

"సరే కానీండి. తమాషా మనిషిలాగు వున్నారు. రండి" అని పక్కన ఇంకోచిన్న రెల్లుపాక దగ్గిరికి వెళ్ళి తలుపుకొట్టాడు. ఎవరూపలక లేదు, కాని తలుపు గట్టిగాతోస్తే వూడివొచ్చింది. ఆ గదిలో ఓ పాత కెరిసీను వుంది. దానినిండా రెండు అంగుళాల ఎత్తున దుమ్ము. టార్చి లైటుతో ఓ చిరుగు పుస్తకంలో ఓ నందరు వెతికి, డయల్ చేశాడు.

కొంచెం సేపటికి గంట మోగింది. ఏం చెప్పాలో కనుక్కుందామని చూస్తే ఆ పోలీసు లేడు. వెనక గదిలో ఎవరినో లేపుతున్నాడు.

ఎవరో నా చెవులో టెలిఫోనులో 'ఎవరు? ఎవరు' అంటున్నాడు.

"కష్టమ్సు మీరేనా?"

"అవును. ఏం?"

"పడవదిగి వొచ్చాను."

"అవతలపో. నిద్ర వొస్తోంది."

"రండి."

"పూరికే గోల చెయ్యకు. అర్ధరాత్రి ఏమిటీ వేళాకోళం."

నిజమని నచ్చచెప్పాను.

"గవర్నమెంటు ఎద్దుని పొలానికి తోలాము. నడిచి రావాలి. సరే కాసి" అన్నాడు.

ఇంతలో లోపల్నించి ఒకాయన వొచ్చాడు దీపంతో. మాసిపోయిన చక్క-మీద.

"టెలిగ్రాపు ఆఫీ"సని రాసివుంది గోడకి.

"టెలిగ్రాం పంపుతారా?" అన్నాను ఆ కొత్త ఆయన్ని.

"టెలిగ్రాం? టెలిగ్రామేమిటి? ఎందుకు టెలిగ్రాం?"

"నేను వొచ్చానని మా బావకి...."

"ఎందుకు ఆయనికి!"

"మీ కెందు కదంతా?"

"పంపితీరాలా?"

"తప్పదు."

"పెంటనేనా?"

"పెంటనే....ఎప్పటికి అందుతుంది?"

"రెండు మూడు రోజుల్లో!"

"రెండు మూడు రోజులు? ఎందుకు"

"వాళ్ళందరూ ఆఫీసులో వుంటారా? ఎక్కడికి పోతారో, ఇళ్ళ దగ్గిర వుంటే తొరగానే అందుతుంది. మీ అదృష్టం. రాసి ఇవ్వండి పరవాలేదు. మళ్ళా రేపు వుండను."

ఓ కాయితం రాసి ఇచ్చాను.

"ఇదేం భాష?"

"ఇంగ్లీషు."

"మాకు రాదీ."

పెలిగ్రాం బోర్డుమీద నుంచి గబ్బిలం పెంటలూ, బూజూ అవీ దులిపి తీసి కొడితే, తుప్పు పట్టడంచేత అది కదలలేదు.

"పోసిరెండి, రేపు పెద్ద ఆఫీసునించి పంపుతాను."

"ఇంకా ఏం పెద్ద ఆఫీసు? ఈ ఊరికీ ఇది వొకటే ఆఫీసు" అని లోపలికి పెళ్ళి నూనె తీసుకొచ్చి ఆ మరలో పోస్తున్నాడు.

నాకు సందేహమొచ్చింది.

"ఇది బాంబే కాదా?"

"కాక!" అని, మెల్లిగా పెలిగ్రాం కొట్టడం ప్రారంభించాడు.

"అక్కడ తీసుకుంటున్నట్టు లేదు."

"ఎక్కడ?"

"మద్రాసులో, లేదు గావును!"

ఇంతలో కస్టమ్సు వొచ్చి నా కథనంతా విన్నాడు.

"సరే. పెట్టెల్లో ఏమున్నాయో చూద్దాం" అన్నాడు.

"యామయ్యా, బట్టలమీద పన్ను వుందా?"

ఆయన బట్టలు కూడా పొట్టి ఖద్దరులాగూ, బనియనూ.

"ఇన్ని బట్టలు వీల్లేదు. సంవత్సరానికి ఆయిదు గజాలు .... ఇవేం బుద్ధు?"

"అత్తరు."

"అత్తరా? వారే, అత్తరు పూసుకునేవాళ్ళు కదరా? దీనిమీద పన్ను వుందా? కస్టమ్సు పుస్తకం ఇంటిదగ్గిర వుండాలి .... నరేలెండి. ఇవేం బుద్ధు?"

"విస్కీ-"

"విస్కీ-! ఒరే విస్కీ- అని విన్నాం కదరా చిన్నప్పుడు? ఏం చేస్తారు?"

"తాగుతారు."

"ఎందుకు తాగడం?"

"వుషారుకి."

"ఓ. సారా కాదుకద!"

"కాదు."

"కల్లు కాదా?"

"కాదు."

"ద్రాక్షసవ కాదా?"

"కాదు."

"అయితే తీసుకుపొండి. ఈ అత్తరుబుద్ధు మాత్రం వీల్లేదు" అన్నాడు.

"ఎక్కడికి వెళ్ళను?"

"ఎక్కడికి వెళ్ళాలి?"

"గొరైహూడికి. రైలెప్పుడు?"

"ఏం వారం ఇవాళ? శనివారం. ఇవాళ తెల్లారకట్టే మీ వేపు రైలు.

మళ్ళీ వారందకా లేదు నా బండి వొస్తుంది. దాంతో వెడుదురు గాని" అన్నాడు.

కాని పరిస్థితులు భరించలేక ఈ లోపల విస్కీ బాగా తాగడం వల్ల తరవాత ఏం జరిగిందో నాకు తెలీదు.

తెల్లారకట్ట లేచేప్పటికి రైల్లో ఉన్నాను. ఓ స్టేషనులో ఆగింది రైలు. కిందికి దిగాను. నా పెట్టె ఒక్కటే రైలంతా, ఇన్‌జన్‌కూడా లేదు. నా పెట్టెలో ఓ ప్రక్కన ఎలెక్ట్రిక్ ఇంజన్ వుంది. అంతే.

ఆది చాలా పెద్ద స్టేషన్. పొట్టిలాగూ, బనియనూ వేసుకున్నవారే. అందరికీ ఒకటే బట్టలు. పోర్టరో, స్టేషనుమాస్టరో ఒకడు సుంచని వున్నాడు ఆ స్టేషన్‌లో.

"కాఫీ ఎక్కడ?

"కాఫీ? దొరకదు."

"ఎక్కడ దొరుకుతుంది?"

"ఎక్కడా దొరకదు."

"రైలు ఇంతేనా?"

"ఇంతే. ఎవరూ ఎక్కరు."

"ఎందుకు ఎక్కరు?"

"ఏం పని? ఏ వూరికీ ఆవూరికి స్వయం నిర్ణయం."

"ఆకలిగా వుంది."

"కొంచెం మజ్జిగ తాగండి."

"టీ!"

"అవన్నీ మానేశారండీ."

"కాఫీ, టీ ఎన్నేట్లు వుండాలి?"

"ఆక్కడ గొర్రెల్ని మేపుతున్నారు."

రైలు బైలుదేరుతోంది రమని నన్ను పిలుచుకుపోయినాడు డ్రైవరు. పదిగంటలకి నేనూ డ్రైవరు భోజనం చేశాము. టిక్కట్లకోగాని భోజనానికిగాని డబ్బు ఇయ్యనక్కర్లేదు. మధ్యాహ్నం ఓ స్టేషన్‌లో ఒక నల్ల ఆయన ఎక్కాడు. తెల్ల రంగు, చిరిగిపోయిన పాతసూటు, హాటు, ఎక్కడో చూసినమొహం. ఆయనతో సంభాషించాను. ఎప్పుడు ఈ విపరీత స్థితిని అర్థంచెయ్యగల మనిషి దొరుకుతాడా అని ఆతృతపడుతున్నాను ఆయన పూర్వం కలెక్టరు. ఇంగ్లీషువాళ్ళ వెళ్ళిపోయినప్పుడు ఈయన వెళ్ళిపోలేదు, ఒక తెలుగు గొడ్లపడుచుమీది ప్రేమవల్ల. ఆ సంగతంతా నేను విస్కీ-బుడ్డి బైటికి తియ్యకంతోటే విరివిగా బైటపడ్డది. తేదీలు పొల్చిచూసుకోగా, నన్ను నాలుగోసారికి ఖైదుకి పంపిన అధికారి ఈయనే. అందువల్ల నే నాకా ముఖ పరిచయం, విస్కీ-గ్లాను చేతులో పట్టుకుని, ముక్కుకి రాసుకుని, నాలిక తడుపుకుని 'విస్కీ, విస్కీ, ఎన్నేళ్ళకి విస్కీ' అని మూర్ఛలుపోతున్నాడు. అధికారం చేతులోలేదు గాని, వుంటే గవర్నమెంటుకి రాసి, ఒక వందయకరాల సుక్షేత్రం నాకు రాసి ఇచ్చివేసును.

"తాగుడు అనలు దొరకదా ఈదేశంలో ?"

"ఎక్కడా ! ఒక ప్రభుత్వంలో వున్నతోద్యోగులకు తప్ప. వాళ్ళకీ అంతా స్వదేశసరుకు, అదీ రహస్యం, దయతలచి నాకోచుక్క పోస్తో వుంటారు పాత బారుమిత్రులు" అన్నాడు.

ఇంతలో షోలాపూరు వొచ్చాం. ఊరులేదు. పెద్ద స్టేషను అట్లానే వుంది. I & II Class ladies waiting room ఫస్ట్ క్లాస్ లేడీస్ వెయిటింగ్‌రూం. లో స్టేషన్‌మాస్టరు తన గేదెల్ని కట్టేసుకున్నాడు.

"వీమిటీ మార్పు ?" అన్నాను. నా సంగతంతా ఆయనతో చెప్పిం తర్వాత.

"ఏంలేదు. పల్లెటూళ్ళు స్వయం నిర్మయమై పోయినాయి. పరిశ్రమలన్నీ కుటీరాలలో చేరాయి. మిల్లులు మూసేశారు. పెద్ద పెద

పట్టణాల్లో తిండిలేదు. వియ్యంకుడా పట్టణాలకి ఎగుమతి మానారు. వాణిజ్యం అసలులేదు. తిండిలేక అందరూ పల్లెటూళ్ళు చేరుకున్నారు."

"ఈ రైలూ...."

"ఒక్క-రైలేమిటి; చూశారా ఆ కార్ల అస్తిపంజరాలు! ప్రయాణం చెయ్యవలసిన అవసరంలేదు. డబ్బులేదు, ఎరువుబళ్ళుమాత్రం మిగిలాయి."

"మీరూ ?"

"నేను పిన్నులూ, ఇంగ్లీషు ఆటబొమ్మలూ, జలుబుమందూ అమ్ముకుంటున్నాను. మూసేస్తున్న ఓషాపు కొనేశాను. కాని ఎవరూ కొనటంలేదు."

"ఎందుకు కొనరు ?"

"డబ్బులేదు"

"ఎందుకులేదు ? ఇంగ్లీషు దోపిడి ఆగిందికదా ?"—

"నాకు ఆర్థికశాస్త్రం రాదు. తిండికీ కరువులేదు. ఇంకదేనికీ డబ్బులేదు. ఈ స్వయం నిర్బంధంలో వర్తకం పడుకోడంవల్ల డబ్బు పుట్టటంలేదు."

మనిషికి అవసరాలు ఎక్కువ చేసుకున్నకొద్దీ ధనం ఎక్కువవుతుంది. తగ్గించుకొన్నకొద్దీ బీదతనం వొస్తుంది.

"ఇప్పుడు కాంగ్రేసేనా పరిపాలన ?"

"ఆ అదొక్క-టే. ఇంకేపార్టీ లేదు."

"కమ్యూనిస్టులూ ?"

"కమ్యూనిస్టుల దెబ్బకి దడిసి, వాళ్ళ పద్ధతుల్ని కాంగ్రెస్ తానే ప్రవేశపెట్టడం మూలాన, వాళ్ళు కాంగ్రెసుతో కలిసిపోయినారు."

"మహమ్మదీయులు ?"

"వాళ్ళు! ఈ స్వయం నిర్ణయ పద్ధతితో వాళ్ళు అణగారిపోయినారు. దున్నుకుంటేనేగాని తిండిలేదు. వొడుక్కుంటేనేగాని బట్టలేదు. కట్టుకుంటేనేగాని ఇల్లులేదు, పొద్దస్తమానం దున్ని, వొడికి, వండి, ఇంకా, ఏం పోట్లాడతారు? వాళ్లెక్కడా కనపట్టంలేదు. పంచ లెగకడితేగాని, లాగులతో, గడ్డాలతో ఏం దున్నుతారు? ఎద్దులతో పొలంలో స్నేహమై వాటిని చంపడం మానేశారు. ఆదీకాక, మనిషికి రెండెద్దులూ ఒక ఆవూ కోటా. ఎంత నోరూరినా, ఆ ఎద్దుని వొండుకుంటే పొలం దేంతో దున్నుతాడు?"

"ఇప్పుడు ఎవరు పరిపాలిస్తున్నారు?"

"ఎవరూలేదు. ఎలెక్షన్లు వీడేళ్ళ క్రిందట జరిగాయి. మళ్ళీ జరగవలసిన ఆవశ్యకత కనిపించలేదు. కొన్సిలు సెషన్లులేవు. ఆ మంత్రులు అప్పుడప్పుడు ఆఫీసుకువొచ్చి, గవర్నమెంటు వొంపెద్ద బళ్ళలో ఇంటికి వెడతారు."

"కార్లూ...."

"పెట్రోలు తెప్పించరుగా. అదిగాక వేగంగా జరగవలసిన పనులేవీలేవు."

"మరి హిందువుల పూజలూ దేవాలయాలూ?

"హరిజనులు ప్రవేశించడంతో తక్కిన హిందువులు మానేశారు, దేవాలయాలకి వెళ్ళడం. అందువల్ల అవసరం కనపడక హరిజనులూ మానారు. Strict స్ట్రిక్ట్ రేషన్‌వల్ల పండగలకి ఏమీ వొండుకోడానికీలేదు. ఇతరులకి పెట్టడానికీలేదు. ఎక్కడికీ పోయినా అదేతిండి, పూజలు దేనికి చెయ్యడం? ఏ ఆపదలూ, భయాలూ, వ్యాధులూలేవు. ప్రార్థించి తెచ్చుకోవలసిన ఆస్తులూ, ధనాలూ, గొప్పలూ ఏవీలేవు."

"కాఫీ దొరకదేం?"

"మద్యపాన నిషేధంతో, కార్మికులకి కోపంవొచ్చి వోటుచేసి, పొగాకూ, కాఫీ, టీ, మాన్పించారు. కల్లు తాగనివాళ్ళని."

"మరి ఏం మిగిలింది !"

"ఇదీ" అన్నాడు చుట్టూచూపి.

రైలాగితే దిగివెళ్ళాడు.

తోవపొడుగుతా దేశంలో సమృద్ధి కనపడుతోంది. ముష్టివాళ్ళూ బీదవాళ్ళూ కనపడరు. పాటలు పాడుతూ పొలాలలో పనిచేసేవాళ్ళూ, బాగా బలిసిన గొడ్లూ, చక్కనిని పూరిళ్ళూ కనపడుతున్నాయి. కాని ఏదో లోపం పెద్దలోపంవుంది. గాలిలో.

ఒకరోజు తెల్లారకట్టకి చేదుకున్నాను గొల్రెపూడి. పెలిగ్రాం అందిందిట, మా బావ వొచ్చాడు రైలుదగ్గరకి. ప్లేషన్‌లో ఎవరూలేరు. మావాడి రెండెడ్ల బండీమీద నా పెట్టెలు పడేసి బైలుదేరాము. వెన్నెలగా వుంది.

మావూరు స్వరూపమే మారింది. చక్కని గుంటలులేని రోడ్డు చుట్టూ, తోటలూ పైర్లూ, ఒక్కరవ్వ చత్త. మురికి ఏమీలేవు. మా బావగాడుకూడా బనియనూ చెడ్డీ వేసుకుని నాడ్రస్సు వంక వింతగా చూస్తున్నాడు.

"అందరూ ఎట్లా వున్నారురా !"

"బాగానేవున్నాం."

"దేశమంతా సుభిక్షంగా హాయిగా వున్నట్టుంది ?"

"వుంది" అని మెల్లి గా మూలిగాడు.

వూరిదగ్గిరగా వెళ్ళాము. ఈలోపల నాసంగతంతా ఆడుగుతాడను కున్నాను మా బావ, నన్ను కలుసుకోడం వాడికి చాలా సంతోషంగా వున్నట్టుంది కాని నాసంగతి ఏమీ ఆడగడంలేదు. రాత్రంతా నిద్రలేక తల దీమ్మెక్కినవాడిమల్లే వున్నాడు.

వూరిదగ్గరికి వొచ్చేటప్పటికి తెల్లారుతోంది. పాటలు పాడుకుంటో

మొగవాళ్ళు పొలాలకి పోతున్నారు. ఆడవాళ్ళు గుమ్మాలు పూడుస్తున్నారు.

"చాలా పెందరాళే లేస్తున్నట్టున్నారే!"

"అవును. పెందరాళే పడుకుంటారు.

ఇంటికి చేరుకున్నాము. వెంటనే మా బావ పొలానికి వెళ్ళిపోయినాడు. నాతో మాట్లాడే తీరుబడన్నాలేకుండా మా చెల్లెలు పూడవడం అంట్లుతోమడం మొదలైన పనులు చేస్తోంది.

"బైటికిపోవాలి" అన్నాను.

చెంబూ, నీళ్ళూ పారా చూపించారు.

"గాంధీగారి పాకీదొడ్లు పెట్టేశారా ఏమిటి?" అన్నాను.

సిగ్గుతో తలొంచుకు వెళ్ళిపోయింది మా చెల్లెలు.

మా మేనల్లుడు బడికి తయారౌతున్నాడు.

"ఎన్నోక్లాసు చదువుతున్నావోయ్?"

తెల్లబోయి చూశాడు నావంక.

"ఏమిటి? అట్లా చూస్తావు?"

"క్లాసు చదవడమేమిటి?"

నా తప్పు తెలిసింది. క్లాసుని ఎట్లా చదువుతారు?

"ఎన్నోక్లాసులో వున్నావు?"

"వుండడమేమిటి? క్లాసు చదవడమేమిటి? నాలుగోక్లాసు వాడుకుతున్నాను."

"ఓ? ఆదీ పెట్టారన్నమాట! సరే. మీ బడికి వొచ్చిచూస్తాను?"

"బళ్ళోవుండం."

"వుండక?"

"పొలానికిపోతాము."

"పోయి?"

"పండిస్తాము."

"అదీ పెట్టారన్నమాట."

"ఇదిమాడు మామయ్యా" అని గర్వంగా ఒక అట్ట చూపించాడు.

$$\text{దానిమీద వాడిపేరూ, వయసూ} \quad \frac{43\frac{1}{2}}{62} \text{ —I— } \frac{39}{9} \text{ —II— } \frac{52+6}{4} \text{ III}$$

"అంటే?"

"ఓన్. ఇదేకెలీదా? 62 నంబరునూలు $43\frac{1}{2}$ గజాలు వాడికాను పోయిన పరీక్షలో 9 అంగుళాల లోతున 39 గజాలుదున్నానుఆరగంటలో 4 నెల్లల్లో 52 వంకాయలు 6 పీశలు తూగేవి పండించాను అన్నమాట."

"నీకేమన్నా పుస్తకాలు వున్నాయా?"

"లేవు."

"రాయడం, చదవడం చెప్పరా?"

"ఆరో క్లాసులో ప్రారంభిస్తారుట."

అంటో వెళ్లి పోయినాడు.

చెల్లెలు పేడచేస్తోంది.

"పనిమనుషులు దొరకరా?"

"దొరక్కేం? ఆ మాట బిగ్గిరగా అన్నావంటే ఇరుగుపొరుగునించి గుమికూడతారు. ఈ పని లేకపోతే ఇంకేంతోస్తుంది?"

పూరుపెంబడి బైలుదేరాను చూద్దామని. అంతా శుభ్రంగావుంది కాని ఎవరూ బైట కనపట్టంలేదు మనుషులు. ప్రతి ఇంటోంచీ రాట్నాల ధ్వనీ, వంటల అట్టహాసమూ వినబడుతోంది, ఇళ్ళకి తలుపులులేవు.

"ఈ వూళ్ళో హోటలు లేదా?"

"లేదు. ఎందుకు? మా ఇంటో భోజనంచేస్తారా?" అని ఆతగా అడిగాడు ఆ పెద్దమనిషి.

"కాదు. కాఫీ, ఇడ్లీ...."

"ఏమిటవి!"

"ఓ, భోజనశాల హోటలువుందా?"

"ఎందుకు హోటలు? ఎవరి ఇంటోనన్నా భోజనం చెయ్యవొచ్చు. ఆఫీసులో చెపితే సరికాని ఎవరుచేస్తారు ?" అన్నాడు మళ్ళీ దీగులులోపడి

ఆ వూరికంతా ఒకటే ఆఫీసు. అంటే ఒక స్టోర్సు. ఆఫీసు ఎప్పుడూ మూసేవుంటుంది.

అక్కడో గుమాస్తా ఆవాలు లెక్క-పెడుతున్నాడు.

"ఏమిటది?" అన్నాను.

"ఇంకేం పనిలేక....మీరేనా ఈ వూరికి కొత్తగా వొచ్చినవారు?" అన్నాడు వింతగాచూసి దీగులుపడుతూ.

"చెప్పాడులెండి మీ బావగారు" అని ఆవాలు లెక్క-పెడుతున్నాడు మళ్ళీ.

"ఓ వంద కుప్పగాపోసి.

"ఏమన్నా కొనడానికి వొచ్చారా? తీసుకోండి కొలుచుకుని, డబ్బు ఇక్కడ పడెయ్యండి" అన్నాడు.

ఆ వూళ్ళో పండనివి, చింతపండు, బెల్లం, మెంతులు, ఉల్లి పాయలు మొదలైన సరుకులు వున్నాయి.

నిర్జనమైన వీధుల్లో అట్లా తిరిగి ఇల్లు చేరుకున్నాను. మా బావ వొచ్చాడు స్నానంచేసి భోజనానికి లేచాము. భోజనం మామూలుగానే వుంది. వంటింటో ఒక బోర్డువుంది. దానిమీద,

అన్నం–అర్ధశేయ–200 కాలరీలు.

పప్పు–8 తులాలు–50 కాలరీలు.

వంకాయకూర–8 తులాలు–10 కాలరీలు.

గోంగూరపచ్చడి–4 తులాలు–2 కాలరీలు.

గేదెపెరుగు–12 తులాలు–100 కాలరీలు.

అని వ్రాసివుంది.

"ఏమిట్రా ఇది?" అన్నాను.

"అంతే సంగతి. అన్నీ కాలరీలే వొప్పుకుంటారు మనిషికి."

"ఎక్కువ తింటే...."

"అంతే ఇస్తారు సామగ్రి."

"ఈ రాత ఎందుకు?"

"వొచ్చి చూస్తారు ఆహార ఆఫీసరు. అందుకని అందరూ 11, 12 మధ్య భోజనం చేసితీరాలి."

"మనకి కావలసినవి కొనుక్కుంటే...."

"ఎక్కడకొంటావు? అన్నీ కొనుగోలు సంఘాలలోంచి సప్లయి. వర్తకులూ దుకాణాలూ లేవు. ఒక్క గవర్నమెంటు స్టోర్సులోనే దొరుకుతాయి. వంటవొస్తువులు అమ్మరు. కావలసినదానికన్న ఎక్కువ పండించకూడదు."

"తక్కువపండే ప్రదేశాలలో?"

"అన్ని ఇరిగేషన్ Projects ప్రాజెక్టుల వల్ల అన్నిచోట్లా పండుతాయి. పండనిచోట్లకి గవర్నమెంటు Farms ఫార్మ్స్ నించి సప్లయి."

"చాలాగొప్ప ఏర్పాట్లు చేశారే!"

"అవును."

"పోనీ ఎక్కువ పండించుకుని, ఎక్కువ తినకూడదా?"

"భూమి ఏదీ! అంతా నరిగా పంచేశారు."

"మరి కొత్త వ్యవసాయ పద్ధతులమీద.... Tractor, ట్రాక్టర్ ఎరువులూ అవీ పెట్టి, పండించ కూడదూ అమెరికాలో మల్లే?"

"Tractor ట్రాక్టర్ మెషిన్లు. వీల్లేదు. ఎక్కువగా పండించి ఏంచేసుకోమ్? ఎవరిపంట వారికే వుంది.

"మీరే తింబేనేం?"

"తప్పకండా అవసరమైనదానికన్న అనుభవించకూడదని రాజకీయ నియమం"

మధ్యాహ్నం వొంటిగంటకి వాళ్ళు బైలుదేరి నన్నూ రమ్మన్నారు. రానన్నాను. హాజరు తీసుకుంటారు. ప్రతిమనిషి వెళ్ళి తీరాలన్నారు.

"ఎక్కడికి?"

"టౌను హాలుకి."

"ఎందుకు!"

"కాలక్షేపం."

ముందు ఒకతను హిందీలో భారతమాతని ప్రార్థించాడు. తరువాత ఆ వూరికవి తాను మిమములమీద రాసిన పద్యాలు వినిపించాడు.

తరువాత ఒక యోగప్రదర్శనం, వ్యాయామ ప్రదర్శనం ఆ వూరి వాళ్ళు చూపించారు. మా బావ కుదికిపాట్లు పడుతున్నాడు.

"చూడవేంరా?"

"రోజూ ఇదే! ఎన్నేళ్ళు చూడను?"

తరువాత ఓ కథకుడు, కాకిమీద కథ చదివాడు.

రేడియో తిప్పారు.

ప్రార్థనపాటా, పంటల్ని గురించి సలహాలూ, తరువాత నీతి ఉప న్యాసాలూ, రైళ్ళ రాకపోకలూ, కొన్ని లాలిపాటలూ, పతివ్రత పాటలూ,

తరువాత దేశవార్తలలో, ఉద్యోగస్తుల ఆరోగ్య విషయాలు చెప్పారు. అందరూ నిద్రగా దిగులుగా కూచునివిని తలవొంచుకుని ఇళ్ళకి వెళ్ళి పోయినారు. సాయింత్రం నాలిగింటికల్లా మొగవాళ్ళు పొలాలకి వెళ్ళి పోయినారు. ఆడవాళ్ళు పళుపులదాణాలూ, బట్టలు వుతకడాలూ, వంట ప్రయత్నాలూ చేస్తున్నారు. సాయంత్రం షికారు వెళ్ళాను గాని వూళ్ళో పిల్లలైనా కనపళ్లేదు. రాత్రి ఏడింటికి ఇల్లు చేరుకున్నాను.

ముందు మేనల్లుడు వొచ్చాడు. నేను పెద్దె నద్దుకుంటో వుంటే తా నెప్పుడూ చూడని వొస్తువుల్ని చూసి అవేమిటని ప్రశ్నిస్తున్నాడు.

"ఏం చదివావు ఇవాళ?"

"చదవడమేమిటి? చదవడం."

"చరిత్రనేర్చుకుంటారా మీరు?"

"నేర్చుకుంటాం."

"ఏం చరిత్ర! అక్బరు ఎవరు చెప్పు."

"విన్నానులే అక్బరూ, అశోకుడూ, విక్రమాదిత్యుడూ, కృష్ణ దేవ రాయలూ పిళ్ళందరూ బుద్ధి తక్కువవాళ్ళు. వీదల్ని దోచుకున్నారు. యుద్ధాలుచేసి ప్రజల్ని చంపించారు. పంటల్ని నాశనంచేశారు. ధనికుల్ని ఇంకా ధనికుల్ని చేశారు."

"అయితే మీరు చదివే చరిత్ర వేమిటి?

"విప్లవయోధులూ, కర్షకవీరులూ...."

"ఎవరువాళ్లు?"

"వాళ్ళ పేర్లు తెలీవు, మొదట ఎప్పుడు ఎవరు విత్తనాన్నినాటారు? ఆవునించి పాలుతీసి పెరుగు చేశారు? ఇట్లాంటివి. పత్తినించి నూలు తీసిందెవరు? వాళ్ళు అసలు గొప్పధన్యులు."

"ఎవరువాళ్ళు?"

"అదే రిసర్చి చేస్తున్నాము.'

"ఎట్లా?"

"చేస్తాం. అంటే ఆలోచిస్తో వుంటాము."

"వుండి?"

"ఆలోచిస్తాము, ఎప్పటికో కొత్తచరిత్ర సృష్టిస్తాము."

"బ్రోనీ-సయన్సు నేర్చుకుంటారా?"

"ఎట్లా?"

"చూస్తాం, పరిశీలిస్తాము."

"ఏం చూస్తారు?"

"అన్నీ, ఆకాశం, అడవులు, పైర్లు, పిల్లులు."

"చూస్తారా? ఇదివరకు చూడలేదా?"

"ఇప్పుడు పరిశీలిస్తాం."

"ఎట్లా?"

"అట్లా చూస్తాం మిడతని చూస్తాం. అట్లా — చూస్తోవుంటాం. మిడతకి కాళ్ళున్నాయి, కడుపువుంది, కీళ్ళున్నాయి, ఇట్లా — మర్రిచెట్టుకి వూడలున్నాయి. ఇట్లాంటివి తెలుసుకుంటాం. అన్నిట్లోకీ ముఖ్యం వత్తిమొక్క-."

"వత్తిమొక్క-ని పరిశీలించి ఏం తెలుసుకున్నావు?"

"వత్తికాయలోంచి వత్తివొస్తుందని."

"అది తెలీదా?"

"పూర్వం మీరు చదివేవారు, ఇప్పుడు చూశాము. ఆకాశం నీలంగా వుంటుంది. ఎంత వేడిగా వుంటుంది? ఇల్లాంటివి."

"ఏమన్నా లెక్క-లు చేస్తారా?"

"ఆ గంటకి ఎన్నిగజాలదారం ఎంతమూలు ఎంతబట్ట అవుతుంది?"

"డబ్బులెక్కలు చేస్తారా?"

"అలాస్కాలో కూలీలు ఎంత సంపాయిస్తారు? వాళ్ళకి రోజుకి ఎంతఖర్చు? ఎంత తగ్గించడానికి వీలుంది?"

"అలాస్కా? ఎక్కడవుంది?"

"అదఖ్కర్లేదు."

"భూగోళం చదవరా?"

"చదవం. చూస్తాం. ఈ కాలవ ఆవతల ఏముంది? కుమ్మరి కుండలు చేస్తాడు. ఈ పూళ్లో కాకులు వుంటాయి. ఇవన్నీ."

ఇంతలో నన్ను భోజనానికి పిలిచారు.

ప్రతి ఇంటిలోనూ ఎలెక్ట్రిక్‌లైట్లు, కుళాయంగా వున్నాయి ఇళ్ళు. పాత ఆచారాలన్నీ పోయినాయి.

భోజనమైనాక వరండాలో కూచున్నాము నేనూ మా బావా. కొత్త మార్పుల్ని గురించి చెపుతున్నాడు దీగులుగా. కుర్రాడు కూచున్నాడు రోడ్డు కేసి చూస్తో. ఇంతలో ఒకాయన వొచ్చాడు. ఆయన ఆ వూరి కంతటికీ అధికారి. కొత్తగా నేనువొచ్చాను గనుక నాసంగతి రాసుకోడానికివొచ్చాడు దేశానికి వొచ్చిన ఈ మార్పునంగతి చాలాసేపుమాట్లాడుకున్నాము. పూర్వ కాలం వుండే కారీరక మానసిక వ్యాధులు చాలావరకు తగ్గాయి. ఈర్ష్యలు, పోటీలు, ముందు ఎట్లా బతకడమనేభయం. పిల్ల లేమౌతారనే ఆదుర్దా, ధనార్జన, ధనం కూడపెట్టడం, ఆస్తి సంపాయించడం ఇటువంటి బాధ లన్నీ పోయినాయి నిశ్చయంగా. అధికారులకి బానిసత్వం, ప్రభుత్వభయం, నీచత్వం, మోసం మొదలై నవి లేనేలేవు.

"అంటే రామరాజ్యం - భూలోక స్వర్గమన్నమాట? అన్నాను.

"ఊ" అని మూలిగాడు.

"ఏం?" అన్నాను.

"స్వర్గంకూడా ఇట్లానే వుంటుందేమోనని భయం" అన్నాడు మా బావ.

"ఏమీ? అదేకాదా మనం కలలుకన్నది? మతాలన్నీ ఆశపెట్టింది? నిరంతరశాంతి. ఈ భూమిమీద జీవితపుజ్వరం తరవాత ఆలోకంలో శాంతి అనేకద! ఆ శాంతి ఇక్కడే కలిగితే ఇంకేం కావాలి."

"అవును. ఇక్కడ ఈ లోకంలో అశాంతి, తీరని కోర్కెలూ వున్నంతకాలం, అవన్నీ ఆలోకంలోవుండవని, సత్యం, శాంతి, సౌఖ్యం, ఇవన్నీ అక్కడ వుంటాయని కలలు కన్నాము. కాని అవన్నీ ఈలోకంలోనే లభ్యమైతే, కలలుకనడానికి ఏమీ మిగలలేదు.

"నేను చూసిందేమిటంటే, ఇంతశాంతి, ధర్మం, పేర్పుడినా మనుషుల్లో ఉత్సాహమూ, కళా, కనపడవేం? ఏదో నిద్రపోతున్నట్టూ, ఏం చాతగాక ఇటూ అటూ వెతుకుతునట్టు పదేళ్ళమట్టి పంజరాల్లో కాలం గడిపిన పిట్టల్లాగ కనపడతారేం మనుషులు ఎంతకాలంనించి కలలు కన్నాం ఈ శాంతికోసం?"

"కాని పనిభారం పొద్దస్తమానం పని."

"ఎక్కువ పనివున్నట్టులేదు" అన్నాను.

"లేదు. కాని ఉన్నపని భారం. పనిలోనించి పని తప్పించుకునే ఆశవుండాలి. గానుగ ఎద్దుమల్లే జన్మఅంతా ఇదే అని అనుకుంటే, పని భారమౌతుంది. ఎంత కొంచెమైనాసరే. పూర్వం కుర్రాడు II ఫారం చదివేశాడు. పై క్లాసులకి వెళ్ళినా వెళ్ళకపోయినా, పెడతాం. మార్పు వుంటుంది అనే ఆశవుండేది. జీవితమంతా ఇవే చదవాలని నిబంధనవుంటే ఏమవుతాడు? మానవ స్వభావం విచిత్రం. దాన్ని అంకెలలోకీ ఫార్ములాల లోకీ మార్చి యోచించడం బుద్ధితక్కువ, పనికావాలి. పనే ఆక్కర్లేదు. ఇప్పుడు మనిషికి పనితక్కువ పనికావాలని వుంటుంది. కావి ఉన్నపని భారం."

"కాని సరదాలులేవు, పాడతారు' కాని ఆదీ భారంగానే." "పత్రికలు, పుస్తకాలు, సినిమాలు, పాట కచేర్లు, ప్రదర్శనాలు, ప్రయాణాలు ఇవన్నీ వీమైనాయి."

"మొదలు డబ్బు తక్కువ. రెండోది, కీర్తి. వానిటీ, మెప్పూ, ఇట్టాంటివి కొన్ని అవసరం మనుషులకి. ఎందుకుపాడాలి? నాటకాలాడాలి? ప్రదర్శించాలి? ఘనతకి. ఇప్పుడు చూస్తాం. కాని ఘనతనివ్వడం. నీకది చాతనవును. ఐతేనేం? మాకెందుకు అనిపిస్తుంది. అందువల్ల ప్రోత్సాహంలేదు.

అన్నిటికన్న, జీవితానికీ కళకీ సంబంధం వుంటేనేగాని కళని అనుభవించలేము. ఈ జీవితంలోంచి ఏకళారాదు. స్ట్రగుల్. యత్నం వుండాలి. ఎవడన్నా కళను కల్పించినా, అది ప్రజలకు రుచించదు.

ఆకలివుంటేగాని భోజనంయంచి అనుభవించం. బిచ్చగాడికైనా కలలు ఇంకోకాని ఎక్కువ దొరుకుతుందని, దొరికితే సంతోషం, ఈ జన్మలో ఏంలేకపోతే, ఆ లోకంలో, వొచ్చేజన్మలో. పల్లెటూళ్ళనించి వీడాదికోసారైనా పట్టణానికిపోయి, ఓ రెవిక కొనుక్కోడం, Competition కాంపిటేషన్ యీర్ష్య, వ్యభిచారం ఇవన్నీపోతే జీవితం ఇట్లా అయింది. కుర్రాడికీ తండ్రికీ కూడా ఎన్ని కలలు, పెళ్ళిళ్ళు కట్నాలు' పోయింది ఆకాలం.

పూర్వం సర్వసంపన్నుడైన వాడికి జీవితం ఎంత అర్థవిహీనంగా వుండేది. ఏం తోచేదికాదు, యత్నమూ, కోర్కే, ఆశయమూ లేకపోవడం వల్ల ఇప్పుడు ఆ తోచకపోవడం, అర్థంలేకపోవడమనే బాధ సర్వసామాన్యమయింది. ఇప్పుడు సినీమాలు ఎవడూ చూడడు, ఆ సినీమాలలో ఏ బాధలూ, ఏ ఆశయాలు, ఏ అందాలు చూపినా, వాటికీ జీవితానికి సంబంధంలేదు. ఆ కారణం, ఆ బాధలు వొస్తాయని భయములేదు. ఆ అందాలు చిక్కుతాయని ఆశాలేదు."

"మరి రొమాన్సు ఏమయింది? వ్యభిచారమన్నా లేదా?"

"అదీ అణగారిపోతోంది. దేహాలు అమ్ముకోవలసిన అవసరం లేదనుకోండి. జీవితపు రంగులమీదా, రహస్యాలమీదా ఎప్పుడు ఉత్సాహం తగ్గిందో అప్పుడే ఈ యత్నాలన్నీ తగ్గేట్టున్నాయి."

"ఏం జరిగిందంటారు?"

"ఏంలేదు. కొడుక్కి పాతికేళ్ళొచ్చి చాలా అప్పుల్లోకీ తగాదాల్లోకీ, జూదాలకీ దిగాడనుకోండి. అతనిమీద జాలిపడి తండ్రి, పిల్లవాడివిగా ఉన్నప్పుడు ఎంతశాంతంగా సంతోషంగా, నిర్మలంగా వుండేవాడివి!" అని బలవంతంగా తండ్రి బొమ్మలా ఆపి ఇచ్చి ఆడుకోపంటే అతనేమౌతాడో దేశమంతా అట్లా ఐనట్టుంది" అన్నాడు.

హిందు – ముస్లిమ్

ఎడతెగని మైదానం. ఉత్తరానికి కొండలు తప్ప ఏమీ కనపడవు. అక్కడక్కడ ముళ్ళపొదలు, ఆకులు పిండినా ఒక్కచుక్క రసంకాదు.

ఆ గుంపులో కొద్దిమంది ధనవంతులు, సంస్కారులు, జ్ఞానులు, చాలామంది కటికదీదలు ఎండనెరగని గోషాస్త్రీలు. ఆకలి నెరగని పసిపిల్లలు. సామానులేదు, మూటలు లేవు, ఏమీలేవు. మైదానపు ధూళి ధనవంతుల్నీ, బీదల్నీ, భేదంచూపక, కప్పేసింది. కళ్ళనిండా, ముక్కులనిండా కూడా ఎర్రనిదూళి. యువకుల వొంటికి గాయాలు, నెత్తురు ఎండి నల్లగా గడ్డకట్టిన గాయపు పుళ్ళు. కట్లు, ఒకామెకి రొమ్ములుకోసిన గాయాలు, ఒకామెకి అసలు కళ్ళేలేవు. గొప్ప సౌందర్యం ఒకామెదీ. ఏ దేశపు రాణీ ఈమె అనుకుంటారు. ఇప్పటికీ లొంగని ఆమె తీవినిచూస్తే, ఎంతకాలంనుంచి నడుస్తున్నారో, వెనక పడేవారిని తోసుకుంటూ తివాసీలపైన మొహమల్ జోళ్ళతో నడవడం భారమనుకున్న ఆ పాదాలతో.

"ఎప్పుడు ఇంటికి వెడతాం?" అని ఏడ్చింది తొడలు గాయమై నడవలేని ఓ పిల్ల.

"అల్లా!" అని బిగ్గరగా మైదానం అదిరేలాగు ఏడ్చింది ఓ ముసలమ్మ. ఆమె దవడ నిలువునా చీలివున్న సంగతి మరచి, బాధవల్ల చప్పున ఆగింది ఆ ఆర్తనాదం.

"వూరుకో, అరవకు" అని విసుక్కున్నాడు చెయ్యితెగిన ఆమె మనమడు యూసఫ్.

ఎంత మంటపెట్టినా అంటుకోని తన రాతిగోడల మందిరాన్ని తలచుకుంటున్నాడు అతని తండ్రి జాగీర్‌దార్.

"వాడు నల్లటివాడు. వాడే అసలు నువ్వు చచ్చినానరే, వాడ్ని ఓ పోటు పొడవగలిగి వుంటే నాకీస్థితికూడా ఇంతబాధగా వుండకపోను" అన్నాడు యూసఫ్‌తో.

"మన సఫేరాని—" అని గబగబ యేడ్చాడు యూసఫ్.

పది నిమిషాలు తంటాలుపడి యేడుపుని మింగి "దూకాను ఆ కాఫర్‌మీదికి. కాని, మధ్యలో మన సఫేరాని—ఒకడు—నా ముందే లంగా చించేసి—"

వేళ్ళు తిమ్మిర్లెక్కాయి. పైకికిందికి మడుచుకున్నాడు. పడమటి సూర్యుడికేసి చూశాడు.

వెనకనించి "సఫేరా" అని పెద్ద కేకవేసి పడిపోయింది ఒకామె.

ఎట్లా? దోవ పొడుగువా ఇట్లా ఈ ఆడవాళ్ళు పడిపోతూవుంటే..."

ఎక్కడన్నా వూరు కనపడుతుందా? ఎట్లా సమీపించడం? గుర్తు పట్టడంతో నరికేస్తారు. ఇదంతా హిందూరాజ్యం.

ఆమెకోసం అందరూ విశ్రమించారు. మొహాన చల్లడానికైనా నీళ్ళులేవు.

"ఈవాళ నవాబ్, రేపు చక్రాసీ: ఎంతచిత్రం అల్లాలీల" అన్నాడు ఒక ముసలి సాహెబు నాలుగు ఈకెల గడ్డాన్ని ఆడిస్తో!

"ఏం చేశాం? వాళ్ళకేం అపకారంచేశాం? ఎందుకు మనపైన ఇంతకసి?" అని దిక్కుల్ని అడిగింది ఒక యవ్వనవతి. ఎన్నడూ పత్రికలు చదవవలసిన అగత్యం పట్టని పుణ్యవతి. తన ఎదుటుగా తన భర్తని కట్టి, తనని అవమానంచేసి, అతని గుడ్లని ఊడబెరికిన చిత్రహింస దృశ్యాన్నిచూసి కూడా బతికి వున్నానే అని ఆశ్చర్యపడే ఆ యువతి.

ఆ మూర్ఛపడ్డ ఆమె పిలుస్తోంది.

"యానేన్, టీ తీసుకురా." అని.

దాహం కాబోలు.

"చంపుతా. ఆలస్యం చేశావంటే—నా కొడుకుతోనుటే నీకు సల్లాపాలు?"

యాసేనూ, కొడుకూ—ఏ లోకంలో సల్లాపాలాడుతున్నారో తన భయంలేకుండా ఇప్పుడు.

నల్లటివాడు, భయంకరుడు, క్రూరుడు, కుదిచెయ్యి కొత్తగా తెగిన ఆమనుల్లా, ఎడంచేత్తో కత్తిపట్టుకుని వెర్రెత్తినవాడిమల్లే ఆరుస్తున్నాడు: "ఈ కత్తికి వెయ్యిమంది సిక్కుల్ని బలివ్వకపోతే నేను హుస్సేన్ బీబీకి పుట్టలేదు" అంటూ ఆటూ ఇటూ పరిగెత్తాడు.

పదిమంది ప్రాణావశిష్టులైన ముసల్మాన్ యువకులు ఆరిచారు ఆతనివెంట హీనస్వరాలతో.

"ఇదే అల్లామందు నా ప్రమాణం. ఈసారి మొదట నా కంటపడ్డ హిందూ సున్నాల్ని చంపకపోతే నా మొహం చూడకండి" అన్నాడు యూనస్.

"సెబాస్. సెబాస్" అన్నారు స్త్రీలు, నిప్పులుకక్కే కళ్ళతో ద్రౌపతీ అవతారాల్లాగ.

ఈ ముసలమ్మ మూర్ఖవల్ల నయే ఆలస్యానికి అతురత పడుతున్నారు తక్కిన మనుషులు: ఆ శ్రీమంతురాలి మరుకు నాలికవల్ల ఎన్నో ఏళ్ల ఊపిరాడని పక్క ఇంటివాళ్ళూ ఆమె పారేసిన ధర్మంతో బతికిన దరిద్రులూ కూడా.

"ఈమెకోసం ఆలస్యమైతే అందరం చస్తాం" అన్న గుసగుసలు.

ఆకలి, దాహం, గాయాలబాధ! ఎక్కడా శరణ్యంలేదు. ఎటు చూసినా అపాయం. అబ్బా, ఈ ప్రాణం నిలుపుకోవాలనే పట్టు!

నాలుగు పరకల గడ్డపు ముసలివాడు యోచిస్తున్నాడు!

"ఎట్లానూ మరణం తప్పదు మా అందరికీ, ఎప్పుడో కాదు, రేపో, ఎల్లుండో, శత్రువులన్నా చిత్రవధ చేస్తారు. కాకపోతే నీళ్ళలేక, తిండిలేక ఒక్కొక్కరమే దిగబడతాం ఈ ఎడారి మట్టిలో. కాని ఎంత ఆశ! ఎంత పట్టు ప్రాణం! ఆ చివరి నిమిషం వరకూ ఇట్లా నడవాలి. పోవాలి....భూన్యంలోకి అని తెలిసికూడా! ఈ నవాబు బతికితే మాత్రం... ఏం బతుకు? అంతా దగ్ధమయింది. ఇద్దరు అల్లుళ్ళు కూతురు తన కళ్ళ ముందు చీలికలైనారు. ధనం, మందిరం భస్మమైనాయి. కాని ఇంకా ఆశ. దేనికో ఈ ఆశ! అనుకుంటున్నాడు.

"అల్లా! అల్లా! ఎటువంటి వాళ్ళకు ఎట్లాంటి గతిపట్టింది ఒక్క-రోజులో" అని ఏడుస్తోంది ఒకమూల, ఒక ఆమె. యిరవై యేళ్ళమట్టి ధనవంతుల ఇంటో తీరిగ్గా తింటున్న బంధువురాలు.

ఎంత స్నేహంగా వున్నారు ఇన్నాళ్ళూ! వాళ్ళ పండగలకి ప్రతి పండగకీ, వాళ్ళు తగలబడా ఆ రాముడు, ఆ కృష్ణుడు వాళ్ళు చచ్చిన పండగలకి ధాన్యం, డబ్బూ ఇచ్చాడు మామ. ఈ హిందూ కాఫర్లలో ఎంత దుర్మార్గం, కుచ్ఛితం—అదేదో పేపరు చదువుతాట్ట ఆ ధీమసింగ్, రహస్యంగా వినిపించాడు తక్కినవాళ్ళకి. రెచ్చకొట్టాడు...." అంటున్నాడు ఒక చెంపతెగిన హస్సాన్.

"తురకవాడు అనేవాడు లేకుండా హిందూదేశం వూడ్చిపెయ్యాలని ప్రతిహిందువుడి లోలోపలా—అని చదివాం కదూ పత్రికలో!" అన్నాడు జాగిర్‌దార్.

"ఇంకా ఎంతమంది ముసల్మానులు—ఎన్ని వేలూ లక్షలు..."

"అవునయ్యా! వాళ్ళ దేశంలోకి వొచ్చి, వాళ్ళని నరికి ఆక్రమించుకుని, వాళ్ళ భూసారాన్ని తిన్న పాపఫలం అనుభవించవొద్దూ!" అన్నాడు నాలుగుపరకల గడ్డం ఆయన.

వాళ్ళ భూమి? వాళ్ళ దేశం!" అని మూలిగాడు రక్తం కారు

తున్న ముక్కు-తో ఒక యువకుడు. ఆ ముసలి తురకను నరికేటట్టు చూస్తో.

"ఎందుకు అసలు ఈ తగాదా! మనకీ వాళ్ళకీ అందరికి చోటు లేదూ?" అంది ఒక యవ్వనం ఆడ్డిపోయిన నౌకరిపిల్ల.

చల్లనిగాలి వీస్తోంది. రాత్రికి చలిగాలి అవుతుంది. ఎక్క-డా ఒక్క-ఆర్డుకూడా కనిపించదు. ఎల్లా రాత్రి గడపడం!

సూర్యుడు ఎర్రనౌతున్నాడు.

సూర్యుడొక్క-డే వాళ్ళకి దిక్సూచి, పడమటగా పోవాలి మహమ్మదీయ రాజ్యంలోకి.

ఆ పడమట మన ముసల్మాన్ రాజ్యమా! వాళ్ళు మనమీద దయగా వుంటారా!" అంది సౌందర్యవతి.

"ఆ" అన్నాడు దీనంగా అన్న.

కాని అందరికీ సందేహమే.

ఎవరో ఆ ముసల్మానులు, వీళ్ళని ఆదరిస్తారని ఎందుకు తలవాలి. తినడానికి గోధుమలు లేని కాలంలో:

రైలుకీ, కాలవకీ దూరం వాళ్ళ పల్లెటూరు. లోకంలో ఏం జరుగుతోందో దూరంగానన్నా తెలీదు వాళ్ళకి. ఎక్క-డో లండన్‌లో ఢిల్లీలో జరిగే సంభాషణ ఫలితాల్ని అనుభవించడం తప్పితే.

"ఆసలు సరైన దోవన పోతున్నామా?"

మంచి సందేహం వొచ్చింది. ఆ సందేహాన్ని గట్టిగా రానిస్తే ఇంకేంలేదు. ఇక్క-డ చావడమే మంచిది.

"పడమట అదేగా? అటే పోతున్నాము" అని సూర్యుడి కేసి చూస్తున్నాడు. ఆ పెద్ద ఎఱ్ఱపడే సూర్యుడికేసి యీనఫ్.

"చూడు చూడు....అదేమిటి వీదో గుంపు! హిందువులు, హిందువులు!" అని అరిచాడు వాళ్ళ ఇంటి కావిలివాడు.

గుంపులో కల్లోలం. ఈ కొత్త ప్రాణాలతో బతకనీరు గావును. మెహరీనిస్సా. ఇంతవరకు రహస్యంగా వుంచిన తన ప్రేమను దాచుకోడం మరచిపోయి అమనుల్లాను కావిలించుకుని వొణుకుతోంది.

దిగులుగా, స్థిరంగా పడమటికేసి చూపే యజమాని వాళ్ళని కావిలించుకొని ఏడుస్తున్నాడు సిద్ధీ. "ఏం చెయ్యను? మీ కోసం ఏం చెయ్యను?" అంటున్నాడు మూలుగుతో!

పైగా వీళ్ళ వెనకగా తూర్పునించి ముగ్గురు మనుషులు వొచ్చారు. ముగ్గురూ యువకులు. బుజాన మూటలు వేసుకుని నవ్వుకుంటో వొస్తున్నారు బీడీలు కాలుస్తో. వీళ్ళతో కలిసిందాకా ఎవరూ చూడలేదు వాళ్ళని. ముసలమ్మ ముందు చూసింది వాళ్ళని.

"అరే, అరే, చూడండి" అని అరిచింది భయంతో.

వాళ్లు ముసల్మానులని గుర్తించారు.

"ఎక్కణ్ణించి?" అన్నాడు హస్సాన్.

"లాహోరు."

"ఎక్కడికి?"

"ఏట్లోకి" అని చేదుగా నవ్వాడు వాళ్లలో పొట్టివాడు.

"మీరో?" అన్నాడు ఇంకో అతను.

"అల్లా చెప్పు తీసుకు కొట్టారు మమ్మల్ని, హిందూ సువ్వర్లు తరిమిన కుక్కలం" అన్నాడు సిద్ధీ!

"అవును. దేశమంతా ఇంతే—ఇదే హత్యాకాండ, ముసల్మాన్ పురుగుని బతకనివ్వ తలుచుకోలేదు హిందూ ప్రభుత్వం" అన్నాడు లావాటి వొస్తాదు!

మూడో అతను ఆశతో ఆడవాళ్ళకేసి చూస్తున్నాడు.

"లాహోరులోనూ అంతేనా?"

"దేశమంతటా ఆసేతు హిమాచల పర్యంతమూ అని చెప్పలేదా?"

"మరి ముసల్మాన్లు ఏం చేస్తున్నారు? మనకింక దిక్కులేదా?"

"ఉండండి, ఉండండి. ఎంతకాలం నిద్రపోతాడు దేవుడు?"

"ఈలోపల మనకి ఎక్కడ రక్షణ!"

"పదండి, పోతున్నారుగా పాకిస్తాన్, పాకిస్తాన్ జిందాబాద్!" అని అరిచారు ఆ ముగ్గురూ.

"పాకిస్తానేమిటి? అంబోంది వెనకనించి పెద్ద ఇల్లాలు. నగలూ, బిందెలూ, చీరెలూ, అత్తర్లూ, గేదెలూ, కూర్మాలూ మాత్రమే లోకమంటే అర్థం ఆమెకి మొన్నటివరకూ.

"గాంధీ, నెహ్రూ, పటేల్ ముగ్గురు సైతాన్లు ముసల్మాన్ రక్తం తాగుతున్నారు. ఏ పూర్వోనైనా సరే కాదాదగ్గిర వొప్పగించిన ప్రతి ముసల్మాన్ తలకీ వంద రూపాయలు బహుమాన మిస్తున్నారు" అన్నాడు ఆ కొత్త పొట్టిమనిషి.

ఒక్కపెట్టున ఆక్కడి గుంపంతా రొమ్ము బాదుకుని గోలుమని ఏడ్చారు.

ముందు సూర్యుడి బింబంలోనుంచి ఆ గుంపు దగ్గిరగా నడిచి వొస్తోంది.

"సీళ్లు ఉన్నాయా?" అని ముఖం అవతలికి తిప్పుకుని అడిగింది ఆ కొత్తవాళ్ళని ఏడ్చి గొంతుకి ఎండి ఒకామె; అందరికన్న బిగ్గరగా ఏడ్చిన ఆమె.

స్త్రీలు ముసుగులు వేసుకోడం కూడా మరచిపోయారు. పర పురుషుల ముందు.

"ఇక్కడే నది వుండాలి; ఇక్కడ ఆగారేం? ముందుకు రండి" అన్నాడు ఆ ముగ్గురిలో లావాటి మనిషి.

"రాత్రి ఆక్కడే విశ్రమించవొచ్చు" అన్నాడు రసికుడు.

"ఇంకా ఎంతదూరం పాకిస్థాన్ ?"

"దగ్గిరే, రండి, రేపు సాయంత్రంలోపల...."

ఎదురొచ్చే గుంపుని చూసాడు "లూలా" మాట్టాడే అతని బుజం మీద చెయ్యేసి.

చాలా పెద్ద గుంపు.

"ఎల్లాగూ తప్పదు. రండి ఎదురు పోదాం" అన్నాడు లావాటి వాసాద్.

ఆడవాళ్ళని బాగా వెనకగా వొదిలి ముందు నడుస్తున్నారు మొగ వాళ్లు.

భూమిదృష్టిని వొదిలి సూర్యుడు మబ్బులకి రంగులు వేసే ఆటలో నిమగ్నుడై నాడు.

సమీపిస్తున్న గుంపు దూరంనుంచే వీళ్ళనిచూసి "ముసల్మానులు !" అని అరిచింది.

వెంటనే ఆ అరుపుతో కలిసి "కాఫర్లు !" అని అరిచారు ముసల్మాన్లు.

ఒక్క నిమిషంలో వొస్తున్న హిందువులగుంపు తాము మోసు కొస్తున్న మూటల్ని, గేదెల్ని, కుక్కి-మంచాలలో మనుషుల్ని కిందపారేసి ఇటూ అటూ పరుగెత్తింది. ఆడవాళ్ళతోసహా, తిండిలేక, రెండురోజుల నుంచి ఎండిన ముసల్మానులు, చప్పన వీమూలనించో, మూలగల్లోంచి, క్రోధాన్ని, బలాన్ని పైకిలాగి ఒక్కదూకున వెంబడించారు పెద్ద పెద్ద అరుపులతో.

యూసఫ్ మొదట రక్తబలిని అర్పించాడు. అస్తమిస్తున్న అరుణ కిరణుడికి, కాషాయమైన బురకావేసుకున్న ముసలిగడ్డపు బికారిని వెనక నించి తరిమి, అతని చేతిని పట్టుకు పరిగెత్తుతున్న కన్యనైనా గమనించక కత్తితో బుజంపైన కొట్టి కృతఘ్నుడైనాడు.

"నాన్నా" అని అరిచి కన్య ఆ ముసలి నెత్తురులో తడిసింది.

తన పరుగునైనా ఆపక ముందుకు పరిగెత్తాడు తక్కిన శరణార్థుల కోసం యూసఫ్.

చూస్తుండగా నుడిగాలికి ఎగిరిన ఆకుల మల్లే రెండు గుంపులూ మాయమైనాయి. చెల్లా చెదురై ఒకరి నొకరు తరుముతో.

నేలతోపాటు గాలికూడా కాంతిలో ఎఱనయింది.

అరుపులు దూరంనుంచి....

నాలుగు పరకల గడ్డమతను పడిపోయిన ముసలి భిక్షకుడి దగ్గిరికి వొచ్చాడు విచారంగా. ఆకాశాన్ని ఏమీ ఎరగని గాజుకళ్ళతో చూస్తున్నాడు కాయుతున్న నెత్తురులోపడి ఆ దిక్కుమాలిన ముదుసలి.

"నాన్నా, నాన్నా" అని అతని రొమ్ముమీద పడి రొమ్మదర ఏడుసోంది ఆ పిల.

ముసల్మాన్ స్త్రీలు అరుస్తున్నారు! "చంపండి. చీల్చండి, వీళ్ళకి దేవుడులేడు. గుండెల్లేవు. మనుషుల్ని. పసిపిల్లల్ని పీక్కుతినే సైతాన్లు" అంటో ఏడుస్తో.

ఒక రై జుట్టు విరబోసుకుని "రండి రండి" అంటో దూకింది వొళ్ల పరిగెత్తి వొదిలిన ఆ కుక్కి-మంచాలమీదికి. ఒకదాంటో ఒక ముసలిరోగి, వెనక వదలలేక కొడుకూ, అల్లుడూ, ఎనభైపైళ్ళ మంచంలో పేసి, తీసు కొచ్చిన ముసలమ్మ, ఒక మంచంలో కాలు తెగిన వదహారేళ్ళ యువకుడు, మూడో దాంట్లో బాలింత. ఆమె పాపతోపాటు తక్కిన తల్లుల ముగ్గురు పిల్లలు.

ముసల్మాన్ స్త్రీల కళ్ళలో, గోళ్ళలో, రెండురోజుల కిందటి దృశ్యపుదారుణార క్తపుచారలు. కాకులమల్లే, రాబందులమల్లే అరుస్తో వొచ్చి పడ్డారు. ఆ నిస్సహాయుల్ని పీకారు. కళ్ళు పెరికారు. ఆ యువకుడు చప్పన తనమీదపడ్డ ఇద్దరు యువతుల పీకలూ నులుముతున్నాడు.

ముగ్గురు స్త్రీలు బాలెంతపైన పడ్డారు. ఆమె బలహీనంగా పీకుతోంది వాళ్ళ మొహాల్ని. పసిపిల్లలు చిరుసవ్వులు నవ్వారు ఆ అందమైన ముసల్మాన్ స్త్రీల ముఖాలుచూసి.

చల్ల గా ప్రశాంతంగా వాయువు వీస్తోంది. పిల్లల్ని నలిపి విసిరి పారేసింది నలుగురపిల్లలమాత. తనముందు మొన్న కెవ్వుమని అరిచి చచ్చిన తన శిశువు ముఖం తలుచుకుంటో.

పారిపోయిన హిందువుల్లో ఒక అతను ఎటునించి తప్పించుకుని వొచ్చాడో చప్పున యీ ముసల్మాను స్త్రీలమీద పడి, ఇటూఅటూ కొట్టి పరిగెత్తాడు వాళ్ళ రక్షణార్థం వొస్తున్న జాగీర్దారుని చూసి, జాగీర్దార్ కత్తి విసిరి అతని వీపున పెద్ద రక్తపుచారగా నరికాడు.

ఈ లోపల నాలుగు పరకలగడ్డం సాయెబు దెబ్బతిన్న భిక్షకుడితో ఆ పిల్లతో మాట్లాడుతున్న వాడు అటువొచ్చిన జాగీర్దారుని రమ్మని సైజ్ఞ చేశాడు. ఆ మైదానానికంతా ప్రభువై న రాజకీయితో, ఎర్రనికత్తి, గొప్ప వొంటిచాయ, అరుణిమ విశాలనేత్రాలు, నల్లటిగడ్డం, ఆజానుబాహువు, అతను వెళ్ళి నిదానంగా వింటున్నాడు ఆ జాగీర్దార్, హిందువులకు జరుగుతున్న శాస్తికి ఉబ్బొంగుతో.

"ఎందుకు మమ్మల్ని కొట్టారు? ఎందుకు చంపుతున్నారు? మేము మిమ్మల్నేం చేశాము?" అంటున్నాడు గడ్డమాడిస్తో దెబ్బతిన్న ముసలి భిక్షకుడు.

"ఓరీ ద్రోహీ! అబద్దాలకోర్? ఎంతమంది ముసల్మానుల్ని నరికావురా? మమ్మల్ని బతకనీరటగా, తురకవాణ్ణి లేకండా వూడుస్తా రటగా? ఏంచేశారా? రా, వొచ్చిచూడు మావూరు, చూడు ఆ ఆడవాళ్ళని. చూడు ఆ పిల్ల ల్ని!...." అంటో ఓ తన్ను తన్నాడు. చచ్చే ఆ ముసలివాడి డొక్కలో.

"హేమా? హేమా?"

"మీరే! నువ్వే! నీ వాళ్ళే! నీ కుక్కలే.

"లేదు. ఈశ్వరసాక్షిగా లేదు. మే మేమెరగం ఒక్క హిందు వుడూ ఏమీ చెయ్యలేదు...."

నవ్వుతున్నాడు పడమట అస్తమించే సూర్యుడు, తూర్పు వేపు సుబ్బుల్లో మొన్నటి ముసల్మాన్ రక్తపు ఎరుపుచూసి.

"మహమ్మదీయులే, హిందువుల వూళ్ళపై పడ్డారు. ఆడవాళ్ళని ఎత్తుకుపోయారు. మొగవాళ్ళని నరికారు. నా కొడుకుని నాయెదుట నిలువునా మంటపెట్టి కాల్చారు. ఏం చెయ్యలేదు మేము, దైవసాక్షి ఏమెరగం."

"నిజమా! ఎక్కడికి పోతున్నారు?"

"తూర్పుకి హిందూ పంజాబుకి."

"హిందూ పంజాబా! పంజాబంతా ఒకటికాదా?" అన్నాడు నాలుగు పరకల సాహేబు.

"కాదుట. అందుకనే ఈ ఘోరం. నరుకుతున్నారు. హిందూపురుగు లేకుండా నరుకుతున్నారు. "

"నాన్నా! నాన్నా!" అని యేడుస్తోంది కన్య. ఆమె కంఠం చుట్టూ వున్న ముసలివాడిచెయ్యి వేళ్ళాడుతోంది. కళ్ళకి పొరలు కమ్ముతున్నాయి.

"సాహెబ్ నా మాటలు నమ్మండి, మమ్మల్ని ముసల్మానులు తరిమి వెళ్ళకొట్టారు. మావూరికంతా మేమే మిగిలాం....మమ్మల్ని చంపారు. మీరు. మీకేం అపకారం చేశాం? మీరు మాత్రం ఏం చేశారు? కర్మ. కర్మ, కర్మ...."

ఒక్కనిమిషం ఊపిరి తీసుకుని, జాలిగా కూతురివంక చూశాడు.

"సాహెబ్! దైవం నిన్ను దీవిస్తాడు, నేను పోతున్నాను. ఒక్క సహాయం చెయ్యి, నీ పాదాలు పట్టుకుంటాను. ఆ కత్తితో నా కూతురు తల నర్కకు!"

విస్మితుడై, నిస్తబ్దుడై చూశాడు జాగీర్‌దార్.

"ఏమిటి! ఎందుకు? ... నిజమా నీ మాటలు?"

"నిజం కాకపోతే, మావూళ్ళు వొదిలి ఎందుకు ఇట్లా వొస్తాం. దైవసాక్షి నమ్మండి."

ఎందుకు హింసించారు ముసల్మాన్లు మిమ్మల్ని!"

"ఏమో! మాకేంతెలుసు? మొగవాళ్ళందరూ పొలానికిపోయారు. వొచ్చిపడ్డారు. దోచుకుపొండి, తీసుకుపొండి అన్నారు ఆడవాళ్ళు, హర హరా! ఏం చెప్పను. పసిపిల్లల్ని మానభంగం చేశారు. గుర్రాలమీద వేసుకు తీసుకుపోయారు, ఆరుస్తున్న ఆడవాళ్ళని. ఇళ్ళ మంటలుచూసి పరిగెత్తు కొచ్చారు మొగాళ్ళు. అప్పటికే పోయినారు ముసల్మాన్లు, మొగాళ్ళకోసం మళ్ళీ వొస్తామని బెదిరిస్తో. మమ్మల్ని ఆడక్కుండా, పలకరించకండా, ఇల్లా మీద పడ్డారు మీరు. మీముఖం చూస్తే నాకు గౌరవం కలుగుతోంది. ఎందుకు మనుషులు అకస్మాత్తుగా ఇట్లా పులులూ, తోడేళ్ళూ ఐనారో తెలీదు....దీన్ని చంపండి. నా చేతులలో బలముంటే నేనే చంపుదును. ఎల్లాగో రక్షించుకు వొచ్చాను దీన్ని, నా కాలం మూడింది. ఎవరుదిక్కు దీనికి? వొస్తారు మీ వాళ్లు....వాళ్ల వొచ్చారా, నా ముత్యాన్ని, నా కూతుర్ని....నేనూ, చూశాను ఆడదాన్ని ఏం చేస్తారో!"

వీడ్చాడు.

చప్పన జాగీర్దార్ ముసలివాడి రొమ్ముమీదపడి ఏడ్చాడు.

"దాదా భయపడకు. అల్లామీద, కొరాన్‌మీద, ప్రమాణం చేస్తున్నాను, నేను మాట ఆడి తప్పను. నా కంఠంలో ప్రాణం వుండగా నీ కూతురుకి ఏ ఆపదా రాదు.

"దాని మతం...."

"ఏం భయపడకు. నీ కూతురు నాకూతురు, నా హిందూకూతురు." అన్నాడు.

ఆకాశంలో పువ్వులు నవ్వాయి.

నాల్గుపరకల తురకతను ఒక్క- అరుపు అరిచాడు. ముసలివాడి చిఘరిసరకల్ని దిగులుతో చూస్తూన్న జాగీర్దార్‌మీద దూకాడు ఒక పీల యువకుడు ఒక నాటుబల్లెం పట్టుకుని, జాగీర్దార్ చప్పున వెనక్కి-తిరిగాడు. బల్లెం అతనిభుజాన్ని కొంచెం పక్క-గా దూసుకుపోయింది. చొక్కా ఎర్ర పడ్డది. ఆ ఒక్క- హిందువుని మెడపట్టుకుని "ఏంచేద్దాం" అన్నట్లు చూస్తు న్నాడు ఆతను.

చచ్చిపోతున్న ముసలి ఆతను "భగవాన్" అన్నాడు.

జాగీర్దార్ బల్లెం దూరంగా పారేసి, హిందువును వొదిలి "ఇస్లాం" అన్నాడు.

క్రమంగా పరుగెత్తినవాళ్ళు ఇద్దరు ముగ్గురుగా చేరుకుంటున్నారు పారిపోయిన హిందువుల్ని లాక్కు-ని. కొందరు దోవలో వాళ్ళని జుట్టు పట్టుకుని తంతున్నారు. నడవలేనివాళ్ళని యీడుస్తున్నారు కిందపడేసి.

బాగా సాయంత్రమయింది హిందువులు మూలుగుతో, బెదురుతో, విరోధులవంక చూస్తో పడివున్నారు కుప్పగా మైదానం మధ్య.

"ఏంచేద్దాం వీళ్ళని!" అన్నాడు అమానుల్లా.

పసిపిల్లలు బలహీనంగా "కేవు కేవు" మంటున్నారు.

"అయ్యా, హుజరత్, నన్ను చంపెయ్యండి. బాధ భరించలేను" అన్నాడు కడుపులో కత్తిపోటుతిన్న మనిషి.

"నిన్ను? నిన్ను చంపుతామా? ఆప్పుడే! పాపభయ్యదా— చెక్కు-తాం నిన్నూ, నీవాళ్ళనీ, మా ముసలివాళ్ళనీ, పసిపిల్లల్నీ నరకడమనుకున్నావా? అనుభవిద్దురుగాని, రాత్రంతా ముక్క- ముక్క-లుగా నరికి బలిపెడతాం చచ్చిన మావాళ్ల ఆత్మశాంతికి."

"మేమా? మే మెవరిని నరికాం?" అన్నారు నలుగురు, ముగ్గురు.

"వీళ్ళనా, వీళ్ళని ముందు చర్మం వొలవండి. వాళ్ళ మూటల్లో ఉప్పు కారం ఉందేమో తియ్యండి" అంది ముసల్మాన్ ముసలమ్మ" దవడచీలిన మనిషి కష్టంగా,

"నన్ను చంపెయ్యి, చంపెయ్యి" అని పక్కనున్న మనిషిని అడుగుతున్నాడు దొక్కలో పోటుతిన్న కాందిశీకుడు.

"చూడు, దయలేదా? కొడుకా, నిన్ను నా చేతుల్తో పెంచాను. నన్ను తగలేస్తావనుకున్నాను. ఒరే నీ చేతులతోనే చంపు. భరించలేను ఈ బాధ. నీ కడుపున...." అని ఆగాడు, తన కొడుకు మాత్రం ఎక్కడ మిగులు తాడు ?

జాగీర్‌దార్ ఆజ్ఞకోసం కాచుకుని ఉన్నారు గావును. అతని దృష్టి వీళ్ళమీద లేదు. తన హర్మ్యం, తన తోటలు, తగలబడ్డ తన ఊరు, తన కళ్ళెదుట చచ్చిన తన పిల్లలు... కసి, కసి, కసి... ఎట్లా ఆ కసిని భరించడం? కసిని చూపడానికి మనుషులు దొరకడంతో ఆ కసి విజృంభించింది. బలి తీసుకోకపోతే కసిదేవతకి శాంతిలేదు.

కాని, ఆ పెద్ద మైదానం, మతం, కులం, వివక్షత లేకుండా అందర్నీ కలిపే గాలి, ఆకాశంనించి దేవతలు భూమికి వర్షించే శాంతమైన సంధ్యాకాంతి, ఇంక వేరు ప్రాణి కనపడనిచోట, ఈ కూడుకున్న ప్రాణుల మధ్య మిగిలిన మానుషత్వం, సోదరత్వం ఏమూలో వాళ్ళ హృదయాలలో అడుగునించి ఏం పని చేస్తోందో ఎవరికి తెలుసు? ఈ కాందిశీకులు నిర్దోషులనీ, ఎవరినీ చంపలేదనీ, తమకి ఘాతకం చేసినవాళ్ళకీ, వీళ్ళకీ ఏ సంబంధమూ లేదనీ, ఎక్కడో ఆలోచనల మడతలలో చీకట్లో స్ఫురిస్తోంది గావును.

కాని, కసి....కసి.

"నీళ్లు, నీళ్లు" అంటున్నాడు దొక్కలోనించి నీళ్ళమళ్లే కారుతున్న నెత్తురు మనిషి. కాలు తెగిన కొడుకు పాక్కుంటూ వెళ్ళి నీళ్ళ తోలుతిత్తి తండ్రి నోటి కందిస్తున్నాడు.

ఆ దృశ్యంతో చప్పన మేలుకుంది తురకలలో నీటిదాహం, రక్త దాహం. చప్పన యూసఫ్ ఒక్కడూకుతో ఆ కొడుకుమీద పడి నీళ్ళతిత్తిని లాక్కుని తన నోట్లో పెట్టుకున్నాడు. దాంతో అందరికీ రేగింది నీళ్ళవెర్రి. ఇంకా ఆ తండ్రి నీళ్ల కోసం నోరుతెరుచుకునేవున్నాడు. రక్తం గడ్డకట్టిన కళ్లని తెరవడం చేతకాక.

ఆడవాళ్ల తోసహా "నీళ్ళు, నీళ్ళు," అంటో తోసుకుంటో కిందపడి వున్నవాళ్లని తొక్కుతో, తంతో ఏ ఆలోచనా లేకుండా, తల్లి కూతుళ్ళు, పెద్దలు, పసిపిల్లలు ఎగపడ్డారు. జాగీర్‌దార్ యూసఫ్ దగ్గిరికి వెళ్లి చంప మీద కొట్టి, ఆ తోలుతిత్తి తీసుకున్నాడు. తన తండ్రేనా కొట్టింది అని విభ్రమపడి నుంచున్నాడు యూసఫ్, కోపం అవమానం మండిపోతో. జాగీర్‌దార్ కష్టంతో వొంగి నీళ్లడిగిన కాందిశీకుడి నోట్లో నీళ్లపోశాడు. ఆ తిత్తిని ఆట్లా పట్టుకుని నుంచున్నాడు ఆలోచిస్తో.

సూర్యుడు అస్తమించాడు. ఆకాశం ఎరుపు పోయింది. ఆ చీకట్లో ఆ తిత్తిని పట్టుకుని జాగీర్‌దార్ అమితంగా బొన్నత్యాన్ని బొందినట్టు ఫీలయాడు. కారణంలేకుండా అందరి కళ్లూ అతనిపై నిలిచాయి. దేవత్వమే అతని కళ్లలో మెరిసినట్లయింది.

రెండో ముసల్మాన్ ముసలమ్మ, జాగీర్‌దార్ పినతల్లి, "అయ్యో, నా కొడకా!" అని ఒక్క అరుపు అరిచింది. ఆ అరుపు సిగ్నల్ ల్లాగు తురకలు అమాంతం, నిరాయుధులై న హిందువుల మీద ఆర్తులై, కింద పడివున్న దౌర్భాగ్యులపైన విరుచుకపడ్డారు. దబదబ బాదేశారు. అరుపులు వీడుపులు, రక్తం, జాగీర్‌దార్ ముందున్న స్త్రీ తన నోట్లో నుంచి దెబ్బకి రాలిన పళ్ళని రక్తంతో ఉమ్మేస్తోంది. ఆమె పక్క కుర్రాడు, ఎందుకు ఎవరు తనని కొడుతున్నారో అర్థంకాక. "నాన్నా నాన్నా" అని అరిచాడు. ఆ నాన్న నడుంమీద తగిలినదెబ్బతో స్పృహ తప్పి పడ్డవాడు తెప్పరిల్లుతో, "నాయనా, సుమేర్" అని హీనంగా అంటో

మళ్ళీ పడిపోయాడు. ముస్లిం అడవాళ్ళు కడుపులుతున్నారు తమ గర్భశోకాలకి, రక్తంతో శాంతి తెచ్చుకుందామని.

"ఆగండి" అని ఆంబోతురంకె వేశాడు జాగీర్‌దార్.

ఒక్క నిమిషం అతను గమనించలేదు ఏం జరుగుతోందో. ఈ దృశ్యం అలవాటైపోయింది. ఎవరి నెవరు నరుకుతున్నారో నిజంగా ఇదీ జరుగుతోందో, కలో, ఈ రెండు రోజుల్లో ఇంతరక్తం తాను చూడడం నిజమో, కాదో అర్థంకాని స్థితిలో పడివున్నాడు ఇంతసేపూ.

జరుగుతున్న ఘోరం అర్థమయిం తరవాత "భేష్" అంది అతని లోపలి కసి. ఆ కసినిమించిన తన సహజ ఔన్నత్యాన్ని, న్యాయాన్ని, పావనీతిని అతను ప్రయత్నించి పైకి తెచ్చుకుని అరవాల్సి వొచ్చింది.

చప్పన అగారు.

కాని, అమానుల్లామాత్రం తదేకదీక్షతో, శస్త్రవైద్యుడివలె, తన బాకుతో, అప్పుడే పమిట వేసుకున్న బాలికని కిందతోసి, కనుగుడ్లని తాటెమంజలలాగు పైకి పెకలిస్తున్నాడు. జాగీర్‌దార్ ఒక్క గంతువేసి ఒక్కతన్నుతో అమానుల్లాని పక్కకి పడవేశాడు.

"వినండి, ఆగండి, మనం చేస్తున్నపని ఘోరం. వీళ్ళు మనకేమీ అపకారం చెయ్యలేదు. ఏ ముస్లింకీ హానిచెయ్యలేదు. వీళ్ళని ఎందుకిట్లా హింసిస్తున్నాము మనం? మనపిల్ల ల్ని నరికింది వీళ్ళా! మన ఇళ్ళని కాల్చింది వీళ్ళా?".

ఆగాడు.

"వీళ్ళవాళ్ళె."

"ఈ హిందూ సువ్వర్లే"

"చాతనైతే వీళ్ళు మనల్ని నరక్కుండా వొదలుతారా?"

అన్నారు యోధులు.

కాని వాళ్ళకంతంలో ద్వేషబలం నన్నగిలింది ఆలోచనలతో కసి కొంత తీరడంచేత.

చీకటి నాలుగు మూలల్నించీ పైకిలేచి ఆకాశాన్ని అలుకుతోంది. శనేశ్వరుడు నెత్తిమీదనించి తొంగిచూస్తున్నాడు. పక్క-ల్నించి కీచు కీచు మంటున్నాయి పురుగులు పొదల్లో.

"చూడండి, ఒకవేళ మనకన్న బలవంతులై యీహిందువులు మననే ఇట్లా హింసించారనుకోండి. ముసల్మానులమనే కారణంతో. మనకే మని పిస్తుంది? "హిందువులవల్ల ఇంత హింసపడి, దిక్కు-లేక ఎడారినపడ్డ నిర్దోషుల్ని మనని, ఎవరో ముసల్మానులు వారిని హింసించారని, మనల్ని అన్యాయంగా మూర్ఖులై చిత్రవధ చేస్తారా ఈ హిందువులు అని వీడ్చి వుండమా?" అన్నాడు నాలుగుపరకల గడ్డమతను.

క్రోధం కింద, బాధకింద, మూర్ఖపు చీకట్లకింద అణగివున్న న్యాయ భావం చాలాగట్టిగా, ఆలోచల్ని చీల్చుకుని తలెత్తడం ప్రారంభించింది. ఏదో దయ, సానుభూతి, తాముచేసిన పనికి సిగ్గు—ఇట్లా నుంచని చూస్తు న్నారు. ప్రతివారికీ ఏదో పరిహారం చెయ్యాలని, దయ చూపాలని, సోద రత్వం కలుపుకోవాలని అనిపిస్తోంది. కాని, కార్యరూపంలోకి తీసుకు రావడం ప్రతి వారికి అభిమానమయింది.

పూర్తిగా చీకటయింది హిందూ ముసల్మానుల రూపం భేదం కూడా తుడిచేసి దయతో ప్రాణికోటిని ఐక్యంచేసింది అంధకారం.

కిందపడేసి కొడితే దిగ్మతిరిగి సగంప్రాణం పోయిన హిందూ పసి పిల్ల తెలివొచ్చి బిగ్గరగా ఏడ్చింది. మూలుగుల శబ్దాల్నిమించి, చప్పున చాంద్‌బీబీ ఆ పిల్ల నెత్తుకుని, రెండు రోజులనించి తాగడానికి పిల్ల లేని తన స్తనాన్ని యీ తల్లిలేని హిందూపిల్ల నూట్లో పెట్టింది. ఆ గొప్ప నిర్వాజమైన అనురాగంతో, ద్వేషపుగట్లు తెగినట్టు, ముసల్మానులు దెబ్బతిన్న హిందులపై పడి, కట్టుకట్టేవారు, గాయాలు తుడిచేవారు,

ఆ తిత్తిలో నీరు కొంచెం, కొంచెం. తాగించేవారు— ఆ దృశ్యం నక్షత్రాల వెనుకనించి దేవతలే సఫలతతో చూస్తున్నారనిపించింది.

"నిన్నిక్కడ కొట్టానా?"

"కాలు విరిగిందా? ఫరవాలేదు, నయమవుతుంది."

"ఏడవకు. దేవుడున్నాడు. భారం అతనిమీద వెయ్యి."

మోసుకునిపోయి మెత్తని స్థలాల పడుకోపెట్టే ముసల్మానుల మెడలచుట్టూ చేతులువేసిన హిందువుల్నిచూస్తే, ఆ వైరం, ఆ ఘాతుకం వృత్త దుస్వప్నంలాగు తోచింది.

రాత్రి పదింటికి చల్లగా చంద్రోదయమయింది. చచ్చిపోయిన భిక్షకుడికన్య, జాగీర్‌దార్ కాళ్లపడుతోంది. దోలీలో తీసుకొచ్చిన హిందూ యువకుడికి స్మృతివొచ్చింది, ఆ చల్లగాలికి. ఆతనికి ఓ కాలు పూర్తిగా విరిగిపోయింది వాళ్ళవూళ్ళో దెబ్బలాటల్లోనే. అతన్ని ఇన్ని మైళ్ళు మోసుకొచ్చారు. అతను కళ్లతెరిచి ఈ దృశ్యాన్నంతా వింతగా చూశాడు.

"దాహం, దాహం."

అమానుల్లా ఒక్కరవ్వ నీళ్ళిచ్చాడు.

"ఇంకలేవు" అన్నాడు.

"ముసల్‌మాన్" అన్నాడు యువకుడు.

"మా నాన్న ఏడీ!" అన్నాడు మళ్ళీ.

"ఇక్కడ వున్నాను నాయనా" అన్నాడు కొంచెందూరంనించి తల పగిలి మరణిస్తున్న తండ్రి.

"వున్నావా? ఇంకా వున్నావా?" అన్నాడు క్రూరంగా కొడుకు.

"తెల్లారేటప్పటికి వుండను."

"ఏమిటి? పీక్కైవధ?" అన్నాడు యువకుడు.

చెప్పారు సంగతి.

"బాగా జరిగింది. ఎంత బతిమాలి చెప్పాను మీకు. ఇళ్ళవాకిళ్ళను వొదిలి కదలవొద్దని. ఎందుకు ఆదేశించాడో నా గురువు, సర్వజ్ఞుడు. ఆయన మాటకి బద్ధలంకావడమే మనకేమమన్నా? స్పృహతప్పిన నన్ను మోసుకొచ్చారు ఫలితం అనుభవించారు" అని పళ్ళకొరికి వీడవడం ప్రారంభించాడు.

"గురువేమిటి?" అన్నాడు హుస్సేన్.

ఇంకోఆయన అంటున్నాడు. ఆ యువకుడి బావ "గాంధీ" ఆ గాంధీని చూడనన్నాలేదు మావాడు. కొడుతున్నా, కాలుస్తున్నా, ప్రతీకారం కూడదన్నాడట ఆయన. మావూళ్ళోకొట్లాటల్లో శాంతం, శాంతం అంటూ అడ్డంవెడితే కాలు విరిచారు వీడికి. వాణ్ణి విడవలేక, కుక్కి-పనారీలో బుజాలు పడిపోయేట్టు. ఇంతదూరం తీసుకొస్తే. మధ్య దోవలో మమ్మల్ని తిట్టి దాంబోంచి దూకాడు గురువు ఆజ్ఞ అంటూ. ఎక్కడవున్నవాళ్ళు అక్కడే చావండి. కాని కదలవొద్దన్నాట్ట, వీడి గురువు. చిన్నప్పుడు "కాసబియాంకా" పాఠం చదివాం. ఆ గతే పడుతుంది ఇల్లాంటివాళ్ళకి, అని వాడి ధోరణి."

"గాంధీ తిరిగి హింసించవొద్దన్నాడా? మరి ప్రతి మునల్మాన్ తలకీ వందరూపాయలు బహుమానం ఇప్పిస్తున్నాట్ట?" అన్నాడు జాగీర్‌దార్.

"ఆఁ, ఆఁ, ఎవరు ఆ మాట అన్నది? వాడి తల బద్దలుకానూ— వాడి నాలిక పీలికలుగానూ. ఎవరు అన్నది?" అంటూ లేవబోయి కూల పడ్డాడు యువకుడు.

"శాంతం, శాంతం" అన్నాడు జాగీర్‌దార్.

నివ్వెరబోయి చూశాడు ఆ యువకుడు గడ్డపు జాగీదార్నీ. కాళ్ళ పట్టే యువతినీ, ముసల్‌మాన్ నోటినించి శాంతం ఇస్లాం!

"అవును. ఈ కేకలూ, ఈ క్రోధం, తన మంచి పేర్లుకోసమైనా సరే, అపరాధమేనంటాడు నా గురువు నా గాంధీ...క్షమించండి.

కానీ, ఎవరన్నది ఆ మాట? పరమ అసత్యం. గాంధీ? గాంధీని ఎట్లా అనగలిగారు ఆ మాట! ఎవరు తెలియని సోదరుడు ఆ అసత్యాన్ని పలికింది?"

"వీఱ్ఱా—" అని చుట్టూచూశారు.

ఆ తూర్పునించి వొచ్చిన ముగ్గురు యోధులు లేరు. ఎప్పుడు వెళ్ళిపోయారో!

ఆకాశం చల్ల ని మంచుతప్పరల్ని రాల్చింది గాయం చేసుకున్న తన పిల్లలమీద.